ఆంధ్రసచిత్రవార

పత్రిక

స్వాతంత్ర్య దినోత్సవ

సంచిక

17-8-62





'స్వర్ణగౌరి'లో కృష్ణకుమారి

ఉత్తరాలు

ముఖచిత్రం

ఏమండోయ్! మీ చదువులావు అందమైన అమ్మాయి కంటపడేటప్పటికి తనబస్సు (లక్డీకాపూల్ వెళ్ళేబస్సు) కాని ఏడవనెంబరుబస్సు ఎక్కి, నలుగురిలో నవ్వులపాలై ముఖం వేలాడేశా రేమిటండీ!

యం. వేణుగోపాల్ (కళ్యాణదుర్గం)

* * *

3—8—62వ తేదీ సంచికలో ముఖచిత్రంలోని "కండక్టరు" డ్రెస్సు ఏ రాష్ట్రంలోనిదో తెలియడములేదు.

యం. పాండురంగారావు, యం. బాల్‌చెంద్ (హైదరాబాద్)

మీరున్న రాష్ట్రములోనిదే!

* * *

"బస్సులో అమ్మాయిలను చూడగానే ఒళ్ళు తెలియకుండా బస్సునెంబరు కూడా చూడకుండా బస్సులోకి ఎక్కే చదువుల్రావులాంటివాళ్ళకి ఈవారం అట్టమీదిబొమ్మ ఒక చెప్పుదెబ్బలాంటిది.

సుశీలాదేవి (హైదరాబాద్)

సరాగమాల

'శభాష్‌రాముడు' చిత్రములో 'చందమామ' ఖటుచూడరా, మాటాడరా' అన్నపాటలో 'పున్నమ రేయి అన్నచరణము తరువాత-–'అహహహ' అన్నది 'వెన్నెలహోయి' తరువాత హోయి' అన్నమగగొంతుక ఎవరిదో?

బి. వెంకట్రావ్ (బొబ్బిలి)

ప్రపంచ ప్రముఖులు

'ప్రపంచప్రముఖులు'మ మాజీ గవర్నరుజనరలు, స్వతంత్రపార్టీ స్థాపకులు అగు 'భారతరత్న' శ్రీమాన్ చక్రవర్తుల రాజగోపాలాచారిగారు అలంకరించడం సహేతుకం. రాజకీయవక్షపాతములకు దూరంగావుండి వారిగురించి ముత్యములవంటి వాక్యములు వ్రాసిన మీరు నిజంగా అభినందనీయులు. వృద్ధాప్యమును లెక్కచేయక నేటికినీ ఉత్తమ దేశసేవచేయుచున్న రాజాజీ దేశభక్తి నిరుపమానము. వీరిముందు నిల్చొని వాదించి నెగ్గినవారు కానరారు.

అల్లిన బాలకృష్ణారావు (పాలకొండ)

* * *

"ప్రపంచప్రముఖులు" శీర్షికకు మోక్షగుండం విశ్వేశ్వరయ్య కార్టూన్‌వేసి రాధాకృష్ణన్ గూర్చి వ్రాసివారేమి? కార్టూనులు ఇంకొంచెం స్పష్టముగావేస్తే బాగుంటుంది.

నాగం వెంకటగోపాలరావు (మచిలీపట్నం)

సీరియల్ కథ

విడీవిడనిచిక్కులు కథ బాగానేవుంది. కాని వ్యం రాజ్యలక్ష్మిల వివాహం జరుగకుండా కథ ముగించడం అంత బాగాలేదు. అయినా రచయిత వీరాజీగారికి ధన్యవాదములు తెలుపకుండా వుండలేము.

కుమారీ జవ్వాదిఅచ్యుతాంబ (బరంపురం)

* * *

వీరాజీగారి విడీవిడనిచిక్కులు కథంతా బాగానే వుందికాని ముగింపు చూచేసరికి చాలా ఆశాభంగం అయినది. నిర్మలపాత్రకు న్యాయం చేకూరలేదు. వీరాజీగారు ఇంకా కొంచెం వివరంగా రాస్తే బాగుండేదేమో?

జి. అలివేలుమంగతాయారు (పెదపాడు)

* * *

"విడీవిడనిచిక్కులు" అను సీరియల్ చాలా బాగుంది. వీరాజీగారు తమనవలైన విడీవిడని చిక్కులను పాఠకలోకానికి విడీవిడనిచిక్కులుగా అందజేసి తమ ఔన్నత్యాన్ని బయటపరచారు.

వేముల శివన్నారాయణ (తెనాలి)

* * *

విడీవిడనిచిక్కులు 3—8—62 పత్రికలో అయిపోయినది అని వ్రాసినారు. రాజ్యలక్ష్మిని ఏమిచేసినారు? దభీలుమని ఎక్కడపడినది? బావిలోనా? క్రిందనా? మీనాక్షి ఏమయినది? సూర్యము ఏమయినాడు? నిర్మల ఏమయినది ఏమీగాకుండానే ఎక్కడ వక్కడ వదిలేసి వీరాజీగారు అయిపోయిందని ముగించారు.

సుశీల (తాడికొండ)

* * *

"విడీవిడనిచిక్కులు" సమాప్తమయిందంటే ఎందుకో మనస్సు బాధపడింది. కారణం బహుశా అంతచక్కటి సాంఘికనవల చదివేభాగ్యం మళ్ళీ ఎప్పటికి కలుగుతుందో ననేమో!

ఆంధ్రవిద్యార్థి సంఘం (మద్రాసు)

చిత్రకారుడు బాపు

ఈ వారం సంచికలో మా అభిమాన చిత్రకారుడు బాపుగారిని పరిచయంచేసినందుకు చాలా సంతోషం. ఇదివరకు ఎప్పుడూ ఆంధ్రుల అభిమాన తార (కేశ్వరి) తార (కానురు)డూ అని ఏమిటో వ్రాస్తూవున్నారుగాని అదెప్పుడూ మాకు విచారమూ విసుగే కలుగచేసింది. కాబట్టి ఈపైన అయినా సినిమాగోడవలతో పత్రికను పాడుచెయ్యవద్దని కోరుతున్నాము బాపుగారిని గురించి వ్రాసినందుకు ధన్యవాదాలు.

'మధు' (రాజమండ్రి)

* * *

'బాపు'గార్ని గురించి కొంత తెలుసుకొన్నందుకు గర్విస్తున్నా.

బాపుగారు నిరాడంబరవ్యక్తి అన్నసంగతి ఫోటో తీస్తున్నారనితెలిసి కావాలనే వారు అటుకేసి తిరిగిపోడంలోనే తెల్సిపోయింది.

రేఖ, శేష, రంగకూడా 'బాపు'యే అన్నసంగతి తోబుట్టువులలాంటి బొమ్మలనిచూసి అప్పుడే అనుమానించాను.

వారినిగురించి ఇంకాతెలుసుకోవాలని ఎంతో ఆసక్తిగావుంది.

'తంబు' (వైజాగ్) ★

ఆంధ్రసచిత్రవార పత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

*

శుక్రవారం 17—8—62
సంపుటము : 54 సంచిక : 50
శుభకృత్ సం॥ శ్రావణ బహుళ విదియ

స్థాపితము :
1908

*

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

*

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ


*

విడిప్రతి : 25 న. పై
సంవత్సర చందా : 13-0-0 రు.

*

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీధి, మద్రాసు-1

★



మనలోమాట

ఈ వారం ఆంధ్ర సచిత్ర వార పత్రిక స్వాతంత్ర్య దినోత్సవ సంచిక. ఇందులో చిన్న పిల్లలకు ఇష్టంగా ఉండే శీర్షికలు కొన్ని వేశాము. ఈ సందర్భంలో విసుగు పుట్టించే హితోపదేశాల బదులు పాఠకులకందరికీ మా శుభాభినందనలు అందజేస్తున్నాము.


* * *

[కాని,—మర్చిపోయినంత పని అయింది.—7 వ పేజీ నుంచి 16 వ పేజీవరకు శ్రీ బుడుగు కొన్ని నీతులు చెప్తారు.]

* * *

స్వాతంత్ర్య దినోత్సవ సంచిక కాబట్టి కొన్ని మామూలు శీర్షికలకు చోటు లేకపోయింది. వీలుని బట్టి పట్టినన్ని వేశాము. చిన్న పిల్లల నుడికట్టు పెద్దవారుకూడా చెయ్యవచ్చు. యూరోప్ దేశాలు ఏకేకో పెద్దవారు సైతం సరిగ్గా చెప్పలేరని మా అనుమానం! పుస్తక పరిచయం అంత కష్టంగా ఉండక పోవచ్చు.

లోకంపోకడ




"విరాళంట! విరాళం! విరాళం ఇచ్చినా మ్యాటికి నాపేరు పెట్టరుట! అయితే ఎందుకివ్వాలి? వెళ్లి ఆ యూనివర్సిటీ వాళ్లని కనుక్కో. మాంచి విరాళం ఇస్తే నాకో డాక్టరేట్ గిరుదం ఇస్తారేమో!"

విషయానుక్రమణిక



మాకు పుణ్యముంటుంది కొట్టుకోకండి!
ముసలి వాడు రెండో పెళ్లి చేసుకోవాలనుకుంటే......
కామనెల్తు రాజ్యాలు
సమిష్టి విపణి
తిండిగింజలు కొల్లలుగా నిలవ చేసుకున్నామని పాటిల్ ప్రకటించారు
బాబ్బాబు! మా కందుబాటులోకి తెండి!
శస్త్ర పెంపకం బిల్లును ఆం.ప్ర. శాసనసభ ఆమోదించింది
శస్త్ర పెంపకం బిల్లు
నెహ్రూం వస్తే దీని మీద సంతకం చేయించు.
లొంగుబాటుకు షరతులు
మీరు చెప్పింది బాగానే ఉంది కాని మరి వాళ్లు లొంగ మంటున్నారే

మద్రాసు హైకోర్టు శతవార్షికోత్సవాలు




మద్రాసు హైకోర్టు భవనం

అసాధారణ పాండితీ ప్రకర్షగల న్యాయమూర్తులకు, న్యాయవాదులకు కేంద్రమై, న్యాయ నిర్వహణలో అత్యుత్తమ సంప్రదాయాలను నెలకొల్పిన మద్రాసు హైకోర్టు ఈ నెల 6 వ తేదీనుంచీ మూడురోజులపాటు వైభవంగా శతవార్షికోత్సవాలు జరుపుకున్నది.

న్యాయ నిర్వహణలో కుల, మతభేదాలు, జాతివిభేదాలు అడ్డుకారాదు. న్యాయమూర్తులు నిష్పక్షపాతంగా, నిర్భయంగా, రాజకీయాలకు అతీతంగా వ్యవహరించినప్పుడే వ్యక్తి రక్షణ, సమాజ సంక్షేమం సమకూరుతాయి ఈ లక్ష్యాలను దృష్టిలో వుంచుకుని మద్రాసు హైకోర్టు శతాబ్దంనుంచి ప్రశస్తమైన కృషిచేస్తున్నది. ఎస్. సుబ్రహ్మణ్యఅయ్యర్, వి. భాష్యంఅయ్యంగార్, టి. సదాశివఅయ్యర్, ఎస్. వరదాచారియార్. కె. సుందరంచెట్టి, వేపా రామేశం, ముత్తా వెంకట సుబ్బారావు ప్రభృతులు ఈ హైకోర్టుకు వన్నె తెచ్చిన న్యాయమూర్తులు. స్వాతంత్ర్యం లభించినతర్వాత ప్రధానన్యాయమూర్తి పదవి నలంకరించి శ్రీ పి. వి. రాజమన్నార్ తెలుగువారికి గర్వకారకులయ్యారు.

న్యాయవాదులుగా వి. కృష్ణస్వామి అయ్యర్, వి. వి. శ్రీనివాసయ్యంగార్, పి. ఆర్. సుందరయ్యర్, పి. ఎస్. శివస్వామి అయ్యర్, టి. ఆర్. వెంకట్రామ శాస్త్రి, టి. రంగాచారి, వి. ఎల్. ఎతిరాజు, పేరి నారాయణమూర్తి, అల్లాడి కృష్ణస్వామి అయ్యర్, టి. ప్రకాశం ప్రభృతులు సుప్రసిద్ధులైంది ఈ హైకోర్టులోనే.

శతవార్షికోత్సవాలకు భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి. పి. సిన్హా అధ్యక్షత వహించారు. రాష్ట్రపతి డా॥ ఎస్. రాధాకృష్ణన్ ప్రారంభోపన్యాసం చేశారు. సుప్రీమ్ కోర్టు న్యాయమూర్తులు, ఆంధ్రప్రదేశ్, అస్సాం, కేరళ, మైసూర్ హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు, మద్రాసు హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నార్, కేంద్ర మంత్రులు శ్రీయుతులు సి. సుబ్రహ్మణ్యం, ఆర్. పట్టాభిరామన్, రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ కామరాజ్, ఇతర మంత్రులు, పలువురు ప్రముఖులు ఉత్సవాలలో పాల్గొన్నారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎస్. రామచంద్ర అయ్యర్ రాష్ట్రపతికి సభికులకు స్వాగతం చెప్పి, ప్రధానమంత్రి పంపిన సందేశం చదివి వినిపించారు. ★





విశాల నేత్రాలు

పి. గణపతిశాస్త్రి


జరిగిన కథ

విమలానగరంలో వేశ్యమాత శృంగారమంజరి ప్రసిద్ధురాలు. హేమసుందరి ఆమె రెండవ కుమార్తె. ఒకనాటి అర్ధరాత్రివేళ హేమసుందరిని రహస్యంగా కలుసుకోవడానికి వచ్చిన ఆమె ప్రియుడు రంగనాయకుడు, భవంతి కావలి వారిని గాయపరచి తప్పించుకుని వెళ్లిపోతాడు. శృంగారమంజరి భవంతిలో గజదొంగ జొరబడ్డాడని పుకారు నగరంలో పాక్కిపోతుంది. పట్టణ తలవరి శృంగారమంజరిని, ఆమె కుమార్తెలను కలుసుకుని సంగతి సందర్భాలు విచారిస్తాడు.

3

ఆవేళ రాత్రి బాగా చీకటిపడినంతవరకు హేమసుందరితో కొంతసేపు ఏకాంతంగా సంభాషించాలని మాణిక్యవల్లి ఎంతయినా ఆరాటపడింది కాని అవకాశం లభించలేదు. దీపదీపాలవేళ దాసి తొందర తొందరగా దగ్గిరికి వచ్చి 'తిరుమలరెడ్డిగారీవేళ రాత్రి ఇక్కడికి విజయం చేస్తున్నామని కబురు పంపించారు.' అని చెవిలో చెప్పి చల్లచల్లగా లోపలికి జారుకుంది. ఆమాట విని మాణిక్యవల్లి కొంచెంసే పాశ్చర్యపడి, ఉసూరుమని నిట్టూర్చి దిగాలుపడి నిలుచున్నది.

ఇటీవల కొన్నాళ్లనించి తిరుమలరెడ్డి శృంగారమంజరి భవంతి కంతగా రావడంలేదు. ఒకవేళ ఎప్పుడయినా చుట్టపు చూపుగా వచ్చినా ఎంతసేపు హేమసుందరిమీదే అతని దృష్టి! ఏ కారణం చేత నయినా ఆమెగాని కనబడకపోతే బాగా దిగాలుపడిపోయేవాడు. హేమసుందరి ఆ భవంతిలో



ఎక్కడో ఇంకొకచోట కూర్చుని వీణ సాధన ప్రారంభిస్తే తాళంవేస్తూ సరసనే ఉన్న మాణిక్య వల్లితో అంటీ అంటనట్టు మాట్లాడేవాడు. హేమసుందరి కాతని ధోరణి బొత్తిగా సరిపడేది కాదు. పనికట్టుకుని దగ్గిరికి వచ్చి కూర్చున్నప్పుడు మాత్రం బాగుండదని ఏదో లోకాభిరామాయణం ప్రారంభించేది. అతని వైఖరి గమనించి మాణిక్యవల్లి మూతి ముక్కు ముడుచుకుని కూర్చునేది. రుసరుసలాడుతూ పడక గదిలోకి వెళ్లి తల కట్టుకుని పడుకునేది.

అదీగాక శృంగారమంజరి కూడా తిరుమలరెడ్డి ఆట లంతా సాగనీయలేదు. హేమసుందరి ఎవరయినా ఒక మహారాజు ఒడిలో ఉండవలసిన చక్కని చుక్క అనీ, తిరుమలరెడ్డివంటి సామాన్య ధనవంతు డా అందాలరాశి కెంతమాత్రము తగడనీ ఆమె గట్టి నమ్మక. ఇటీవల శృంగారమంజరి భవంతిమీద తిరుమలరెడ్డి శీతకన్ను పడడాని కదీ ఒక ప్రధాన కారణమే. రెడ్డి మొట్టమొదట కాంచీ రాజ్య సైన్యంలో చాలా సామాన్య యోధుడుగా కుదురుకొన్నాడు. కాని శక్తి సామర్థ్యాలవల్ల క్రమ క్రమంగా పైకివచ్చి పర రాజ్యాల మీది దండ యాత్రలలో అతి రహస్యంగా చాలా సొత్తు వేజిక్కించుకొన్నాడు. కొంచెం వయస్సు పైబడ్డ తరువాత అతని కొక దొమ్మి పోరాటంలో గట్టిగా గాయాలు తగిలాయి. కొన్ని మాసాలవరకు తిరిగి కోలుకోలేదు. ఆ తరవాత తన శరీర పరిస్థితి బాగా తిన్నబడ లేదన్న మిషమీద చల్లగా ప్రధానాధికారిపదవినించి తప్పుకొన్నాడు.

ఇది జరిగి అప్పుడే రెండు మూడే ళ్లయింది. అప్పటినించి నిచుళాపురంలో ఒక విశాల సౌధంలో నివసిస్తున్నాడు. దండయాత్రలలో కాంచీరాజ్య సేనాని కన్నుగప్పి, పాండ్యరాజ్య గ్రామాలు కొన్ని కొల్లగొట్టి, రెడ్డి స్వాహాచేసిన ధనరాశి అపారమని ఆ నగరంలో కొంతకాలం వరకు ఒక గట్టి వదంతి వ్యాపించింది. ఆత డారోజులలో ఆ నగరంలో వేంచేసిన గోపాలస్వామి ఆలయాని కేడు ప్రాకారాలు కట్టించాడు. అంతటితో సంతృప్తిపడక

—53 పేజీ చూడండి



హరివంశము

సాందీపని పర్వం-69

భోజనములు జరుగుచుండగా సుదక్షిణ యన్నది:

"స్వామి! తాము మాతలిని కాశికనుండి బహిష్కరించినారటగదా!"

పౌండ్రకుడు ముందు మాటాడలేదు. తరువాత అన్నాడు : "ఎవరు చెప్పినారు?"

"దత్తిలుడు చెప్పినాడు" అన్నది సుదక్షిణ.

"అనగా, వాడు నీ దగ్గరకువచ్చి విన్నవించుకొనలేదన్నమాట!" అన్నాడు పౌండ్రకుడు.

"స్వామి! ఇంతకాలముగా తాము వానిని ఎరుగుదురు. వాడు ఎట్టిడో ఎరుగలేకపోయితిరిగదా!" అన్నది సుదక్షిణ.

అవును. మాతలి మంచి అభిమానముకలవాడు. వానిని తాను అట్లు శిక్షించగా వాడు కాశికను వదిలిపోయియుండును. వానికి వృద్ధురాలయిన తల్లి కలదు. వాడు కాశికను వదులును సరే! ఆ తల్లి ఎట్లు వదిలిపోవును! ఏలన, ఆ తల్లి కాశికను వదిలిపోదు. ఆమెకు నిత్యము గంగాస్నానమును, నిత్యము విశ్వేశ్వర శివుని దర్శనమును వలయును. పౌండ్రకు డాలోచించినాడు. తానట్టి సారథిని ఏల కోలుపోయితిని! మరియు వాడు కావించిన అపచారమేమి! యాదవుని సారథియైన దారుకుని తనఎదుట పొగడెను. అందులో దోషమేమి! వాడు లోకోత్తరమైన విద్యను ప్రదర్శించెను. దానిని మాతలి తిలకించెను. విద్యకు విరోధము లున్నవా! మరియు ఆ దారుకుడు విరోధులకు చూపరాని విద్యలను, విద్యలయొక్క రహస్యములను ప్రదర్శించెను. ఏమి వాని సౌహార్దము.

"ప్రభువులు ఏమో ఆలోచించుచున్నారు" అన్నది సుదక్షిణ.

"ఏమియును లేదు!"

పౌండ్రకుడు మౌనియై భోజనముచేసెను. మౌనియై భోజనము పూర్తిచేసెను. మౌనియై చేతులు కడుగుకొనెను; కాళ్ళు కడుగుకొనెను. మౌనియై వార్చెను. సుదక్షిణ కిదియే విచిత్రమైనది. ప్రగల్భుడైన తనభర్త ఇట్లుండుట విచిత్రము. మాతలిని శిక్షించినందుల కాయన నిర్వేదమును పొందుచున్నారువలె నున్నది. ఆమె మాటాడలేదు. ఆమెయు మౌనియై తాములపాకులను చుట్టెను. మౌనియై ప్రాణనాయకున కందిచ్చెను. ఆయనయు మౌనియై వానిని స్వీకరించెను. వాచాలున కిదియు నాశ్చర్యమయ్యెను. అతనికి నవ్వువచ్చెను. ప్రకాశముగా నవ్వెను. పౌండ్రకు డాతనివంక చూచెను. అతడు మరియు నవ్వెను. "వాసుదేవ! మీ రిద్దరు ఒకరియందు ఒకరు అలుక నెరపుకొనుచున్నారు. నేను పోయెదను" అనెను.

సుదక్షిణ నవ్వెను. పౌండ్రకుడు వానివంక విచిత్రముగా చూచి, "ఓయి! జడుడా!" అనెను. సుదక్షిణ దిక్కై, "సుదక్షిణ! నేను వానిని నిజముగా పొమ్మనలేదు. కోపములో అట్లులంటిని. వాడు అది నిజమనుకొన్నాడువలె ఉన్నది" అనెను.

"ఎవరు! మాతలియా?" అన్నది సుదక్షిణ.

"అవును! మాతలియే" నన్నాడు పౌండ్రకుడు.

"స్వామి! ప్రభువులు కోపములోనైనను నొక



మాట యన్నచో నది యాజ్ఞయేకదా! వాడు అది యాజ్ఞయే యనుకొనును."

"మరి నీవేమి చేసితివి! వాడు నన్ను నీవు రాజవు కాదన్నాడు. మహారాణి తన్ను ఆజ్ఞాపించవలయు నన్నాడు......"

సుదక్షిణ కలకల నవ్వినది. "అందుకు ప్రభువులకు కోపము వచ్చినది. స్వామి! చూచితిరా! కోపము రాజులకేరాదు. రాజసేవకులకుగూడ వచ్చును. విచిత్రమేమనగా, దానికి వీరు రాజులని, వీరు కాదని యుండదు. అట్లు వానికిని కోపము వచ్చినది" అన్నది. అని నవ్వినది నవ్వుచు నన్నది. "స్వామి! నేను వానికి కబురుపెట్టినాను. దత్తిలుడు వానికి చెప్పును. మహారాజునకు కోపమధికము. వేషమును కట్టినప్పుడు మరియును. వారు వేషమును తీసిన తరువాత దర్శనముచేసుకొమ్ము. ఆయన అంతయును మరచిపోవును అని......"

"వాడు వచ్చునా?"

సుదక్షిణ మాటాడలేదు. మరల పౌండ్రకుడిట్లనినాడు: "సుదక్షిణ! నీవు వానిని నేను ఎరిగినంతగా ఎరుగవు. వాడు రాడు" అని పౌండ్రకుడు తన మందిరములకు బయలుదేరిపోయెను. వాచాలుడును అతని ననుసరించెను. రత్నముల కాంతులు పడినంతమేర సుదక్షిణ తనభర్తను చూచుచు నిలబడెను. ఆ కాంతులలో సాంద్రపాంశువైన యాతడు ఆమెకు పరమశివునివలె భాసించెను. అతడు కనుమరుగైనతర్వాత నామె ఉస్సురనుకొన్నది. వాసుదేవునిపై ఈయన కీ ద్వేషమేల ననుకొన్నది. పౌండ్రకున కిది తెలియునా! అతడు మౌనియై తన మేడలదిక్కు నడచెను. రాత్రి ప్రొద్దుపోయినదని యనుకొనలేదు. అతని మనస్సులో మాతలి వృత్తాంతమే మెదలుచుండెను. వాడు చూచిన దారుకుని సారథ్యమునందలి మూడవ యద్భుతమేమియై యుండునని ఆలోచించుచుండెను అతని మనస్సు విచిత్రముగా పసివాని కౌతుక్యమును భజించుచుండెను. మనస్సే విచిత్రమైనది. దానికి వయస్సున్నదా! అది ఎప్పుడును నూత్న విషయముల నెరుగకోరును. ఆ కోరిక చెడనిదా, అది వేగిపోవును. పౌండ్రకు డిప్పుడా మనస్సు తన కోరిక చెడినందువలన పడుచున్న ఆవేగముయొక్క ఉధృతికి అంబరీషమువలెనయ్యెను. అతడును వేగిపోయెను. తన మందిరముల నాతడు చేరెనేగాని, అతని మనస్సు నిలకడను పొందలేదు. సుదక్షిణతో యున్నపుడున్న ఆనంద మిప్పుడా మనస్సు పొందుటలేదు. పౌండ్రకుడు తనమందిరములో నొక్కటిగా తిరుగులాడెను. రేపటి ధర్మాసన ముండవలయును. ఆచార్య మహానందులు సభకు వత్తురు. ఆయన కాశికలో నెచ్చటనైన కన్పించునేమోయని తాను వెదకించెను. ఆయన కన్పించలేదు. ఆచార్య సాందీపని ఆయనపక్షమున సభకు వత్తురు. ఆయన అట్లు వత్తు ననెను. సభ ఏమగును. అతని కన్నుల ఎదుట ఆసభ విచిత్రముగా విద్యమానమైనది. ఆచార్య సాందీపనితో యాదవుడైన కృష్ణుడు వచ్చును. బలరాముడు వచ్చును. తక్కిన యాదవులును వత్తురు. ఆచార్య సాందీపని శిష్యులందరును వత్తురు. మహానందులవారు వర్ణాశ్రమధర్మమునకు వ్యతిరేకమైన కార్యముల నాచరించినారు. ఆయనను సమర్థించుట ఎట్లు! మరి ఆచార్య సాందీపని ఈ ధైర్యమేమి! ఆయనయు, ఆయన ఆశ్రమమువారును తన్ను కికురించిరి! వారిని తాను శిక్షించవలయునో! పౌండ్రకుడు తన మేడలమీద నుండి గంగను చూచెను ఆకాశమున చంద్రుని చూచెను. విశ్వేశ్వరదేవుని ఆలయవిమానముపై పొదగబడిన రత్నమువలె చంద్రుడు ప్రకాశించుచుండెను. పరమశివుని మూడవకన్ను వేడిమిని తనలో ఇంకించుకొని ఆ చంద్రుడు వెన్నెలపేరి వేడిమిని ఉమియుచున్నాడో అన్నట్లు చల్లని వెన్నెలలు పౌండ్రకునకు నిప్పులు చెరగుచున్నట్లు భాసించెను. పరమశివుడు హాలహాలమును మ్రింగెను. అది ఆయన కంఠమున నిలిచెను. దాని వేడిమిని ఆయన భరించలేకపోయెను. చంద్రుని శిరస్సున ధరించెను. వేడిమితోడి విషమును ఆ చంద్రుడు తాను పొందెనో! అతని ఈ వెన్నెలలు పౌండ్రకుని [illegible] భరించలేకపోయెను. తన మందిరములలోనికి పోయెను. వాచాలుడు తన్ను అనుసరించియుండుటగూడ అతడు గమనించుటలేదు. అతని మనస్సు విచిత్రముగా బాధపడుచుండెను. ఆవేగమును పొందుచుండెను. అందుకు మాతలిని తాను అట్లు చేయుట కారణమని అత డనుకొనుచుండెను. అది అట్లు అవునో, కాదో, అతనికి తెలియుటలేదు. ప్రతి అనుభవమునకును కారణ ముండవలయునుగనుక, అతడు ఇందు కిది కారణ మనుకొనెను. మరియు ఇట్లు లనుకొనెను: నేను రాజును. వానిని శిక్షించితిని. ఇందులో దోష మేమియున్నది! రాజా శిక్షించవలయును. మరి నా ఈ మనస్సు ఇట్లు లేల వేగవలయును: అది అతని కర్తముకాలేదు అతనికి నిద్రయు పట్టుటలేదు. మనస్సల్లకల్లోలముగానుండగా నిద్ర యెట్లు పట్టును!

"వాసుదేవ!"

పౌండ్రకు డప్పుడు వాచాలుని చూచెను. అతడు కొంచెము తెప్పరిల్లెను. కొంచెము మాటాడుదునా ఈ తాపము తగ్గవచ్చును అనుకొనెను. "వాచాలా! మాతలిని సుదక్షిణ పిల్పించితి నన్నది. వాడు వచ్చెనా?" అనెను.

"వాసుదేవ! ఇంతవరకును రాలేదు!"

"నీకు ఎట్లు తెలియును!"

"వచ్చినచో, నా కిచ్చటికేకదా రావలయును."

"అవును......"


పౌండ్రకుడు మరల మౌనియయ్యెను. మరల వాచాలుని సంబోధించెను.


"వాచాలా!"


"దారుకుని సారథ్యమునుగూర్చి చెప్పుచు మాతలి వెడలిపోయెను. నీవు వాని చెప్పుట విన్నావుగదా! తరువాత ఏమి జరిగినది!"

"చెప్పమందువా! వాసుదేవ! మరి నేను వానికివలె చెప్పలేను."

"నీవు చెప్పగల్గినట్లు చెప్పుము." ★







మనము - మన దేహస్థితి

డా॥ గాలి బాలసుందరరావు

జఠరాశయము - వాంతి

గతవారం వాంతికి కారణములయిన పరిస్థితులలో కొన్నింటిని వివరించాను. ఇప్పుడు మరికొన్ని కారణములను చర్చిస్తాను.

విష పదార్థములు: శరీరంలో క్రిమిదోష ఫలితంగానూ, మెటబాలిజంలోపములవల్లా తయారయిన విషవస్తువులవల్ల వాంతి కేంద్రమూ, ఇతర అంగములూ వ్యాధిగ్రస్తములై వాంతి ఏర్పడవచ్చును.


వాంతి, వికారం రావడంగానీ, పోవడంగానీ ఇచ్ఛాధీనములుగా ఉండవు. కాని, కొన్ని పరిస్థితులలో కొందరికి విధిగా వాంతి వస్తుంది. అసహ్యం కలిగించే పరిస్థితులలో కొందరు వాంతిచేసుకుంటారు. అతి సున్నితమయిన స్వభావంకలవారిలో ఆ పరిస్థితికీ, వాంతికీ ఒక సంబంధం ఏర్పడి రిఫ్లెక్సుగా వాంతి ఏర్పడవచ్చును. ఆ పరిస్థితులే కొన్నాళ్ళుగా వుంటే, వాంతి నిత్యమై, ఆ పరిస్థితులు మారినా వాంతి నిలవకపోవచ్చును. ఒకప్పుడు కొందరు విద్యార్థులు కలిసి భోజనం చేస్తున్నప్పుడు, ఒక విద్యార్థి ఒక భోజన పదార్థమును, పరమ జుగుప్సాకరమైన వస్తువుతో పోల్చేడు వెంటనే ప్రక్కనవున్నవారిలో ఒక అతను వాంతి చేసుకున్నాడు. ఆ తర్వాత ఆ వస్తువును చూచినప్పుడల్లా అతనికి వాంతి వచ్చేది కొంటెపిల్లలు అతనిని ఆ పేరుపెట్టి పిలవడం ప్రారంభించారు. అల్లా పిలిచినప్పుడల్లా అతను వాంతిచేసుకునేవాడు; చదువు పూర్తిఅయి, ఉద్యోగంలో ప్రవేశించాడు. అతని భార్యకు ఆ పదార్థమంటే చాలా ప్రీతి. ఆమె కాస్త ఆభిజాత్యంగల మనిషి. ఒకనాడా వస్తువు చేసినందుకు ఆమెను తిట్టి, ఆ వస్తువు ఆమెనుకూడా తినవద్దని ఆదేశించాడు. కారణం చెప్పలేదు. వాగ్యుద్ధం జరిగింది. భార్యాభర్తలమధ్య అగాధం ఏర్పడింది. తనకు జుగుప్సకలిగించే ఆ వస్తువు, ఆమెకు ప్రీతికరమైనందున ఆమెమీదనే అతనికి ద్వేషము ఏర్పడింది చివర కతను మతిచెడి, ఇల్లువిడిచి వెళ్ళిపోయినాడు. ఏమయిపోయినాడో ఎవరికీ తెలియదు.


అసహ్యమూ, జుగుప్సా కలిగించే పరిస్థితులు, మనస్సును అంతగా వ్యాధిగ్రస్తమును చేయవచ్చును. ఆపరిస్థితులలో వాంతి సాధారణలక్షణంగా ఉంటుంది. తమ పరిస్థితులకుమించిన పెద్దపెద్ద ఆశలు పెంచుకుని, చివరకు హీనపరిస్థితులలో జీవితాలు గడుపుకోక తప్పనివారిలో రిఫ్లెక్సుగా వాంతి సాధారణమౌతున్నది.

హిస్టీరియా. హిస్టెరస్ (Hysteres) అంటే గర్భాశయము (Uterus). ఈ అంగము వ్యాధిగ్రస్తమైనప్పుడు, కారణం కనుపించని రోగలక్షణములు ఎన్నో స్త్రీలలో కనిపించవచ్చును. ఇటువంటి పరిస్థితులే పురుషులలోనూ ఏర్పడవచ్చును. అప్పుడా స్థితిని హైపోకాండ్రియా (Hypochondria) అంటారు. ఈ స్థితిలో అకారణంగా వ్యక్తి తనకేదో తీవ్రమయిన వ్యాధి ఉన్నట్లుగా విశ్వసించి, రక రకాలుగా బాధ పడుతూ ఉంటాడు హైపోకాండ్రియా అంటే ప్రక్కటెముకలకు క్రిందఉండే ప్రదేశం. అందులో కుడి హైపోకాండ్రియములో లివరు ఉన్నది. ఆయుర్వేద సిద్ధాంతముల ప్రకారంగా వాత, పిత్త, శ్లేష్మములనే త్రిదోషములలో పిత్త ప్రకోపం, లివరు సరిగా లేనప్పుడు ఏర్పడుతుంది. కడుపులోకి పసరు చేరితే వికారమూ, వాంతీ కలిగితీరతవి కూడా. కారణంకనుపించని వ్యాధిలక్షణము లున్నవని బాధపడే పురుషులను హైపోకాండ్రియక్సు" అంటారు.

ఒకప్పుడు స్త్రీల కెంతో సహనశక్తి ఉండేది. తీరని కోరికలూ, భరించరాని పరిస్థితులూ వారి మనస్సును చెడగొట్టేవికావు. అంత తేలికగా వారి మనస్థైర్యము చెడేదికాదు. కాని, ఆధునిక విద్య, అది కలిగించే భావాలూ, ఆశలూ, ఆత్మోత్కర్షా వారిలో ఏవో అభిప్రాయాలు ఏర్పరచి, వాటికి వ్యతిరేకమయినజీవితాలు వారు గడపవలసివచ్చినప్పుడు, భరించరానివి భరించవలసివచ్చినప్పుడూ, బలవత్తరములయిన వాంఛలనూ, ఉద్రేకములనూ అణుచుకోవలసి వచ్చినప్పుడూ, స్త్రీలలో హిస్టీరియా అనే వ్యాధి తరుచు ఏర్పడుతుంది. ఆ వ్యాధిలో వాంతి తరుచు ఏర్పడుతుంది. ఆధునిక నాగరికత, ఆశలను పెంచినంతగా ఆ ఆశలను తీర్చుకునే అవకాశములనూ, తగ్గ దునూ ఇవ్వడంలేదు. అందువల్ల చిన్న వయస్సులో కన్న కలలు, జీవితంలో కల్లలై హిస్టీరియా పెరిగిపోతున్నది.

మెదడుకు అపాయములు తలకు దెబ్బతగిలినప్పుడు లోపలవుండే మెదడుకు ఆ ఆహుతి తాకవచ్చును. రాయిపెట్టి కొడితే కుండ చిల్లిపడకుండా చిట్లి, దాని పెంకులు లోపలికి చొచ్చుకుపోవచ్చును. అదేవిధంగా తలకు పెద్దదెబ్బ తగిలినప్పుడు కపాలాస్థులు విరిగి వాటి మొనలు లోపలికి చొచ్చుకుని మెదడుమీద ఒత్తిడి కలిగించవచ్చును. అల్లా జరిగినప్పుడు వాంతి ఏర్పడవచ్చును.







మెనింజైటిస్: మెదడుమీదఉండే పొరలను మెనింజెస్ అంటారు. వాటి ఇన్ఫ్లమేషను మెనింజైటిస్. ఈ వ్యాధిలోనూ, వాంతి ఏర్పడుతుంది. అల్లాగే మెదడులో వ్రాతనగ్రంథులు, ఏబ్సెస్సులు (Abscesses) ఏర్పడినప్పుడూ, అధికంగా నీరుచేరి నప్పుడూ, మెదడుకు ఒత్తిడి తగిలి వాంతి ఏర్పడ వచ్చును.

దగ్గు: విడవకుండా దగ్గువచ్చే కోరింతదగ్గులో (Whooping cough) వాంతి రావచ్చును. ఈ పరిస్థితి పిల్లలలో తరుచు ఏర్పడుతుంది.

ఉదరంలో అంగములు కారణాంతరములచేత తమ స్థానముమండి తొలిగినప్పుడు, అక్కడ ఏ అంగమయినా తీవ్రమయిన క్రిమిదోషానికి గురిఅయి నప్పుడూ, ప్రేగులు మడతబడినప్పుడూ పిత్తం కట్టిన మలంతోనో, ఏలికపాములతోనో ప్రేగులు అటకాయించబడినప్పుడూ వాంతి ప్రధాన లక్షణంగా ఉంటుంది.


మనమూ-మన దేహస్థితి

పార్శ్వపునొప్పి:— (Maigramie) ఇది ప్రధానంగా శరీరంలో వైకల్యం (Allergy) ఏర్పడ్డప్పుడు వస్తుంది. మెదడును అంటిఉండే రక్తనాళములు విస్తరించి, దుర్భరమైన తలనొప్పి, వాంతి, వికారము ఏర్పడతవి. వాంతికాంగానే తలనొప్పి సాధారణంగా తగ్గుతూ ఉంటుంది.

మెదడులో వాంతికేంద్రము ఇరిటేట్ అయిన నప్పుడు ఏ రోగం లేకుండానే వాంతి రావచ్చును అప్పుడది ధార్మికలక్షణం ఔతుంది(Functional) జఠరాశయంరోగగ్రస్తమైనప్పుడు ఏర్పడే వాంతి అంగిక రోగము (Organic) అవుతుంది. రోగలక్షణములు అంగికములనీ, ధార్మికములనీ విభజింపబడడము ఒక్క జఠరాశయము విషయంలోనేకాదు. అనేక అంగముల విషయములో ఈవిభజన అవసరం అవుతుంది. వాంతి జీర్ణకోశములో ప్రవేశించిన హానికరపదార్థములను వెడలగొట్టే రక్షక క్రియ (Protective Process) కావచ్చును. ఒకరోగస్థితిని తెలియజేసే లక్షణము కావచ్చును. అది రక్షకక్రియ అయినప్పుడు కడుపును ఇరిటేట్ చేసే వస్తువు బయటికి పోంగానే నిలచిపోతుంది. ఎక్కువకాలం ఉండే వాంతి తీవ్రమయిన వ్యాధికి లక్షణము. దాని కారణము తెలుసుకుని చికిత్స చేయడం అత్యవసరం.

తమకు అయిష్టమయిన పరిస్థితులను బహిరంగంగా ధైర్యంగా నిరసించి, నివారించలేక, లోలోపల కుమిలిపోయే దుర్బలహృదయులలో వాంతి ఒక నైరిక లక్షణము (Nervous symptom) గా ఏర్పడుతుంది. కొద్దిపాటి వికారానికి వాంతి రాదు. వికారం "ఏదో చెడు జరుగుతున్నది" అని మనస్సును హెచ్చరించే మనోవికృతి. వాంతి దానికి ఫలితము,

—50 వ పేజీ చూడండి





చిత్రవేదము

(సుకుమార్)

(గతసంచిక తరువాయి)

"అయ్యా, మీరంతా నన్ను క్షమించాలి. చేతకాక, కొత్త పద్ధతిలో రాయలేక, కాదు. మనకు కొన్ని పద్ధతులు—ముఖ్యంగా సీన్లలో, సంభాషణల్లో వస్తున్నాయి. దాన్ని మనం ఈనాడు మార్చలేము. అది మన సంప్రదాయం. మీరు ఒక్క రెండు నిమిషాలు శ్రైమిస్తే అవన్నీ ఏమిటో వివరిస్తాను" అన్నాడు రచయిత.

"ఇచ్చాం, వివరించు" అన్నాడు సలహా

"ఏమిటంటే—కొన్ని ఉదాహరణలు మనవి చేస్తాను. ఇప్పు డొక సీను ఉంది. అది—ఒక అబ్బాయి ఒక అమ్మాయిని లవ్వాడాడు. అబ్బాయి తండ్రికి అది ఇష్టంలేదు. ఆ అమ్మాయిని ప్రేమించరా దన్నాడు. అబ్బాయి వినలేదు. ఇటువంటి ఘట్టంలో కొత్తరకం సంభాషణలు ఎన్ని రాసినా రక్తిగట్టవు. దానికో పద్ధతి ఉంది. తండ్రి—"మోహన్, ఆ అమ్మాయిని నువ్వు కన్నెత్తయినా చూడరాదు—ఆఁ" అంటాడు. మోహన్ 'నాన్నా" అంటాడు. అప్పుడు తండ్రి—"నాన్న ! ఎవ్రడా నీకు నాన్న ! నీకు నేను నాన్ననూ కాను, నాకు నువ్వు కొడుకువీ కావు—నా కసలు కొడుకే పుట్టలే దనుకుంటాను" అంటాడు.

"నాన్నా."

"నాన్న ! ఫో యిక్కణ్ణుంచి!"

"నాన్నా" అనగానే తండ్రి మూల నున్న గొడుగో, లేక అంతకు పూర్వం నుంచే తన చేతిలో ఉన్న క్రరో తీసి—కొడుకును కొడతాడు. కొడుకు పడిపోతాడు. విన్నారా ! ఈ సీను ఇట్లాగే నడవాలి. ఇంకో ఉదాహరణ : లవ్‌సీను. అబ్బాయీ, అమ్మాయీ కలుసుకున్నారు—ఫస్టు టైము. ప్రేమలు అంకురించాయి. వెంటనే అబ్బాయి ఆ అమ్మాయి పేరు కనుక్కోవలసిందే ! లాలనగా, నెమ్మదిగా "నీ పేరు ?" అంటాడు. ఆమె, సిగ్గుతో చచ్చిపోతూ "పద్మ" అంటుంది.

అతను వెంటనే "పద్మ ! .... ఎంత చక్కని పేరు !" అంటాడు, నిట్టూర్చేస్తూ. ఆమె పద్మ కాకుండా, మర్రే కమలో, బానో, చేటో, తట్టో, తలగడో ఏది చెప్పినా సరే—అతను ఎంత చక్కని 'పేరు' అనే అనాలి. ఇది రూలు. ఇంకోటి—కూతురు ఏ కుర్రాడినో ప్రేమించింది. తండ్రి కిష్టంలేదు. 'వద్దు' అంటాడు. ఆపిల్ల ఏడుస్తుంది. ఆ ఏడుపుకు కాస్త కరిగి, ఆ తండ్రి ఆమె తల నిమురుతూ—"విచారించకు తల్లీ ! నీ తల్లి పోయి నప్పట్నుంచీ కడుపులో పెట్టుకుని నిన్ను పెంచా నమ్మా. నీవే నా సర్వస్వమూ తల్లీ. నీవిలా మొండి పట్టు పడితే, ఈ ముసలి తండ్రి ఏం చెయ్యగల డమ్మా—ఏం చెయ్యగలడు ?" అని 'హు హు హు' అని ఏడుస్తాడు. ఆపిల్ల ఏడుస్తూ "విచారించకు నాన్నా ! ఆడదై పుట్టడం కన్న అడవిలో మానై పుట్టడం మేలు" అని సామెత పలికి, "మా యమ్మే బ్రతికిఉంటే ఇట్లా అడ్డు చెప్పేదా నాన్నా" అని ఏదో అంటుంది. తర్వాత ఇష్టమైతే తండ్రి ఒప్పుకుంటాడు. లేకపోతే "నా కూతురే పుట్టలే దనుకుంటాను" అని అరుస్తాడు. వింటున్నారా! ఇవన్నీ ఆయా సీన్లలో రావలసిన 'రూళ్ల' సంభాషణలు ! ఇంక బరువైన సీన్లలో అయితే, బరువుగానే ఉండాలి

"ఎండలు మండిపోతున్నాయని, సూర్యుడు చెట్టుకింద చేరతాడా శేఖర్" వంటివి.

ఇట్లాగే కామిక్ సీన్లలోనూ నన్నమాట ! కామెడీ డైలాగ్సు చాలా ఈజీ లెండి రాయటం. ఏమిటంటే, "ఏమండీ, ఇడ్లీ తింటారా అని హాస్యగాడు అడుగుతా డనుకోండి. దాన్ని ఇట్లా అడగాలి. "ఈమండీ, ఎడ్లీ తింటారా?" అని. అదీ హాస్యం. నవ్వినవాళ్ళు నవ్వుతున్నారు. అట్లాగే, "బీరువాలో పుస్తకం పెట్టాను" అన్న దానికి "పుస్తకాల్లో బీరువా పెట్టాను" అని రాయాలి. లేకపోతే ఊతపదం తగిలించేస్తే సరి, హాస్యం అదే వస్తుంది. హాస్యపాత్ర అంటున్న ప్రతి మాటకూ ముందో వెనకో—సామిరంగో, తన్ని దియ్యో వుండొచ్చు. లేకపోతే తకతక తై అన వచ్చు. అప్పుడు—"తకతక తై నిన్న మా యింటి కెళ్లి—తకతకతై టిఫిన్ పట్టినంత కడుపుతిని, తకతకతై ...." ఇట్లా వస్తుంది. ఇట్లా రాస్తే దాందుంపతెగ—హాస్యం రాక చస్తుందా ? ....

చెప్పవచ్చే దేమిటంటే, ఇట్లాంటి పద్ధతులకు మనం అలవాటుపడి ఉన్నాం. ఇవి ఎట్లా మారుస్తాం? పైగా అవి రూల్సు. రూల్సు మార్చేస్తే, నావల్టీ వస్తుందా ఎక్కడన్నా ?" అని ఉపన్యసించాడు రచయిత.

"ఐడోంట్ ఎగ్రీ" అన్నాడు సలహా అంతా విని.

"నాతోనా, వీటితోనా ?" అన్నాడు రచయిత.

"అసలీ ఇండస్ట్రీతోనే" అన్నాడు ఫలానా.

"సరేగానీ, ఈరో ఎవురయ్యా మనకి ?" అని అడిగాడు చటుక్కున నిర్మాత.

"ఉండు గురూ—కథ దొరక్క చస్తున్నాం—హీరోకు పోయావు" అన్నాడు సలహా.

"దొరికింది గదయ్యా—ఇంకేటి ! నాగేస్సర్రావు నేసుకుందామా ?" ?"

"చూదాంలెండి" అన్నాను నేను.

"అన్నట్టు రేలంగికి ఏసమే కనిపించదే, అదోటి ముక్యం."

"వాళ్లందరికీ డబ్బు ఇవ్వొద్దా—ఊరికే వస్తారా గురూగారూ" అన్నాడు ఫలానా.

"ఇస్తాంరా సిన్నోడా, డేర్క్టుకే మూడొందలు యిత్తూంటే—"

"స్టార్సు అంతా వేలల్లో ఉంటారు. మీకు వాళ్లు కావలిస్తే వేలు—లేదూ కొత్తవాళ్లయితే వందలు, ఇంకా తక్కువ కయినా చూడవచ్చు" అన్నాడు సలహా.

"కొత్తోళ్ళు ఎందుకులే. మొహం తెలియనోళ్లని ఏం జూస్తారు ?"

"మరయితే, రెండు, మూడు లక్ష లుండాలి—పైన" అన్నాడు సలహా.

"నువ్వేంది లేవయ్యా—పదివేలలో మొత్తం పిక్చరు లాగాలని చూస్తూంటే"

"కుదరదు గురూగారోయ్, మీరు ప్రయత్నం మానుకోండి. సాయంకాలం ఎనిమిదీ యాభైకి మెయిలుంది—ప్రశస్తమైన బండీ" అన్నాడు ఫలానా.

"ఏందిరో సిన్నోడా—ఎనకంజేస్తా ననుకుంటున్నావురా ? సూడురా"

"సరే—పూర్తిగా డైలాగ్సు రాసేయనా, ఏం చేదామంటారు ?" అన్నాడు రచయిత.

"లెటజ్ డిస్కస్ ఫస్ట్ ! అయినా తర్వాత రాద్దువుగాని !"


"రాత సర్లేవయ్యా—నువ్వు ఏదో రాసేత్తే కాదయ్యా. బాగా రాయాల. తేగాలు పెట్టు, కావిక్కు పెట్టు—ఇయ్యన్నీ ఉండాల. ఏం ? సలహా—లే—నువ్వూ నేనూ ఎళ్లి ఈ తారల ధరలు ఎట్టాగున్నాయో తెలుసుకొద్దాం పద !" అని నిర్మాత లేచి, బుజంమీదగా పంచ వేసుకుని చుట్టముట్టించి బయల్దేరాడు. సలహా కూడా వెనకాలే వెళ్లాడు.

"ఇంకా కథాలేదు, కమామీషూ లేదు. అప్పుడే తారలంటాడేమిటి—" అన్నాను నేను.

"తారలను చూసుకొచ్చి, వాళ్ల నెవరినో నిర్ణయించుకొని, అప్పుడొచ్చి, వాళ్లకు తగినట్టుగా కథ రాయమంటాడు. ఆఁ— మనకు తెలీని భాగోతమా ఇది!" అన్నాడు ఫలానా.

"ఇదేం కుదిరేట్టు లేదండీ" అన్నాడు రచయిత నెమ్మదిగా.

"ఆ—కుదరకేం—సినిమా తియ్యాలని వచ్చినవాడు, తియ్యక మానతాడా ఏమిటిగాని—సార్, డేర్క్టుసార్—అట్లా వెళ్ళి బాల్కనీమీద నించుం



టాను. 'టాప్‌షాట్స్'లో బస్సులూ, కార్లూ చూసు కోవచ్చు" అంటూ పరుగెత్తాడు ఫలానా.

"నేను వెళ్ళివస్తాను డైరెక్టరుగారూ—రేపొస్తాను. కామిక్కో కామిక్కో అంటాడు—ఇంత కామిక్కుంటే ఇంకా చాలదంటాడు. అసలు కథను, కామెడీ మింగేస్తే ఎట్లా? కామెడీ చాలా అవసరం అనుకోండి—గాని, మోతాదు మీరితే? వెనక ఇట్లాగే ఒక డైరక్టరుగారు, కథను విడిచిపెట్టి కామెడీ ఎక్కువ చెయ్యటంవల్ల సినిమా దెబ్బతిన్నది. నవ్వు నాలుగు విధాలచేటు అంటారు. ఆ 'నవ్వు నాల్గు విధాల చేటు' కథను 'కథాసంగ్రహం'లా చెప్పేస్తాను—వినండి!" అని రచయిత ప్రారంభించాడు

"ప్రేక్షకులు కేవలం నవ్వేస్తే, డబ్బిస్తారనే ఊహతో, ఆ డైరక్టరు నిర్మాతను నమ్మించి—కథకు సంబంధం లేకుండా, ఇష్టంవొచ్చినట్టు గంతులేయించి, బూతులు పలికించాడు. సినిమాలో కామెడీ అంటే ఆయన ఉద్దేశం—బూతులు పలికించటం! ఒక్కొక్కమాటకు రెండేసి అర్థాల చొప్పున, లక్ష మాటలు వాడాడు. హాస్యంచేసే మనిషిచేత కుప్పిగంతులు వేయించాడు—బూతుపాటలు పాడించాడు. ఇదంతా జనం నవ్వాలనే. అయితే జనం నవ్వలేదుగాని—నవ్వుకున్నారు. ఆ నవ్వే నాల్గు విధాల చేటయింది. ఆ, చిత్రాన్ని దెబ్బతినిపించింది. బూతులున్నాయని స్త్రీలు రాలేదు; స్త్రీలు రాలేదని పిల్లలు రాలేదు. ఒక్క పురుషులు ఎంతకాలం అని వస్తారు! ఒకవారం వచ్చినట్టున్నారు. అంచేత, చెప్పొచ్చేదేమిటంటే, ఈ వ్యక్తి కూడా 'హాస్యం' అంటే అదే నమ్మకంలో ఉన్నట్టు కనిపిస్తుంది. ఆ రకం హాస్యం లేదనే 'కాంపిక్కు పెట్టు కాంపిక్కు పెట్టు' అంటున్నాడు. నాచేతకాదు సుమండీ—మీ ఇష్టం."

చిత్రభేదము

"ఎవరి ఇష్టానికైనా, అది కామెడీ ఎట్లా అవుతుంది?" అన్నాను నేను.

"ఏమో, నే వెళ్లి రేపొస్తాను—చెప్పండి" అని లేచి, కాయితాలన్నీ కట్టకట్టుకుని వెళ్ళిపోయాడు రచయిత.

'ఫలానా' అని పిలిచాను. పలకలేదు.

నేనే వెళ్లాను. బాల్కనీమీద నించుని, ఫలానా వీధిలోకి చూస్తున్నాడు.

"ఏమిటోయ్ ఆ చూపూ?" అన్నాను.

"ఏం లేదండి—పోల్ మర్డర్ చేసుకుంటే ఎట్లా ఉంటుందా అని."


"ఏమిటది?"

"పోల్ మర్డరండీ—ఆత్మహత్య!"

"ఆదా! ఓరి—ఐనా అదేం కోరికయ్యా ఫలానా"

"కోరిక గాదండీ—ఊరికే ఆలోచన ఎట్లా ఉంటుందా అని. ఒకవేళ—ఇక్కడినుంచి దూకేశా

—49 వ పేజీ చూడండి





వెండిమబ్బు

కన్నడ మూలం: త్రివేణి
అనువాదం: శర్వాణి

జరిగిన కథ

'వెండిమబ్బు' యజమాని సదాశివరావు గారు, తన ఏకైక పుత్రిక ఇందిరను మోహనుడికిచ్చి వివాహం చెయ్యాలని నిశ్చయించి, పైచదువులకు అతణ్ణి అమెరికా పంపుతారు. మోహనుడు అమెరికా వెళ్ళిన కొద్ది కాలానికే ఇందిర తల్లి లలితమ్మగారు గిరిరాజును కని కన్నుమూస్తారు. అమెరికా నుంచి తిరిగి వచ్చిన మోహనుడు ఇందిరతో వివాహానికి ఇష్టపడడు. అతడి అంతర్యం కనిపెట్టిన ఇందిర మనస్సు వికలమై తోటనుంచి ఇంటిదారి పడుతుంది. వెనుక వస్తున్న మోహనుడు గోతిలోపడి గాయపడతాడు. రావుగారు అతణ్ణి ఇంటికి చేర్పించి వైద్యసదుపాయాలు ఏర్పాటు చేస్తారు. ఇందిర రాసిన ఉత్తరం చూసుకుని మోహనుడి తల్లిదండ్రులు వెండిమబ్బుకు వచ్చి కొడుకుని చూచి వెడతారు.

గౌరమ్మగారికి ఈ మాటలు వెక్కిరింపుగా తోచాయి. ఆమె జవాబు చెప్పకుండానే వెళ్ళిపోయారు.

మోహన్‌కి ఎప్పుడూ పడుకుని కాలంగడపటం చాలా విసుగనిపించింది

కథలు, నవలల్లో ఆసక్తిలేనివాడు ఇప్పుడు కాలక్షేపంకోసం వాటినే ఆశ్రయించాడు. ఇందిర మోహనుడికోసం చిక్కమగళూరు పుస్తకభాండాగారం సభ్యురాలయింది.

అతడికోసం కొన్ని మాసపత్రికలు తెప్పించ నారంభించింది.

మోహనుడికి చదవటమూ విసుగనిపించింది. అస్తమానం చదవటం ఎలా?

"మీకంత విసుగ్గా ఉంటే నేను చదువుతాను" అంది ఇందిర

"అలాగే చెయ్యి"—అన్నాడు మోహన్ ఉత్సాహంతో.

తనకు తీరికగా ఉన్నప్పుడు, మోహనుడు కోరినప్పుడు మంచందగ్గర కుర్చీవేసుకుని కూర్చుని, కథలు, నవలలు చదివి వినిపించేది.

కొన్ని సన్నివేశాలు చదివేటప్పుడు మొదట్లో ఇందిరమొహం ఎర్రబడేది. తరువాత ఏవిధమైన భావోద్వేగమూ లేకుండా నిర్వికారంగానే చదివేది.

కొన్నిభాగాలను చదివేటప్పుడు ఇందిర సిగ్గుపడటం చూసి, మోహన్‌కి నవ్వు వచ్చేది. సిగ్గుతో ఎర్రబడిన ఆమెమొహాన్నే చూస్తూ తనలో తనే నవ్వుకునేవాడు.

ఒకరోజు ఇందిర అలా సిగ్గుపడినప్పుడు దిండు ఆనుకుని కూర్చున్న మోహన్ వంగి, ఆమె చేతిలోని పుస్తకాన్ని లాక్కున్నాడు.

"ఏమిటీ పరిహాసం!" అంది ఇందిర.

"నువ్వు చాలా బాధపడుతున్నట్టున్నావు."

"లేదే."

"అయితే మొహం ఎర్రబడిం దెందుకు?"

"ఏమీలేదు"

"అద్దంలో చూసుకో. నీకే తెలుస్తుంది."

"అక్కర్లేదులెండి పైకథ చదవనా, అక్కర్లేదా?"

మోహనుడు బదులు చెప్పలేదు. ఇందిర మాటలు

—45 వ పేజీ చూడండి

సరాగమాల

వి ఎ కె రంగారావు

సి. నారాయణరెడ్డిగారి సురసమయ రచనలు చదివి, ఆ మధుర రసాస్వాదనలో మై మరచి, తమ హృదయపీఠాలపై వారి కవితాసరస్వతిని ప్రతిష్ఠించి, ప్రమోదకుసుమాలతో పూజచేయని రసికు లుండరు. "నాగార్జునసాగరం", "కర్పూర వసంతరాయలు", "రామప్ప", "విశ్వనాథ నాయుడు" సకల కళలకు నెలవులు, కవనకపురవు తావులు. "నారాయణరెడ్డి గేయాలు", "వెన్నెల వాడ", "జలపాతం" సుమధుర గేయాల సుమమాలలు. "కర్పూరవసంతరాయలు" లో లకుమ నృత్యభంగిమలను గూర్చి వీరు వ్రాసిన చరణాలు చదువుతుంటే, కళ్లముందు ఆ కన్య కేళీ నాట్య విన్యాసాలు కనిపిస్తాయి. ఆ మంజుల మంజీరధ్వనులు చెవులలో దాగుడుమూత లాడుతాయి.

ఇటువంటి కవి సినిమాలకు వ్రాస్తున్నారంటే ("గులేబకావళి"రోజుల్లో) అబ్బురంతో ఉబ్బి తబ్బిబ్బై చిత్రసీమలో ఎల్లరూ గర్వించదగ్గ విషయ మనుకున్నాము. ఆ చిత్రం విడుదలైనతర్వాత విసుగు విరామం లేకుండా ఆ పాటలను పదేపదే విని, చదివి, చదివి మరల విన్నాము. పదియారు ప్రబంధాలలో పరిఢవిల్లిన ప్రౌఢ శృంగారపరిమళాన్ని కవితానల తప్తం గావించి, ఆ దివ్యగంధాన్ని మూడు గీతాసుమాల్లో యిగిర్చారు.

అందులో ఒకటి "మదనా సుందర నా దొర" అన్నది. జావళి సరళినున్న ఈ పాటకు శాస్త్రీయ మాళినయుం చేయించక జానపదుల కుప్పిగంతులు వేయించడంవలన ఈ పాటకు ఎంత అన్యాయం జరిగిందో, రసౌచిత్యానికి యెటువంటి భంగం వాటిల్లిందో ఆ సి. నా. రే. కే తెలును. ఈ పాట నున్న మాటలన్నీ అతి సరళాలు. అతి మధురాలు. అతి తరళాలు. వెతికి చూచినా ఒక్క ద్విత్వాక్షరం కనపడదు. "గిలిగింత లిడయింత పులకింత లేదేమి" అన్న చరణంలో ఉపయోగించిన ఛందస్సు నా పరిమితపరిధినున్న రచనలలో ఒక్క దానిలోనే ఉన్నది: ముక్కుతిమ్మనార్యు ముద్దుపలుకుల పారిజాతాపహరణ ప్రబంధరాజములో ప్రథమాశ్వాసములో 56 వ పద్యమున. "మగమీల నగజాలు తెగగీలు కొమనాలు" అని. ఇదేవిధముగా తక్కిన మూడు పాదాలలో "నలిజక్కు నలపెక్కు నలుదక్కు నగనిక్కు", "నెలతుమ్మె దలదిమ్మ వెలిజిమ్మ చెలువమ్మ", "నలచెందొ వలవిందు చెలువొందు వెనజిందు" అని-ఉంది. ఈ నాట్యగతి ఉపయుక్తమై నందువలన, పాటను విననివారు చదివినాసరే ఆ చదువుటలో నూపురాల ఊపిరి లయగా ప్రవేశిస్తుంది.

పాడిన సుశీల కంఠంలో విలాసం, వయారం, మయూరనృత్యం చేస్తున్నవి.

ఈ పాటకు తగిన అంతస్థులో సంగీతరచన చేసింది వేలూరి కృష్ణమూర్తి ("చిన్నమ్మకథ"), జోసెఫ్ రెండు రాగాలను అద్వితీయంగా, అపూర్వంగా మేళవించి అపూర్వమైన ప్రయోగం చేశారు. ఆ రాగాలు కేదారగౌళ, బలహంస. మొదట వలికేది కేదారగౌళ.

మదనా	సుందర	నా	దొరా
పనిదపా	పమప	రి	మపా

నామదినిన్ను	గనిపొంగి	నదిరా	నన్నెదొరా
రిమపనిన్ని	పనినిని	రిపాప	పన్నిదమా

అది పల్లవి. ప్రతి చరణంలోను మొదటి రెండు అక్షరాలకు "ద, ద" పలుకుతవి. ఈ స్వరప్రయోగమే కేదారగౌళాన్ని బలహంసగా మలుస్తాయి. కేదారగౌళకు "సరిమపనిస", ఆరోహణ. "సనిదప మగరిస" అవరోహణ. బలహంస ఆరోహణ "సరిమ పదస" అవరోహణ పై రాగానికివలెనే. ఈ రెండు రాగాలకు భేదము ఒక ఆరోహణలో "ని", "ద"లు మాత్రమే. రెండు రాగాలు జాడవ సంపూర్ణ భేదములు.

ఈ రికార్డు నంబరు జి. ఇ. 35239. రెండవ ప్రక్క లీల ఆర్తనాదంతో పాడిన ప్రార్థన గీతం. "మదనా సుందరా" విన్న వెంటనే యిది.

* * *

పాఠకుల ప్రశ్నలను ఇటీవల కొన్ని చిన్న చూపు చూస్తున్నానని నిన్ననే ఎవరో హెచ్చరించారు. ఇదిగో జవాబులు. బొబ్బిలినుంచి వ్రాసిన భీమవరపు రావుగారికి. "కొండవీటి దొంగ", లో ఆ పాట పల్లవి "వింత మనుషులు మగవారు' కోతలెన్నో కోస్తారు, సింహ మొచ్చిన చలించబోరు, చీరచూస్తే కంగారు." "భట్టి విక్రమార్క"లో పాట మొదలు "కొమ్ములు తిరిగిన మగవారు మా కొంగు తగిలితే పోలేరు" రెండుపాటలకు అర్థం దగ్గరేకాని మాటలలో భేదం చాలా ఉంది. మీ రనుకున్నట్లు వరసలోకూడా చెప్పుకో దగ్గ పోలికేమీ లేదు. మరొకసారి రెండు పాటలను వెంటవెంటనే వినండి. ఆ తేడా మీకే తెల్లమౌతుంది.

విజయవాడ వి. ఎస్. గజపతిరాజుగారికి : "ముద్దబంతి పూలు ముట్టి" పాటలో మొదట వినబడిన కంఠం సంగీతదర్శకుల జంట విశ్వనాథన్ రామ్మూర్తులలో విశ్వనాథంగారిది. ఈ పాటను తమిళంలో చేసినది ఆ జంటే.

ద్రాక్షారం నుంచి వ్రాసిన ఏలూరు వీరరాఘవరావుగారికి : "షిర్డీ కన్నయ్య" చిత్రంలో 'అందాల కల్లజాడు" పాటలో వినబడిన మగ కంఠం ఆ చిత్ర సంగీతదర్శకులలో ఒకరైన నాగేంద్రన్‌గారిది. ఇంతకుముందు వీరు "జయ విజయ", "పెళ్లి మీద పెళ్లి", "వరలక్ష్మీవ్రతం" చిత్రాలలో పాటలు పాడారు.

వరంగల్ ఎస్. హేమచందర్ గారికి : "కోలు కోలో యమ్మ" లో వినిపించినది సుశీల కంఠం.

* * *

"రఘువంశసుధ" సుప్రసిద్ధమైన కీర్తన. కదన కుతూహలం దీని రాగం. హరి కాంభోజి జన్యమైన ఈ రాగానికి ఆరోహణ సంపూర్ణము, వక్రము : సరిమదని గపస. అవరోహణా సంపూర్ణమే. కాని క్రమము : సనిదపమగరిస. "ఎంత వేడుకొను రాఘవ" అంటే సరస్వతీ మనోహరి రాగానికీ కదన కుతూహలానికి కొన్ని కళలలో కొంచెం పోలిక లుంటాయి. దీనికి కారణం రెండూ హరికాంభోజి జన్యాలవటం.

ఇక కదనకుతూహలం ప్రత్యేకత అంతా ఆరోహణలోని వక్రగతి. సరిమదనిగప సంఖ్యలలో వేసి చూసుకుంటే "1, 2, 4, 6, 7, 5" అవుతుంది. దీనిని గమనిస్తే ఆ గమనం ఎంత వక్రంగా, ఎంత చిత్రంగా ఉందో శాస్త్రం అట్టే తెలియని వారికి కూడ తెలుస్తుంది.

పై కీర్తనను ఫ్లూట్ టి.ఆర్. మహాలింగం వేణువు వాయించగా రికార్డు చేశారు. రెండు భాగాల రికార్డు. నంబరు జి. ఇ. 22786. మహాలింగంగారికి దక్షిణదేశమంతటా మంచి పేరు ప్రఖ్యాతులు ఉన్నవి. వీరి వాయింపులో యింపు సొంపులు మెండుగా ఉంటాయని సంగీతశాస్త్ర పారంగతులైన విద్వాంసుల ఏకగ్రీవాభిప్రాయం. సంగీతంలో స్వర క్రమం తెలియనివారికికూడా వింటానికి హాయిగా ఉంటుంది వీరి వాయింపు. ఒకసారి విని చూడండి.

క్షిప్తస్వరం

ప్రఖ్యాత హిందీ గాయనీమణులు గీతాదత్, లతా మంగేష్కర్‌లతో పాడిన మన గాయకు లెవరు ? పి. బి. శ్రీనివాస్. ★

చదువుల్రావు



సత్యమూర్తి
మనం కనిపించగానే చూసీ చూడనట్లుగా తప్పించుకుపోయేవాడు ఇతను పిలిచి నమస్కరించాడు ఇప్పుడే ఎలక్షన్లలో నుంచుంటున్నాడేమో
చూడండి రావుగారూ, ఇందువల్ల మన యూనియన్ ప్రెసిడెంట్‌గా నుంచుంటున్నాను. మీ ఓటు నాకు....
క్షమించాలి నేనూ ప్రెసిడెంటుగానే పోటీ చేస్తున్నాను నా ఓటు అడక్కండి...
నేను సెక్రటరీ పదవికి పోటీ చేస్తున్నాను మీ ఓటుని, జయశ్రీగారితో చెప్పి ఆ అమ్మాయి ఓటుని కూడ నాకు ఇప్పించాలి.
క్షమించాలి నేనూ సెక్రటరీగా నుంచుంటున్నాను మా ఓట్లు అడక్కండి
చూడండి రావుగారు ఈమె సుగుణ అని మా స్నేహితురాలు ప్రెసిడెంట్‌షిప్‌కి పోటీ చేస్తూంది మీ ఓటు, సపోర్టు
ఓ
తప్పకుండా వీడిది నా ఓటు, మా బెంచి మీద వాళ్ళవి, మా ఫ్రెండ్స్ అందరివీ వచ్చేలా చేస్తాలెండి..
థేంక్యూ
గురూ ఇంక నేను నా సందేహాన్ని ఆపుకోలేకపోతున్నాను మొదట వాడు ప్రెసిడెంటుగా నిలబడుతున్నానంటే, నువ్వూ నిలబడుతున్నానన్నావు సెక్రటరీగా నిలబడే వాడితో కూడ, నువ్వూ సెక్రటరీగా నిలబడుతున్నావని - అని - ఆ అమ్మాయి ప్రెసిడెంటుగా నిలబడుతున్నాను అని అనగానే మా అందరి ఓట్లు ఇచ్చేస్తానని అన్నావు
ఇందులో పరమార్థమేమిటి గురూ?
శిష్యా మనవాడికి ప్రెసిడెంటుగా ఓటు ఇస్తామని అంటామనుకో ఇంక మనం కనిపించినప్పుడల్లా ఓట్ల కోసమని ఇలాగ మనల్ని పీక్కుతినేస్తాడు ఇంక ఆ అమ్మాయిలకి మన ఓటు సపోర్టు ఇస్తామన్నామంటే, ఇంక మనం కనిపించినప్పుడల్లా, ఆ అమ్మాయిలే తామంతట తాము మనదగ్గరకి వచ్చి పలకరించి చూస్తారు గుర్తుంచుకో ఇదే సంగతి

తెలుగు పత్రికలన్నిటిలోనూ ఆంధ్రసచిత్ర వారపత్రిక సర్క్యులేషన్ అత్యధికమైనది.



తన నాట్యంతో హిరాడ్ అంటిపాస్‌ని మెప్పించిన సలోమీ, బాప్టిస్టు జాన్ తల కానుకగా కోరుతుంది.

సినిమాకథ:

కింగ్ ఆఫ్ కింగ్స్

జరిగిన కథ

రోమన్ సైనికులు జెరూసలేంను ఆక్రమించిన కాలంలో జోసెఫ్, అతడి భార్య మేరీ బెతలాం చేరారు. మేరీకి గుర్రాల పాకలో జీసస్ జన్మిస్తాడు. ఆ శిశువును సంహరించేందుకు జెరూసలేం రాజు హిరాడ్ ప్రయత్నించగా జోసెఫ్ మేరీలు ఈజిప్టుకు పారిపోయి, అంటిపస్ రాజ్యానికి వచ్చాక జెరూసలెంకు తిరిగివస్తారు.

రోమన్లను విప్లవనాయకులు బరబ్బాస్ జూడాస్‌లు ఎదుర్కొని కొండగుహలకు పారిపోతారు. ఆత్మప్రబోధం వల్ల జీసస్ ఎడారి ప్రాంతాలలో గడిపి వస్తాడు. తన పాపాలను ఏకరువు పెడుతున్న బాప్టిస్టు జాన్‌ను సలోమీ, హిరాడియాలు పాంటియస్ పిలేట్‌కు చెప్పి చెరలో వేయిస్తారు.

రోమన్‌లపట్ల నానాటికీ జెరూసలెంలో పెరిగిపోతున్న విద్వేషం, విప్లవసైనికుల అలజడి సహించలేక పిలేట్, బరబ్బాస్‌ను ఏవిధంగానైనా పట్టుకోవాలని ప్రయత్నాలు చేయటం మొదలెట్టాడు. కాని, తన భార్య క్లాడియా రోమన్ చక్రవర్తికి కావలసింది పన్నులే గాని ప్రజామారణం, రక్తపాతం కాదని చెప్పటంతో ఆ ప్రయత్నం నుంచి విరమించాడు.

ఇలా కొన్నాళ్ళు గడిచాయి. బరబ్బాస్ కొండగుహల్లో దాక్కొని వుండేవాడని అనుకున్నాం కదా! ఒకరోజు అతని సేనాని జూడాస్ ఇస్కారియేట్ నాయకునకు భోజనం తీసుకువచ్చాడు. భోజనం చేస్తుండగా బరబ్బాస్‌తో జీసస్ అనే ప్రవక్తను గూర్చి ఆయన సాధిస్తున్న పనులను తెల్పి జాన్‌కన్న గొప్పవాడని చెప్పాడు. "ఆయన్ని మన కార్యసాధనకు త్రిప్పుకోగలమా! జూడస్!" "ఏమోనబ్బా! అనుమానమే! ఆయన ఎప్పుడూ శాంతినిగూర్చే మాట్లాడుతాడని ఆయన శిష్యులు అంటున్నారు."


బరబ్బాస్ ఆవేశంతో కొండగుహ కొంచం కదిలింది. మళ్ళీ ఆమాటే వినిపించింది.

"శాంతియా! ఎక్కణ్ణుంచిటా! రోమన్లతో కత్తికత్తి కలిపి శాంతి సాధించుకోవాల్సిందే!" కొంచెం ఆగి 'ఏమైనా సరే నేనతణ్ణి కల్సుకోవాలి!' అన్నాడు.

విప్లవనాయకుడు ఇలా ఒంటరిగా పట్నంలోకి బయల్దేరటం ప్రమాదమని జూడాస్ హెచ్చరించాడు. కాని మాటవినేవాడు నాయకుడెలా ఔతాడు! అధిపతి అనుయాయి ఇద్దరూ జీసస్‌ను కల్సుకోటానికి నాజరెత్ చేరారు. ఓ దుకాణం దగ్గర ఏవో కొన్ని కాయగూరలు అత్తిపళ్ళు కొనుక్కుంటున్న జీసస్‌ను, అతని శిష్యులను కొద్దిదూరంనుంచి బరబ్బాస్‌కు జూడాస్ చూపించాడు. వీరిద్దరూ జీసస్‌ను సమీపించబోయే సమయంలో ఓ ఆర్తనాదం వినిపించింది. జీసస్ వెనక్కి తిరిగి చూచాడు!

దూరంనుంచి ఎవరో ఓ స్త్రీ పరుగెత్తుకు వస్తోంది. కాళ్ళు తడబడుతున్నాయేమో బాగా తూలిపోతోంది. కిందపడబోయి మళ్లీ

—41 వ పేజీ చూడండి



హాస్యం తమాషా

దినచర్యలు:

ఉదయం: 7 గంటలు

అందమైన అమ్మాయి
అంగవర్ణనలో అచ్చుతప్పులా
హోటల్ స్పెషలిటీలా
అపల్ పిపల్ కొవ్వు రాళ్ళు.

అదే ఉదయం: పది గంటలు

స్టాన్లీ గార్డ్నర్ నవల్ లో
సస్పెన్స్ లా మరికాస్సేపులో
బస్సెవస్తుందో లారియే
వస్తుందో...
బస్టాప్ లో క్యూ చూస్తే...
బాబోయ్! ధరల్ అప్పైపన్నుల్ పెరుగుదల
కాస్తంతే... పిసరంతే...

క్యూలో కొనన్నిలబడి

ఆఫీస్: 'సి ఎల్'లా?
'ఎఫ్ఫెల్లా' ఎల్లా!
హనుమంతుడి తోక చివర
ఇలా నత్తనడక క్యూలో
బోయ్ అలా! ఎల్లా?

మధ్యాహ్నం

హోటల్ లో జబర్దస్తీగా
జొరబడి సాంబార్ సాదామా!
కాఫీలో కేవలం జాస్తీగా
ఇడ్లీ దోస్లే బడ్డే వగ రావా!
డామిట్! సాంబార్ లో
కాక్రోచ్! ఓచ్ ఓచ్!!
మై గుడ్నెస్! కాఫీలో
ఫై! ఫై ఫై అంటే ఈగ!!

సాయంకాలం

పరిగెడుతూ వెళ్ళేంటే
గృహాసు ఫ్రెండ్ పేథా ప్రశ్న
'లేసా?' కాదోయ్ 'బస్సు'
హేపుగా వెళ్తే నే సీటు
లేదా జర్నీ అంతా
మాజిక్ లివాసీ ఫైట్!!

అదీ 'ఫేటు'ంటే నే
లేదా అంతా "ఎడమిల్లై" "ఎరాదే."

రాత్రి

గృహాస్తులకేం?
ఇలా లిమోహం
ఇంటి కెళ్ళగానే అంతా స్వీటు - స్వీటు
'అయ్యా బాగున్నా
మనంగూడా గృహస్తులమ్...
[అంటూ ఆవలించును
నిద్రవచ్చును]

--కృష్ణానంద్

* * *


'రతన్' సూక్తులు

అప్పిచ్చు సేటు డాక్టు
ఎప్పుడూ నెడతెగక కొళాయ్ పంపున నీరున్
చొప్పడిన నూరినుంచుము
చొప్పడకున్నటి టౌను జొరకుము
కాశ్ మేడ్.


అక్కరకు రాని చుట్టలు
మెక్కిన పరిపడని ఆఫీను అవసరమువదా
నెక్కిన కదలని బస్సున్
టక్కున విడువంగవలయు నగరా కాశ్ మేడ్
కల్పటములేని వస్తువు
స్వల్పముగా పెరుగుధరలు లాయరుగా నిజముని
నిల్పిన నిలబడు వ్యాయామ
అల్పుని నిస్వార్థ సేవ కనవుగ కాశ్ మేడ్

--రతన్

ఏవండోయ్! బాల్కనీ టికెట్టుకు దారి ఇదికాదు



పిల్లలకు ప్రత్యేకం




అ: అడ్డము   ని: నిలువు

ఇది చిన్నపిల్లల నుడికట్టు ! నుడికట్టు చదరంచుట్టూ గళ్ళలో ఆధారాలు ఉన్నాయి. కొన్ని ఆధారాలు బొమ్మలు, మరికొన్ని మాటలు ! వీటినిబట్టి నుడికట్టు పూర్తి చెయ్యండి. 1. అ. అంటే 1. అడ్డం అన్నమాట. అలాగే 1. ని. అంటే 1. నిలువు! (జవాబు ప్రక్క పేజీలో)

పుస్తకాలతో మీ పరిచయం

ఈ క్రింద రచయితలు కొన్ని ప్రసిద్ధమైన పాత్రలు సృష్టించారు. వారి పాత్రలు వారి పేర్ల జాబితాకి ఎదురుగా ఉన్నాయి. కాని ఏ రచయిత పేరు ఎదురుగా ఆ రచయిత పాత్రలేక పాత్రలుమాత్రం ఇవ్వలేదు. అంటే వరస చిందరవందర అయిపోయిందన్న మాట! సరైనవరస ఈ పేజీలోనే దిగువ తలక్రిందులుగా ముద్రించాము!

విశ్వనాథ సత్యనారాయణ	గిరీశం
మార్క్ ట్వెయిన్	పర్వతాలు, పానకాలు
గురజాడ అప్పారావు	బుడుగు
లూయిస్ కేరాల్	జిమ్ హాకిన్స్
చింతా దీక్షితులు	కిన్నెరసాని
రాబర్ట్ లూయిస్ -	
స్టీవెన్సన్	ఆలిస్
ముళ్ళపూడి వెంకటరమణ	గణపతి
చిలకమర్తి లక్ష్మీనరసింహం	సూరి, సీతి, వెంకి
భమిడిపాటి కామేశ్వరరావు	టిక్ టిక్
చార్లెస్ డికెన్స్	టామ్ సాయర్



ఈ 'మాప్' యూరప్ ఖండంలో ఒకభాగానిది. ఒక్కొక్క దేశానికీ ఒక అంకె ఉంది. ఏ అంకె ఏ దేశాన్ని తెలుపుతుందో కనుక్కోవాలి! జవాబు ఈ పేజీలోనే పైన తలక్రిందులుగా ముద్రించాము.

బొమ్మల నుడికట్టుకు జవాబు

అడ్డం : 1 పావురం, 3. కంఠము, 5. పలక, 6. పాము, 7. రవి, 9. చేదు, 10 దిక్కు, 11. కలం, 13. కాయ, 15. జజను, 17. కమాను, 18. కత్తెర.

నిలువు : 1. పాక, 2 రంపము, 3. కంకర, 4. ముక్కు, 6. పాదక, 8. విదియ, 12. లండను, 13 కానుక, 14. ఈక, 16. తెర.

* * *

మాప్‌లోఉన్న దేశాలు

1. జర్మనీ, 2. పోలాండ్, 3. రుమేనియా, 4 బల్గేరియా, 5. గ్రీసు, 6. ఆల్బానియా, 7. ఇటలీ, 8. సార్డినియా, 9. కార్సికా, 10. ఫ్రాన్సు, 11. బెల్జియం, 12. హాలెండ్, 13. స్విట్జర్ లాండ్, 14. ఆస్ట్రియా, 15. చెకొస్లావకియా, 16. హంగరీ, 17. యుగోస్లావియా.

* * *

ఇద్దరు సైనికులు ఒకచోట కూర్చుని ఏవేవో కబుర్లు చెప్పుకుంటున్నారు.

"మన సార్జెంట్ ఉన్నాడు చూశావ్! అతనంత తొందరగా మాట్లాడేవాణ్ణి నా జన్మలో చూడ లేదురా!"

"అందులో ఆశ్చర్యమేముంది. వాడి తండ్రి వేలంపాట పాడేవాడు. తల్లి నరేసరి స్త్రీ!"

జి. మదనగోపాల్ (అనకాపల్లి)

* * *


పుస్తకాలతో మీ పరిచయం

సమాధానం: కిన్నెరసాని, టామ్ సాయర్, గిరీశం, ఆలిస్, సూరి-సీతి-వెంకి, జిమ్ హాకిన్స్, బుడుగు, గణపతి, పర్వతాలు — పానకాలు, టిక్ టిక్.

వినయం రాణింపు!

రాచాబత్తుల వీరరాఘవయ్య

పేరు శీను, వేణు అనెడి
ఇరువురు బాలురు తరగతి;
ఆ యిర్వురు తరగతిలో
అందరికన్నా మిన్నలు
త్వరితంగా శీనుకు పా
ఠం కంఠస్థమ్మగు చుండును!
శీను మిగుల కష్టించెడి
శీలము గలయట్టి వాడు
మూరితి కట్టిన గర్వం
రీతిని కన్పట్టు వేణు;
వినయమ్మే రూపు దాలి
చిన యట్లుండును శీను.
'తెలివి హీనుం'డనుచు చాల
తరచుగ తతిమా బాలుర,
శీనునుకూడా వేణు
గేలి చేసి ఈసడించు.
పంతులుగారిది యంతయు
పరికించిరి; యోచించిరి:
మితిమీరిన వేణు గర్వ
మణచాలంచు తలంచిరి.
ఎంత వేగముగ పాఠం
కంఠస్థంగా వచ్చునో,
వేణుకంత త్వరితంగా
వీడిపోవు మనసునుండి.
శీనుకు ఆలస్యంగా
పాఠం వస్తుంది; కాని
వచ్చిన పాఠం వెంటనె
వదలిపోదు మనసునుంచి.
పంతులు గారికి బాగా
పరిచయమే ఈ సంగతి;
అందుచేత పెట్టదలచె
ఆ యిర్వురి కొక పరీక్ష.
ముప్పది పంక్తుల పాఠం
తప్పొక్కటి లేకుండా
అప్పగించు తెలివిగల్లు
వతనికిత్తు బహుమతనిరి.
పాఠం వచ్చిన వెంటనె
పొత్తం మూసెను వేణు;
వచ్చిన తరువాతకూడ
మరల మరల చదివె శీను.
వేణూ, శీనూ నియమిత
వేళను పంతులుగారికి
ముప్పది పంక్తుల పాఠం
అప్పగించ నిలుచుండిరి.
గడ గడ వేణూ పాఠం
క్లాసంతా వినునట్లుగ
అప్పగించ సాగినాడు
అటులకొన్ని పంక్తులయ్యె.
ఆగిపోయె ఒక్కచోట;
సాగుటలేదాయె: వేణు
ఎంత గింజుకొన్నగాని
ఏమీ గుర్తుండలేదు.
కొంతసేపు జూచి యిటుల
పంతులు గారన్నారు
'శీనూ! ఇక నీవు అప్ప
జెప్పుము ఈ పాఠమ్మును'
మైదానంలో పారే
నదిలాగా నెమ్మదిగా
అప్పగించ సాగె శీను
ముప్పది పంక్తుల పాఠం.
ఒక్క తప్పుకూడా ఏ
ఒక్కచోట పడకుండా,
పాఠమంత అప్పగించె
పంతులు గారికి శీను!
బహుమతి శీనుకు యిస్తూ
పంతులుగా రన్నారు,
'వినయం రాణింపు తెచ్చు
వీగిపోవు గర్వ మెపుడు.'



ఇల్లు ఎగిరేలా గుర్రు పెడితే...!

[ఉత్తర యూరోప్ ప్రజల పురాణగాథలను 'ట్యూటోనిక్ పురాణగాథ' లంటారు.

ఈ క్రింది కథ వాటిలో ఒకటి. టూటోన్యిక్ 'దేవత'లు మన దేవతలవలెనే ఎందరో ఉంటారు. వీరిలో 'ఫానా' దేవతలనీ, 'ఆసా' దేవతలనీ రెండు ముఖ్యమైన తెగలు. దేవతల శత్రువులు రాక్షసుల వంటివారు చాలామంది ఉంటారు.

ఆసా దేవతల నగరంపేరు 'ఆసగార్డ్', వారి అధిపతి ఓడిన్. ఓడిన్ తమ్ముళ్ళ పేర్లులోకె, హోనర్, థార్ ఓడిన్ కొడుకులలో ఒకడు.

మంచు రాక్షసులను 'యోటున్' లంటారు. వారు 'యోటున్‌హైమ్' అనేచోట ఉంటారు.]

మాయా నగరం



మంచు రాక్షసులు తమ గాడ్పులతో పంటలు నాశనంచెయ్యటం మొదలు పెట్టారు. మానవుల మంచినికోరే థార్‌కి చాలాకోపం వచ్చింది: వెంటనే తన దివ్యమైన రథానికి మేకలు కట్టించి,మంచురాక్షసులైన యోటున్‌లను శిక్షించేందుకుబయలుదేరాడు. ఈరాక్షసులు యోటున్‌హైమ్ అనేచోట ఉండేవారు.

థార్‌తండ్రి సోదరుడుపేరులోకె. లోకె తను కూడా యోటున్‌కి వస్తానన్నాడు. మంచుబయళ్లలో ప్రయాణానికి బాగా పనికివస్తాడని, థార్ సరేనని ఒప్పుకున్నాడు.

పగలంతా ప్రయాణంచేసి, చీకటిపడేసమయానికి యోటున్‌హైమ్ చుట్టూఉన్న కొండల దగ్గిర చేరుకున్నారు. అక్కడ పారుతున్న ఎల్ఫిగార్ నదీతీరంమీద ఓర్వాండెల్—ఎగిల్ ఇంటిలో దిగారు. ఓర్వాండెల్ పెట్టిన భోజనం ఏమాత్రం బాగా లేదు. రాక్షసులు వచ్చి అంతా కొల్లగొట్టుకుపోగా, తనకి ఏమీ మిగలటంలేదని చెప్పాడు. థార్ వెంటనే తన మేకలను చంపి వాటి మాంసం వండించాడు.

కావలసినంత ఆహారం ఉంది. థార్ ఓర్వాండెల్ కుటుంబంవారందరినీ భోజనానికి వచ్చి కూర్చోమని కోరాడు. కానైతే మాంసం తిన్న తర్వాత మిగిలిన ఎముకలన్నీ ఒలిచిన మేకచర్మాల లోకి వెయ్యమని చెప్పాడు.

లోకెకి థార్ ఓర్వాండెల్‌లమధ్య పోట్లాట పెట్టాలని ఉంది. అతని కెప్పుడూ ఇటువంటి దుర్బుద్ధులే కలుగుతూ ఉండేవి. ఓర్వాండెల్ కొడుకు థ్యాల్ఫితో ఎముకలలోపలి గుజ్జు రుచిగా ఉంటుందనిచెప్పి, ఒక తొడఎముక విరక్కొట్టించాడు. ఇది రహస్యంగా జరిగిపోయింది.

మర్నాడు పొద్దున్నే థార్ లేచి తన సుత్తి 'మ్యోల్‌నెర్'ను ఎముకలు లోపలపెట్టి కట్టిన తోలుమీద ఇటూ, అటూ ఆడించాడు. వెంటనే ఆ మేకలకు ప్రాణంవచ్చి తిరగటం మొదలుపెట్టాయికాని, వాటిలో ఒకదానికి కాలు కుంటిగా ఉంది. థార్‌కి చాలా కోపం వచ్చింది. ఓర్వాండెల్‌వైపు తిరిగి ఈపని చేసిందెవరని గర్జించాడు. అతని కోపానికి ఇల్లంతా అదిరిపోయింది. అయినా లోకె కుట్రలు నెగ్గలేదు. ఓర్వాండెల్ థార్‌కి జరిగిన ద్రోహానికి పరిహారంగా తన కొడుకు థ్యాల్ఫిని, కూతురు రోస్క్‌వాని, అతని భృత్యులుగా నియమించాడు. థార్ కోపం చల్లారింది.

రథం, మేకలూ వెనక వదిలి తన ముగ్గురు అనుచరులతో థార్ ముందుకి సాగిపోయాడు. కొంతసేపటికి వారు కొండమీద ఒక పెద్ద అడవికి వచ్చారు. రాత్రి అయ్యేవరకూ ఆ అడవిలోపలికి చొచ్చుకుంటూ వెళ్ళిపోయారు. ఆ అడవిలో జింకలు వేటాడడం కూడా కష్టంగా ఉండేది!

అకస్మాత్తుగా వారి కొక పెద్ద కట్టడం కనిపించింది. దాని పెద్ద తలుపు తెరిచి లోపలికి వెళ్లారు. ఒక పెద్ద మందిరం ప్రవేశించారు. ఇంకా అవతల అయిదు గదులు కనిపించాయికాని, వారు అక్కడే ఉండిపోయారు. వారి పక్కలు ఆ మహామందిరం లోనే పరుచుకుని నిద్రపోయారు.

మధ్యరాత్రి పెద్ద భూకంపం వచ్చింది. భవనం కదిలిపోయింది.

థార్ లేచి అందరినీ అవతల కనిపించిన అయిదు గదులలో పెద్దదానిలోకి తీసుకెళ్లాడు తను ద్వారం వద్ద సుత్తి పట్టుకుని సిద్ధంగా నుంచున్నాడు. తక్కినవారు వణుకుతూ, ఒకమూలకి చేరి అక్కడే పడుకున్నాడు. రాత్రంతా భీభత్సంగానేఉంది.

తెల్లవారకట్టు థార్ బయటికి వెళ్ళాడు. అప్పటికింకా గొడవ తగ్గలేదు. అడవిలో కొంతదూరం నడవగా ఒక పెద్ద రాక్షసుడు పడుకుని నిద్రపోవటం చూశాడు. అతని గుర్రు సముద్రం హోరులాగ ఉంది. అతని ఊపిరి తుపాను పోలిఉంది. రాత్రివిన్న శబ్దాలు ఎక్కడివో థార్‌కి తెలిసింది!

థార్ నడుంచుట్టూ ఉన్న 'బెల్టు' బిగించి సుత్తితో దెబ్బ వెయ్యటానికి సిద్ధమయ్యాడు. కాని ఇంతలో ఆ రాక్షసుడు మేలుకుని లేచి నుంచున్నాడు. థార్‌పైన ఎంతో ఎత్తున్నాడు. అతని పొడుగుచూసి, ఆశ్చర్యపడ్డ థార్ సుత్తి దెబ్బ సంగతి మర్చిపోయాడు.

"రాక్షసుడా, నీ పేరేమిటి?" అని అడిగాడు.

"నాపేరు స్క్రైమర్ (Skrymer) నువ్వు థార్‌వి అని నాకు తెలుసు!" అన్నాడు రాక్షసుడు.

స్క్రైమర్ తన చుట్టూ చూస్తూ హేళనగా, "నా చేతి తొడుగు (గ్లోవ్ — Glove) ఏం చేశావ్?" అని అడిగాడు. చెయ్యిచాచి చెట్ల మధ్యనున్న 'గ్లోవ్'ని తీశాడు. థార్ దానినిచూసి ఆశ్చర్యపడ్డాడు. అదేరాత్రి వారున్న పెద్ద కట్టడం! వారు భయపడి దూరిన గది ఆ గ్లోవ్‌లో బొటనవేలు తొడుగు అని తెలుసుకున్నాడు.

రాక్షసుడు థార్‌తో తను తోడు వస్తానన్నాడు. థార్ సరేనని ఒప్పుకున్నాడు.

ఆ రోజంతా వారు తూర్పుదిక్కుగా వేగంగా నడిచి వెళ్లారు. చీకటి పడటంతో ఒక పెద్ద చెట్టు కింద విశ్రాంతికి ఆగారు. రాక్షసుడు తనకి నిద్ర

వస్తోందని తన మాంసపుసంచీ ధార్‌కిచ్చి, కావలి సింది తీసుకుతినమనిచెప్పి, కళ్ళు మూసుకున్నాడు. ధార్ ఆ సంచీకి కట్టిన తాడు విప్పలేకపోయాడు. ఒక్కొక్కముడీ అతి విచిత్రంగా వేసిఉంది. ఎంత పెనుగులాడినా లాభం లేకపోయింది.

తన నిలా మభ్యపెట్టినందుకు ధార్‌కి విపరీత మైన కోపం వచ్చింది. సంచీ అవతలకు విసిరి, సుత్తి తీసుకుని గుర్రుపెట్టి నిద్రపోతున్న రాక్ష సుని సమీపించాడు. తలమీద బలంగా ఒక దెబ్బ వేశాడు.

రాక్షసుడు స్క్రైమర్ కళ్ళు నులుపుకుంటూ లేచి, తనమీద ఆకు రాలిందా అని అడిగాడు. ధార్ వంక చూస్తూ, "భోజనం ముగిసిందా?" అన్నాడు.

ధార్ తను పడుకోటానికి సిద్ధంగా ఉన్నానని చెప్పి మరొక చెట్టుకిందకి వెళ్ళాడు. కాని, స్క్రై మర్ గుర్రు అతనికి నిద్ర పట్టకుండా చేసింది.

కోపంతో లేచివెళ్ళి సుత్తితో ఈ మారు నుదుటి మీద ఒక పెద్ద దెబ్బ వేశాడు. ఆ దెబ్బకి మ్యోల్‌నెర్ (సుత్తి) బాగా లోపలికి దిగిపోయింది.

రాక్షసుడు మేలుకుని, "ఏమిటి ఇలా మెళుకువ వచ్చింది? నామీద చెట్టుకాయ రాలిపడలేదుకదా!" అన్నాడు. ధార్ ఎందుకలా నుంచుని ఉన్నావ్?"

"ఇప్పుడే మేలుకున్నాను" అని ధార్ తన చెట్టు కిందకి వెళ్ళిపోయాడు. కాని అతనికి నిద్ర రాలేదు. ఎలాగైనా రాక్షసుడిమీద పగ తీర్చుకోవాలను కున్నాడు. ఇంకొక దెబ్బవేస్తే అతను చచ్చితీరుతా డని నిశ్చయించుకున్నాడు. స్క్రైమర్‌కి నిద్ర పట్టగానే, నడుంచుట్టూ బెల్టు బిగించి, తన సుత్తి పైకెత్తి రాక్షసుడి కణతలలోకి దిగిపోయేట్టు ఒక దెబ్బ వేశాడు.

స్క్రైమర్ కళ్ళు నులుపుకుంటూ లేచి కూర్చు న్నాడు. అయోమయంగా గడ్డం దువ్వుకుంటూ, "పై చెట్టుకొమ్మలలో పక్షిగూళ్ళున్నాయా? ఏదైనా పక్షిగూడుముక్క నామీద పడిందా?" అని అడిగాడు. " హా నువ్వా మేలుకుని ఉన్నావా, ధార్? తెల్లవారిందే! ఇక మనం బయలుదేరాలి......ఇంకా ఎంతదూరం వెడితే ఉట్‌గార్డ్ భవనం వస్తుందను కుంటావ్! మీలో మీరు నన్ను గురించి రహస్యంగా మాట్లాడుకుంటూ ఉంటే విన్నాను, నేను చాలా పెద్ద రాక్షసుడినని. కాని, ఈ భవనంలోఉన్నవారు నాకన్నా పెద్దవారు. నా సలహా పాటిస్తావా? ఉట్ గార్డ్‌లో ఎక్కువగా డంబాలు చెప్పుకోకండి! మీవంటి చిన్నచిన్నవారు గొప్పలు చెప్పుకోటం వారు సహించరు. నా సలహా ఇష్టం లేకపోతే వెనక్కి తిరిగిపోవచ్చు. అసలు అదే మీకు మంచిదేమో!

"కాని మీరింకా ముందుకు సాగిపోవాలనుకుంటే తూర్పువైపుగా వెళ్ళండి. నేను ఉత్తరంగా వెళ్ళి పోతున్నాను ఆ మహా పర్వతాల వైపుకి. ఇక శలవు!"

ఈ మాటలు పూర్తికాగానే స్క్రైమర్ తన మాంసపుసంచీ భుజం మీదకి వేసుకుని చెట్లమధ్య అదృశ్యమయ్యాడు. ఆతర్వాత ధార్ అతన్ని కలుసు కోవటానికి ఇష్టపడ్డాడో లేదో మనకి తెలీదు.

మిగతా నలుగురూ తూర్పువైపుగా నడిచి వెళ్ళిపోయారు. మిట్టమధ్యాహ్నం ఒక పెద్ద నగరం చేరుకున్నారు. ఆ ఊరుమధ్యన ఒక పెద్ద మంచు గడ్డభవంతి ఉంది. దాని, పై భాగాలు ఎంత ఎత్తున ఉన్నాయంటే ధార్ వాళ్ళు తలలు వెనక్కి వంచితేగాని, వాటి శిఖరాలు చూడలేకపోయారు. దానిచుట్టూ ఎవరూ కనిపించలేదు. పెద్ద 'గేటు' మూసిఉంది. ధార్ ఎంత ప్రయత్నించినా తెరుచుకో లేదు. చివరకు విసుగువేసి, దాని ఇనపకటకటాల మధ్యనుంచి దూరి వెళ్ళాడు. తక్కిన ముగ్గురూ అతన్ని అనుసరించారు. లోపల భవనంతలుపు తెరిచిఉంది. నలుగురూ లోపలికి ప్రవేశించారు.

అదొక పెద్ద మందిరం. దానిచుట్టూ బెంచీల మీద ఎందరో రాక్షసులు కూర్చుని ఉన్నారు. ఎవరూ మాట్లాడలేదు. వచ్చినవారిని ఆహ్వానించలేదు. ధార్ తన అనుచరులతోబాటు పక్కగదిలోనికి నడిచాడు. ఆ గదిలో ఉన్నతమైన సింహాసనం మీద కూర్చునిఉన్న ఉట్‌గార్డ్—లోకి ముందు ఆగారు. తర్వాత అతనికి నమస్కరించారు. ఆ రాజు వారివంక నిర్లక్ష్యంగా చూశాడు. ప్రతి నమస్కా రాలు చెయ్యలేదు. కొంతసేపు మౌనంగా గడిచింది చివరకు నిరసన ఉట్టిపడుతున్న గొంతుతో, "మీక ప్రయాణం వివరాలు వింటే నాకు విసుగు పుడుతుంది. నాముందు నుంచున్న మరిగుజ్జులలో గొప్పవాడు ధార్ అనుకుంటాను" అన్నాడు.

ధార్‌ని జాగ్రత్తగా పరీక్షచేస్తున్నట్లు చూసి, "నిన్ను చూస్తే పెద్ద బలంకలవాడిలా కనిపించటం లేదుకాని, ఏమి చెప్పగలం? నువ్వేమి సాహసాలు చేసి చూపిస్తావ్? మిగతావా రందరికన్నా చాకచక్యం చూపించగలిగినవారే ఇక్కడ ఉండాలి తెలుసా?" అన్నాడు.

ధార్‌కి కోపంవచ్చి మాట్లాడలేదు. కాని లోక ఇల్లా అన్నాడు: "నాకంటే తొందరగా ఎవరూ తిన లేరు. ఇప్పుడే నా నైపుణ్యం చూపించేందుకు సిద్ధంగా ఉన్నాను."

"ఏదీ చూద్దాం" అని ఉట్‌గార్డ్‌లోకి తన

39—వ పేజీ చూడండి

సందేహం

పి. నరసింహం


పెన్నులో ఎన్నో
గీతలను నే గీస్తే
'పెంకిభడవా' అని
అన్నావుగా అమ్మ!

అన్నయ్య మరి నేడు
సున్నాలెన్నో చుడుతూ
కన్ను చెదిరేలాగ
పెన్నులో వ్రాస్తూంటే...

కోతలను కోస్తూంటె
గీతలను గీస్తూంటె
'పెంకిభడవా' అని
కేక లెయ్యవేమి ?...


మేజాపై కూర్చుండి
తాజాగ కలముతో
రాజాల నాన్న మరి
బోజాలెన్నో యిస్తూ

తెల్ల కాగితాన్ని
నలుపు చేస్తూంటే...
పెంకిభడవా అని
కేక లెయ్యవేమి ?...



For the Skin
HAZELINE SNOW


ప్రేమకానుక
౧౦
బొమ్మల కథ
భావరాజు వెంకట సత్యమూర్తి
ఏడియా ఐడియా కట్టు చీర కట్టు...
ఛీ
ఛీరె కడితే అమ్మను వుంటాడు రా....
ఛీ ఇంతబతుకు కుర్రాళ్ళకి చీరకట్ట మంటావా? ఏనా నాకు మీసా లున్నా యి
మీసాలు స్తాడు
ఆమత్రకుంకేం చూ లేరా?
పోనీ నువ్వు కట్టుకో రాదు, నీకు మీసాలు లేవుగా.
కళ్ళజోడుం ది, ఝుడుగు కుంటాడు
ఏనాని అవసరమా నాకు వసకమా, తొందరగా వేషం వెయ్యి లేకపోతే పక్కింటివాళ్ళు వచ్చి—
'ఈ మంత్రాడు ఎవరు? అని అడిగారంటే మన పడిపోతుం యీద
స్గట్టుకాస్తా డి. ఊనదు, మా ఆవిడ
బయట ఆస్తేండు చీరుండి కట్టుకో
బుద్ధా చింపిరానాయనా ఈ జన్మలో ఏ అమ్మాయిల జోలికిపోను



ప్రత్యేకముగా రుచి ఎంచువారలకు సరిపడునట్లుగా బ్లెండు చేయబడి, అప్పటికప్పుడు గింజలను వేయించి పొడి చేయబడి, సువాసన వెలికిపోకుండ ఉండు లాగున, బ్రూక్ బాండ్ కేఫే బ్రాండు ఫ్రెంచి కాఫీ సెలోఫేన్ సంచులలో మీకందజేయబడుతున్నది. శ్రేష్టమయిన చక్కటి రుచికల్గిన ఫ్రెంచి కాఫీ కావలెనంటే, బ్రూక్ బాండ్ మీదే ఆధారపడండి. మీరు కొనుటకు అత్యంత ష్టమయినది ఇది ఒక్కటే.



బ్రూక్ బాండ్
కేఫే బ్రాండ్
ఫ్రెంచి కాఫీ

JWTBB 403

ఎఫ్. బి. ఐ. కథలు-9

ఉడికిపోయిన వధువు

నార్మన్ ఆబట్

ఆ అమ్మాయికి అంతకుముందే వివాహం అయింది. ఆమెహత్య పరిశోధిస్తున్న డిటెక్టివ్ కాప్టెన్ మార్షల్ స్ట్రాఫోర్డ్‌కి ఆమె నెవరో మొదట స్పృహ తప్పేట్లు కొట్టి ఆతర్వాత నిజంగా ఉడకబెట్టి చంపారని స్పష్టంగా తెలుస్తోంది.


రుజువు లేకపోయినా, హంతకులు ఆమె భర్త అతని చెల్లెలూ అని ఊహించడంలో తప్పేమీ ఉన్నట్లు కనిపించలేదు. ఈ కేసులో వింత ఒకటి ఏమిటంటే భార్యాభర్తలు 'హనీమూన్' కి వెడితే భర్తచెల్లెలు వారితోబాటే వెళ్ళింది.

అసలు విచారణమీద తెలిసిన వివరాలు ఇవి :

ఒకటి హత్యచేయబడిన స్త్రీ తను దిగిన హోటలుకి మారుపేరు ఇచ్చింది. ఆమె వివాహమే మారుపేరుకింద చేసుకుంది ! ఆమెకు అసలు వివాహమే కాలేదు.

రెండు, పెళ్ళికొడుకుచెల్లెలని చెప్పుకున్న అమ్మాయి నిజంగా అతనిచెల్లెలు కాదు. అతని భార్య, అంటే అది కాదు.

మూడు, హత్యకి కారణం చాలా క్లిష్టమైనది— స్ట్రాఫోర్డ్‌తోబాటు అతని తోటి పోలీసులధి



కారులందరూ శోధించగా, ద్విభార్యాస్వీకరణ నేరమూ, చెల్లెని పెళ్లి, 'బానిసవృత్తి', ఇంకా ఏవేవో విశేషాలు బయటపడి అసలు కారణం మరుగు పడిపోయినంత పని అయింది.

అతిధి ఫిర్యాదు

కేసుచరిత్ర ఇది : అక్టోబరు 18, 1937 తెల్లవారుజామున రెండు గంటలకు ఒక సియాటిల్ హోటల్‌లో తరమూ వచ్చి దిగుతూఉండే ఒక అతిథి—('గెస్ట్' అనే మాట తెలుగులో ఇలా అనువదించవలసివస్తోంది !) — రాత్రి పూట డ్యూటీలో ఉండే గుమాస్తాకి టెలిఫోన్‌చేసి పక్క గదిలో ఒకటే 'అలజడి' గా ఉండి తనకి నిద్ర పట్టటంలేదని ఫిర్యాదుచేశాడు. పక్కగదిలో ముగ్గురు దిగారు. వారి పేర్లు మిస్టర్ ఎండ్ మిసెస్ డెల్ బ్రుంబాక్, బ్రుంబాక్ చెల్లెలు క్లేర్ బ్రుంబాక్. తనిఖీ చెయ్యటానికి 'రాత్రి గుమాస్తా' అక్కడికి వెళ్లాడు. గది చాలా చిందరవందరగా ఉంది. ఎక్కడ చూసినా విరిగిపోయిన గాజు పెంకులూ, సిగరెట్ బూడిద, తలకిందులయిన కుర్చీలు, బల్లలు కనిపించాయి. బ్రుంబాక్, అతని చెల్లెలు—ఇద్దరూ నైట్‌డ్రెస్‌లో ఉన్నారు. ప్రశ్నించగా పార్టీ చేసుకుంటున్నామనీ, తెలియకుండా కొంచెం గొడవచేసి ఉండవచ్చుననీ అన్నారు. మిసెస్ బ్రుంబాక్ ఎక్కువ తాగేసి మైకంకమ్మేసి లోపల నిద్రపోతోందని చెప్పారు.

వెంటనే గది ఖాళీచెయ్యమని గుమాస్తా అంటే వారు ప్రాధేయపడ్డారు. క్రొత్త పెళ్లి కూతురు కదిలేస్థితిలో లేదన్నారు. మధ్యాహ్నం పన్నెండు గంటలవరకూ గడువు ఇచ్చాడు, గుమాస్తా. కాని 11 గంటలకు బ్రుంబాక్ మేనే జర్‌కి ఫోన్‌చేసి తనభార్య ఏదో ప్రమాదంలో చిక్కుకున్నదని చెప్పాడు. డాక్టర్‌తోబాటు వచ్చిన హోటల్ మేనేజర్‌కి స్నానాల గదిలోని టబ్‌లో ఒక అమ్మాయి శవం కనిపించింది. పోలీసులని పిలిచారు. స్ట్రాఫోర్డ్ కేసు 'ఛార్జి' తీసుకున్నాడు. విచారించగా తెలిసిన విషయాలు :

మారుపేరు

'బ్రుంబాక్' అనే పేరు మారుపేరని 'అన్నా చెల్లె' లిద్దరూ ఒప్పుకున్నారు. 'హనీమూన్' మీద వెడుతున్నారుకాబట్టి స్నేహితులకు తెలియకుండా మారుపేరు వాడామని చెప్పారు. పెళ్లికొడుకు అసలుపేరు డెల్ రిచార్డ్‌సన్. అంతకుముందే వాన్‌కూవర్ అనే ఊరిలో పాట్రీషియా విల్‌సన్ అనే అమ్మాయిని వివాహంచేసుకున్నాడు. చని పోయిన అమ్మాయే మిస్ విల్‌సన్. చెల్లెలు క్లెయిర్ రిచార్డ్‌సన్ వివాహానికి సాక్షి.

మరణించిన స్త్రీ వేడినీటిలో ఉడికిపోయిన దని డాక్టర్‌లు చెప్పారు. డెల్ రిచార్డ్‌సన్, అతని చెల్లెలు క్లెయిర్, ఇద్దరూ పదకొండు గంటలకు కొంచెం ముందు లేచారుట. స్నానాలగదిలో చూస్తే పాట్రీషియా టబ్‌లో కనిపించిందట. ఇద్దరూ నిద్రపోతూఉండగా లేచి స్నానం చెయ్య పోయి, టబ్‌లోనే నిద్రపోయి ప్రమాదవశాత్తు వేడినీటిలో మునిగి చనిపోయి ఉండాలని వారిద్దరూ చెప్పారు. కాని, టబ్‌లో నీరు గోరువెచ్చగా ఉంది. కొళాయి మూసిఉంది. దాన్నెవరు మూసిఉంటారు.?

అంతేకాదు : వాంకూవర్‌లో ఈ పెళ్లి నడిపిన గుమాస్తాకి ఒక చిన్న వివరం గుర్తుకి వచ్చింది. పాట్రీషియా విల్‌సన్ తన కాబోయే భర్తని తన సొంతపేరు స్పెల్లింగ్ ఎలాగని అడిగిందట !

శవపరీక్షలో మరోకవిషయం బయటపడింది. తలమీద ఏదో బరువైన వస్తువుతో దెబ్బతిని.

—38 వ పేజీ చూ



రెండుదిక్కుల రెండు స్పీకర్లు పెట్టుకుని ఒక జీపుకారు రాజధానికి ఎవరో ఒకపెద్దమనిషొస్తున్నడనీ, ఆయన నిజాంకాలేజీ గ్రౌండుల లెక్చరిస్తడనీ, అందరూ రాత్రి ఏడుగంటలకు అడికి రావాలని చెప్పుకుంట పోతున్నది. జీపుచుట్టూ చిన్నచిన్న పోరలు గుమిగూడి అండ్లకేలి కింద పడుతున్న కాయితాలను తీసుకుంటున్నరు. ఇండ్లల్లఉన్న ఆడమొగోల్లు బైటకొచ్చి జీపుకారు చెప్పుతున్న మాటలు వింటున్నరు. సదువొచ్చినోల్లు ఆ కాయితాలమీదున్నది సదువుకుంటున్నరు. రానోల్లు సదువొచ్చినోల్లను అండ్ల ఏం రాసున్నదో అడిగి తెలుసుకుంటున్నరు.

ఈ తీరుగ ఆ రోజు పొద్మకొచ్చే పెద్దమనిషికోసం ఊరంత జోర్‌దార్‌గ అడ్వటేజ్ జరుగుతున్నది.

* * *

మావూరికి లెక్చర్లిచ్చుటానికి పెద్దమనుషు లెప్పుడు రాలేదు. అండ్ల నేను పట్నమొచ్చినప్పటి నుంచి ఈడికికూడ ఎవ్వరు రాలేదు. అందుకని నాకు ఆ రోజొచ్చె పెద్దమనిషిని చూడాలని చాన ఖాయిష్ (కోరిక) వుట్టింది.

ఆ సంగతి మామకు చెప్పిన. మామ తనుకూడ నాతోటి వొస్తనన్నడు. ఇంక మంచిదేగద ననుకున్న.

* * *

మేమూ, మామా గౌలిపురలో చార్‌మినార్‌కు చారానకు రిక్ష మాట్లాడుకున్నం. ఆ రిక్ష మొగల్‌పుర తాటిచెట్టుకాడికి రాంగనే ముందటి పయ్యపంచరైంది. ఓరిభగవంతుడా! పోకపోక "పెద్దమనిషిని" చూసుటానికి పోతుంటే టైరు పంచరై కూసున్నది. ఇగెట్లమరి, అని నేను సోచాయించుతుండంగనే మామన్నడు: "మనం ఉంకోరిక్షకిరాయికి తీసుకుందాం."

కాని అంతట్లనే రిక్షోడు "నహిసాబ్, దో మినిట్‌మే జోడాదూంగా" అనుకుంటు మమ్ములను రిక్షలకేలి దించి జల్దిజల్ది టైరులోపటికేలి టీవు (ట్యూబ్)ను బైటికి గుంజి, దాన్ని జోడాయించుడు శురువుచేసిండు. వానితొందరను చూసి నాకు నవ్వొచ్చింది. చారానా పైసలుకోసం వానికెంత ఆరాటం! పాపం, ఈరిక్ష తొక్కెటోల్ల జిందగీలు ఎంతకష్టమైనవో చూడుండ్రి. పొద్దుగాల ఆరు గంటలనుంచి రాత్రి పన్నెండుగంటలదాక రిక్షలు తొక్కితొక్కి వాల్ల తలప్రాణాలు తోకకొస్తయి. అంతజేస్తె వాల్లకొచ్చేటియి రెండో మూడో రూపాయిలు. దాంట్లనే రిక్షకిరాయియ్యాలె. దాంట్లనే చుట్ట బీడీల ఖర్చులు పెట్టుకోవాలె. దాంట్లనే పెండ్లాం పిల్లలను సాదుకోవాలె! నిజంగ ఇవ్వన్ని చేసేందుకు కష్టమే!

ఇట్ల నేను సోచాయించుతుండంగనే రిక్షోడు పయ్యపంచర్ జోడాయించిండు. నేనూ, మామా రిక్షెక్కి చార్‌మినార్ చేరంగనే ఒక డబల్‌బస్సు బుర్రుమని చప్పుడుచేసింది జల్దిరాండ్రన్నట్టు. మేము జల్ది రిక్షదిగి వానికి పైసలిచ్చి బస్సెందుకున్నం.

మేము గన్ ఫౌండ్రిలో బస్సుదిగేవరకు పొద్మకి ఆరైంది. అంటే లెక్చరిచ్చేటాయిన వొచ్చుటానికి ఇంక గంట టైమున్నదన్నమాట.

మేము దిగంగనే ఎదురుంగ నిజాంకాలేజి మొదటిగేటు రంగురంగుల పూలతోటి, ఆకులతోటి బొంబాట్‌గా సజాయించుకొని కనపడ్డది. ఆ గేటుకు రెండుపక్కల పోలీస్‌జవాన్లు నిలబడిఉన్నరు. నేనూ, మామా ఆ గేట్లకేలి లోపటికిపోబోయినం. కాని పోలీసోల్లు అటకాయించిండ్రు.

"ఇటునుంచి రావొద్దు. బషీర్‌బాగ్ చౌరస్తకాడి గేటుకేలి లోపటికిరావలె. ఇటునుంచి పెద్ద పెద్ద మినిష్టర్లు కార్లల్ల లోపటి కొస్తరు" అని





చెప్పిండు ఒకపోలీసు.

ఇగ దేవుడా అనుకుంట కాలేజీ కాంపోండు గోడెంబడే నడిచి బషీర్‌బాగ్ చౌరస్తాకాడి గేటు చేరుకున్నం. అండ్లకేలి గుంపులకొద్ది ఆడి మొగోల్లు లోపటికి పోతున్నరు.

"సైకిల్ ఇదర్‌లావో సాబ్! సిరఫ్ ఏకాన" అను కుంట సైకిల్ స్టాండోల్లు కొట్లాడుకుంట పబ్లిక్ సైకిల్లు గుంజుకపొయ్యి స్టాండుల పెడు తున్నరు.

మేము లోపటికి పోంగనే ఎదురుంగ కొంచెం దూరాన ఒకస్టేజీ, ముందట బోలెడంత పబ్లికూ కనిపించింది. గక్కన్నేరా మీటింగు జరిగేదనుకున్న.

ఇగ అక్కడ చేసిన ఏర్పాట్లనుగురించి జర్ర చెప్తాత వినుండ్రి.

స్టేజీ రెండుపక్కల రెండు స్తంభాలున్నై. వాటికి పద్దెనిమిదేసి స్పీకర్లున్నై. స్టేజీమీద లైన్లకొద్ది కుర్చీలేసున్నై. వాటిముందట ఒకకుర్చీ దాని ముందట ఒకటేబులూ ఉన్నై. టేబులు ముందట ఒక మైకున్నది. ఆ స్టేజీ ముందట చద్దర్లు పరిచిఉన్నై. అవి జర్రదూరం దాకనే ఉన్నై. ఆ ఉన్న జాగను రెండుభాగాలు చేసిండ్రు. ఒకదిక్కు ఆడోలున్నరు. ఉంకోదిక్కు పెద్ద మొగోల్లట...... ఉన్నరు. ఇగ స్టేజీమీది కుర్చీలల్ల తెల్లషేర్వానీలు తొడుక్కున్న మంత్రులూ, నాయకులూ గిట్ల కూసున్నరు. ఇగ చద్దరోల్లెల్ల వెనుక ఉన్న జాగల మామూలు మనుషులు కూసున్నరు. మామూలు మనుషులల్ల కొందరు కింద కూసుంటె మన్నంటుతదని నిల్చున్నరు. పోలీసులొచ్చి వాళ్లను కూసోమన్నరు.

"మీరుముందు కూసొని చూపెట్టుండ్రి" అని అన్నడు నిల్చున్నోలల్ల ఒకడు.

"మేము కూసుండుటానికి రాలేదు మిమ్ముల్ను కూసోబెట్టుటానికొచ్చినం" అన్నరు పోలీసులు.

"మేము పిలుచీకే పోరగాండ్లం కాదు. మాకు కూసోవస్తది."

"అంత బుద్ధున్నోల్లైతె ఎందుకు కూసుంట లేరు."

"ఎవ్వనివిశే నివ్వు, మాబుద్ధి ఏంచుటానికి" అని ఉరిమిండు ఒక నౌజవాన్.

ఇదే సందని ఉంకో సైల్వాను ఒకపోలీసు గల్లందుకొని ఒకగుద్దు గుద్దిండు. వాన్ని చూసి ధైర్యమొచ్చి మిగిలిన నిల్చున్నోల్లందరు పోలీసుల మీద విరుసుక పడ్డరు. ఆదెబ్బకు పోలీసులు బొర్లబొక్కలపడి మన్ను బుక్కిండ్రు.

ఇంతట్లనే ఇన్‌స్పెక్టర్లు, సబిన్‌స్పెక్టర్లు ఆడికి ఉరికొచ్చి ఆ కొట్లాటను ఆపు చేసిండ్రు.

ఈ తీరుగ అక్కడక్కడ పోలీసులకూ నౌజవాన్లకూ చిన్నచిన్న కొట్లాటలు శురువౌడూ ఇన్‌స్పెక్టర్లొచ్చి ఆపుచేసుడూ జరుగుతున్నది.

* * *

టైము ఏడున్నరయింది. ఏడిటికొస్తనన్న "పెద్దమనిషి" ఏడున్నరైనా రాలేదు. అందుకని చూసుటానికొచ్చిన పబ్లికుల్లో చానమందికి సబర్ (ఓపిక) చచ్చిపోయింది.

"ఎంతకు రాడేందిరా, ఈ ఏడుపుమొఖపోడు"

"ఈ పెద్దమనుషుల లెక్కలే ఇంత. వస్తమనే టైమొకటి. వచ్చేటైమొకటి. నడుమ మనసోంటోల్లకే ఏడుపు."


"ఈ పెద్దమనుషుల పుటుకనే కిస్మత్ పుటు కరా! వాళ్లు కష్టపడి చేసేదేముండదికాని, వాళ్లు యాడికిపోయినా ప్రజలు వాళ్లను గుత్తెక్కిచ్చి కూసోపెడతరు."

"ఇంతచేస్తే వాల్లు చేసేది నోటికొచ్చింది ఒక పది నిమిషాలు మొరిగి పోవుడే"

"గట్ల పనిపాటలు లేకపోబట్టే వాళ్లకు బొర్రలు దిగుతై"

"జేబులుకూడ నిండుతై"

"వాళ్ల చుట్టాల జేబులుకూడ నిండుతై"



తెలుగు పత్రికలన్నిటిలోనూ ఆంధ్రసచిత్ర వారపత్రిక సర్క్యులేషన్ అత్యధికమైనది!

మీటింగు

"గిట్లుంటది ఈ పెద్దమనుషుల తరీఖ"

ఈ తీరుగ పబ్లికులో అక్కడక్కడ చిన్న చిన్న కమేటీలు కూడి లెక్చర్లు శురువు చేసినై. ఇంక కొంతమంది పబ్లికుకు కూసుండి కూసుండి యాష్టొచ్చిందో ఏమో. ...ఏనాటి మాటికి బైటికి లేసి పోతున్నరు. ఇస్త్రీబట్టలు తొడుక్కున్నోల్లు మాటి మాటికీ లేసి, తాము కూసున్న జాగను సాఫ్‌గ తుడుచుకొని, దస్తీ పరుచుకొని కూసుంటున్నరు.

టైము పావుదక్కువ ఎనిమిదైంది. ఇంకా ఆ వచ్చేటాయిన రాలేదు.

ఆయినకోసం ఎదురు చూసుకుంట కూసున్న పబ్లికులో చానమందికి యాష్ట పుట్టుకొచ్చింది. కొందరికి ఒంటేలుకు శురువైంది కొందరికి పాయిఖానకు శురువైంది. కొందరికి ఉడుకపోత శురువైంది. కొందరికి దూప (దాహం) శురువైంది. మరికొందరికి సిగిరేట్లాడిసిపోయినై. చిన్న ...లల్ల చాక్లెట్లాడిసిపోయినై. ఆడపిల్లల చేతుల్ల బరాణీలాడిసిపోయినై. అందుకని వాల్లందరు తమకు కావలసిన వస్తువులను కొనుక్కొచ్చుకునుటానికి పోతున్నరు. వాల్లు రాంగనే ఇంక కొందరు పోతున్నరు. ఈ తీరుగ స్టేజిముందట. పబ్లికంతా స్టేజికాడికీ, దుకాణాలకాడికీ పహరా ఇచ్చుడు శురువు చేసిండ్రు. ఇంతకూ మేమొచ్చింది మీటింగుకా, లేక తీర్థాని (తిరుణాల) కా అనిపించింది నాకు.

మొత్తంమీద పల్లికాయలోల్లకూ, చాక్లెటోల్లకూ, సిగిరెటోల్లకూ, సోడాలేమనోల్లకూ, చికిచికోల్లకూ (వేరుసెనగ—బెల్లం) బరాణోల్లకూ బోలెడంత గిరాకౌతున్నది.

టైము ఎనిమిదయ్యేవరకు బుర్రుమని "పెద్దమనిషి" మోటరొచ్చింది. పబ్లికుకు పోతున్న ప్రాణమొచ్చింది.


పెద్దమనిషి మోటరు దిగొచ్చి స్టేజెక్కిండు.

ఇంతట్లనే ఇన్‌స్పెక్టర్గు పోలీసులకు జర్ర బందోబస్తుగ ఉండుండ్రని, ఘోయిలు—ఘోయిలు జరుగకుండ చూడుండ్రని ఆడర్లిచ్చిండ్రు.

* * *

పెద్దమనిషి మైకుముందట నిల్చొండి లెక్చరు శురువు చేస్తడనంగనే "ఆచ్ఛ్" అని ఒక తుమ్ము తుమ్మిపారేసిండు ఒక బొర్రన్న. మంత్రి పాపం, ఏడ్పుమొఖం పెట్టిండు. ఇది గమనించిన ఇన్‌స్పెక్టర్లు పోలీసుల కిచ్చిన ఆర్డరు: "పబ్లికును తుమ్మనియ్యొద్దు."


పోలీసులు లాఠీకట్టె ఊపుకుంటు "తుమ్మితే తంతం" అన్నట్లు అటూ ఇటూ తిరుగుడు శురువు చేసిండ్రు.




ఆమె సౌందర్యవతి...ఆమె పాండ్స్ ఉపయోగిస్తుంది



రోజంతా సహజ సౌందర్యముతో మనోహరముగా ఉండుటకు
పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్, పాండ్స్ ఫేస్ పౌడరు, రెండిటినీ ఉపయోగించండి





మెత్తని పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్ మరియు నాజూకైన పాండ్స్ ఫేస్ పౌడరు వాడితే మీ ముఖ వర్చస్సు తేజోవంతముగా మరియు యవ్వనపు శోభతో కలకలలాడుతూ ఉండుటను చూడగలరు!

సౌందర్యమును పెంపొందించే యీ సులభమైన పద్ధతిని ప్రతి రోజూ అనుసరించండి:

మొదట: మీ ముఖముమీద పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్‌ను తేలికగా రాసుకోండి. మంచువంటి యీ క్రీమ్ రాసుకొన్న వెంటనే కనపడకుండా పోతుంది. జిడ్డుగా ఉండదు మరియు పౌడరును అంటుకొని ఉండేలా చేస్తుంది! ఈ క్రీమ్ చర్మము మీద చిన్నచిన్న కళంకములను కనపడనీయకుండా చేసి మీ ముఖమును మృదువుగా ఉండేలా చేస్తుంది...పౌడరును గంటలతరబడి బాగుగా అంటుకొని ఉండేలా ఉంచుతుంది.

తరువాత: మీ ముఖముమీద పాండ్స్ ఫేస్ పౌడరును పైపైన రాసుకోండి. మీరు ఎంతో మనోహరముగా మరియు సొగసుగా కనబడతారు. మీ చర్మపు రంగుతో కలిసేలా ఎన్నో నాజూకైన, తేలికైన రంగులలో లభించే యీ పౌడరు గంటలతరబడి బాగుగా అంటుకొని ఉంటుంది.

చీస్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు. ఎస్. ఏ.లో స్థాపించబడినది)

మీ టిం గు

ఆఖరుసేపటికి ఆ వచ్చిన పెద్దమనిషి హిమ్మత్ (ధైర్యం) తెచ్చుకొని, లెక్చరు శురుపుచేసిండు హిందిలో. హింది రానోల్లు ఆయన చేతులూపుడూ తలూపుడూ చూసుకుంటు కూసున్నరు. కాని, పెద్ద మనిషి లెక్చరుమీద చాన ఖాయిష్ ఉన్న కొందరు హిందిరానోల్లు పక్కకున్నోలను ఆయిన మాట్లాడే దాన్ని గురించి అడుగుతున్నరు. వాళ్ళు చెప్తున్నరు. ఈ అడుగుడూ—చెప్పుడూతోటి చిన్న చప్పుడు శురువైంది. ఆ చప్పుడు బందుచెయ్యమని చెప్ప టానికి పోలీసులు కొంత చప్పుడు చెయ్యాల్సి వస్తున్నది. ఆ రెండు చప్పుడులు కలిసి పెద్ద చప్పుడు శురువైంది. ఆ పెద్దచప్పుడులో పెద్దమనిషి చెప్పుడు ఎవరికీ వినొస్తలేదు. ఈ తీరుగ జరుగుతున్నది మీటింగు.

పెద్దమనిషి లెక్చరు శురువై పావుగంటైందో లేదోకాని, ముందట కూసున్నోల్లకు బయిటి కెల్ల టానికి శురువైంది. అందుకని వాల్లు తమ జాగ ల్ల దస్తీలో చెప్పులో, లేదా చిన్న పిలగాండ్లనో కూసోబెట్టి బైటికి పోతున్నరు. వాల్లట్ల పొయ్యే టప్పుడు ఏ పోలీసుకూడా రోకాయించుత లేడు. కాని వచ్చేటప్పుడుమాత్రం లోపటికి రానిస్త లేరు. అది వాల్లకు ఇన్‌స్పెక్టర్లిచ్చిన ఆడర (ఆర్డరు) ట.

"అరె, నా జాగలచెప్పు లిడిసొచ్చిన"

"నాజాగల దస్తీ పరుచుకొనొచ్చిన"

"అక్కడ నా సంచి పెట్టుకొనొచ్చిన"

"లోపట చిన్న పిల్లలున్నరు. నేను పోకపోతే ఏడుస్తరు."

ఈ తీరుగ బైటికి పొయ్యినోల్లు పోలీసులతోటి మొరపెట్టుకుంటున్నరు. కాని చెప్పినట్టు చేసుడు తప్ప సోంచాయించే బుద్రలులేని ఆ పోలీసులకు ప్రజల అరుపులు చెవి కెక్కుతయా!

"అవన్నీ ఏం పనికిరావు. లెక్చరైనంకనే లోపటికి పోవాలె"

"లోపట పిలగాండ్లు ఏడుస్తరయ్యా, నేను పోకపోతే" అడిగిండు ఒకాయిన పోలీసులను.

"ఏడుస్తే మేము ఊకుంచుతం తియ్యి" పోలీసుల జవాబు.

"లోపట నా చెప్పులు ఎవరన్న తొడుక్క పోతరు."

"ఎవ్వరు తొడుక్కపోకుంట మేము చూస్తం"

ఇట్లున్నై పోలీసుల జవాబులు. లోపల వాల్ల నాయినలు రాలేదని ఏడ్చేపిల్లలు పోలీసోల్లు ఊకుంచుతే ఊకుంటరా! లోపటున్న ఏ చెప్పులు, ఏ దస్తీలు బైటున్న ఎవరెవరికి సంబంధినయో ఎట్ల తెలుసుకుంట రీ పోలీసులు.

"లెక్చరినటానికొస్తే గిదా శాస్తి" అన్నా డొకాయిన.

"అయితే ఉంకోసారి రాకు" పోలీసు జవాబు.

"ఇంక సిగ్గులేక ఉంకోసారొస్తమా. ఇప్పు డొచ్చింది చాలు" అనుకుంటు కొందరు ఇంటి దారి పట్టిండ్రు. కాని లోపట చెప్పులూ, పిల్లలూ ఉన్నోల్లమాత్రం చిత్తం "పెద్దమనిషి" మీదా, భక్తి చెప్పులమీదా, పిల్లలమీదా పెట్టుకుని అక్కన్నే నిల్చున్నరు.

ఈ తీరుగ సాగుతున్న పోలీసుల అజమాయిషి పుణ్యమా అంటూ "పెద్దమనిషి" ముందటున్న చద్దర్లన్నీ ఖాళీ అయిపోయినై. మనుష్యులులేని చద్దర్లను చూసేవరకు పెద్దమనిషికి మతిపోయి నట్టైంది. తన లెక్చరుముందట్ల కూసున్నో ల్లను ఎగురగొట్టేటంత జోర్‌దార్‌గ ఉన్నదా, అనుకున్నడు.

ఆయన లెక్చరు శురువైన అర్దగంటకు, బైటికి పోయిన తండ్రులు ఇంకా రాలేదని చిన్న పిల్లలు తీరు తీరు రాగాలు శురువు చేసిండ్రు. వాల్లను ఊకోబెట్టాలని పోలీసులు చేస్తున్న అల్లరి కోకిల పాటల నడుమ గాడిద అరిచినట్టున్నది.

ఇక ఇన్ని రాగాల నడుమ నా రాగాన్ని వినెటో డెవ్వడని తెలుసుకున్న పెద్దమనిషి తన రాగాన్ని ఆపుచేసి, టేబల్‌మీదున్న గ్లాసెడు నీల్లు గడగడ తాగి స్టేజిమీది కెలి చల్లగ జారుకున్నడు.

మీటింగైందని కూచున్నోల్లందరు లేచిండ్రు. పోలీసులు తొవ్వలు కుల్ల చేసిండ్రు. పబ్లికు ఒకనిమీద ఒకడు పడుకుంట లేచుకుంట లోపటి కురికిండ్రు. అట్ల ఉరుకుట్లల్ల ఒకనిమీద ఒకడు పడి పండ్లు రాలగొట్టుకుంటున్నరు. నేనూ మామమాత్రం దూపైనా, ఏమైనా అట్లే కూచున్నాం కాబట్టి మా వస్తువులేం పోలేదు. కాని, మీటింగంటే నాకు బడే బోరింగనిపించింది. దానితర్వాత నేను ఏ మీటింగుకు పోలేదు. ★

తెలుగు వారపత్రికలన్నిటిలో 'ఆంధ్రసచిత్ర వారపత్రిక' సర్క్యులేషన్ అత్యధికమైనది. ప్రకటనలను ఆంధ్ర సచిత్ర వారపత్రికలో వేసి మీ వ్యాపారం అభివృద్ధి చేసుకోనండి. వివరాలకు అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్ 'ఆంధ్రసచిత్ర వారపత్రిక' 7, తంబుచెట్టివీధి, మద్రాసు-1 కి వ్రాయండి.

ఉడికిపోయిన వధువు

31-వ పేజీ తరువాయి

ఉండాలని తెలిసింది. మణికట్టుమీద - తాడుపెట్టి కట్టినట్లయితే ఏర్పడే గుర్తులు కనిపించాయి. ఆ టబ్‌లోనే రిచార్డ్‌సన్ టై ఒకటి దొరికింది.

పక్కగదిలో అలజడి విని ఫిర్యాదుచేసిన వ్యక్తి ఎవరో అమ్మాయి అరవటం వినిపించిందనీ, చైనావారిజోలికి వెళ్లనని ఆ అమ్మాయి అరిచిందనీ చెప్పాడు.

పరిశోధన అయిదునెలల పైగా జరిగింది. చివరకు,డెల్ క్లెయిర్ రిచార్డ్‌సన్‌లను హత్యా నేరారోపణమీద చేసిన విచారణలో ప్రాసిక్యూషన్‌వారు చెప్పినది ఇది :

పాత నేరస్థుడు

పోర్ట్‌లెండ్ (ఓరెగన్ రాష్ట్రం) పోలీసులకు డెల్‌రిచర్డ్‌సన్ గురించి బాగా తెలుసు. అతనికి వ్యభిచార వృత్తితో సంబంధం ఉండేది. క్లెయిర్— అతని చెల్లెలు కాదు — ఒక వ్యభిచార గృహం నడిపేది. వా రిద్దరికీ 1937 ఆరంభంలో వివాహం జరిగింది. కాని ఇది మెక్సికోలో జరగటంవల్ల, రిచార్డ్‌సన్‌కి అంతకుముందే మరొక వివాహం అయి విడాకులు సరిగ్గా జరగకపోవడంచేతా ఈ పెళ్లి చట్టరీత్యా చెల్లేది కాదేమో.

వీ రిద్దరూ అమ్మాయిలను పడుపువృత్తిలోకి దింపడం ఎఫ్. బి. ఐ. కి తెలుసు. ఒక సంవత్సరంగా వారి నెలాగయినా పట్టుకుందామని చూస్తున్నారు. (అమెరికాలో 'మాన్' చట్టం అని ఒకటి ఉంది. దాని ప్రకారం వ్యభిచారంకోసం స్త్రీలను ఒక రాష్ట్రం నుంచి మరొక రాష్ట్రంలోనికి తీసుకవెళ్లటం తప్పు.) కాని, రిచర్డ్‌సన్‌లు తమ వృత్తి ఓరెగాన్‌లోపలే నడుపుకొనటంవల్ల 'మాన్' చట్టం కింద, అంతవరకూ పట్టుకోనడం కష్టం అయింది. క్లారా కాంప్టన్‌ని శాన్‌ఫ్రాంసిస్కోలో కలుసుకుని తమ ఊరికి తీసుకువచ్చారు. కనుక ఎఫ్. బి. ఐ. ఎక్కడ చిక్కుపెడ్తుందో అని డెల్ ఆమెను వూరు పేరుకింద పెళ్లిచేసుకున్నాడు. ఆమెను సియాటిల్‌కి తీసుకువచ్చారు.

ముగింపు

క్లారాని సియాటిల్‌లో కొందరు చైనావారికి 'విక్రయించా' లని రిచార్డ్‌సన్‌లు నిశ్చయించుకున్నారు. అంటే బలవంతంగా ఆమెను ఒక వ్యభిచారగృహంలో ఉంచుతారన్నమాట. ఇది తెలుసుకున్న క్లారా అభ్యంతరం పెట్టింది. చైనావారిని గురించి పక్కగదిలో వినిపించిన మాటలు ఈ సందర్భంలో పలికినవే. పోలీసులకు అంతా చెప్పేస్తానంది. అందుకని ఆమెను చంపేశారు.

తలమీద కొట్టిన దెబ్బకి స్పృహతప్పింది. తర్వాత చేతులూ, కాళ్లూ కట్టేసి వేడినీటిలో ముంచి చంపేశారు.

మార్చి 1938 లో కోర్టులో విచారణ జరిగింది. రిచార్డ్‌సన్‌లిద్దరికీ యావజ్జీవ కారాగృహవాసం శిక్షగా విధించారు. ★

మాయా నగరం

27–వ పేజీ తరువాయి

సేవకులలో లోగె అనేవాడిని లోకేతో పోటీ చెయ్యటానికి పిలిచాడు.

ఒక పెద్ద తట్టనిండా మాంసంతెచ్చి వా రిద్దరి ముందూ పెట్టారు. ఇద్దరూ వేగంగా తినటం మొదలుపెట్టారు. చివరికి ఎవరు తొందరగా తిన్నారో తెలియదేమో అనిపించిందికాని లోగె మాంసంతోబాటు ఎముకలుకూడా తిన్నాడని తేలటంతో లోకే ఓడిపోయాడని నిర్ధారణచేశారు.

ఉట్‌గార్డ్‌లోకె ఈమాటు థ్యాల్ఫ్‌ని "నువ్వేం చెయ్యగల"వని అడిగాడు. అతను, "నే పరిగెత్తినంత వేగంగా ఎవరూ పరిగెత్తలే"రన్నాడు. "మీ ఇష్టం వచ్చినవారితో పోటీకి సిద్ధంగా ఉన్నా" నన్నాడు.

"నువ్వే గెలిస్తే గొప్పపని చేసినవాడ వవుతావు. కాని బయటికి వెడదాంరా! నీతో పోటీ చేసేవాడు సిద్ధంగా ఉన్నాడు" అని ఉట్‌గార్డ్‌లోకె అతన్ని భవనం బయటనేఉన్న ఒక బయలు ప్రదేశానికి తీసుకువెళ్ళాడు.

హ్యూగె అనే మరిగుజ్జుని పిలిపించి అతనితోనే థ్యాల్ఫ్‌ని పోటీ చెయ్యమన్నారు.మూడుసార్లు ఇద్దరూ పరిగెత్తారు. మొదటిమాటు మరిగుజ్జు వెనక్కి తిరిగిచూస్తూఉండగానే థ్యాల్ఫ్‌కి ఎదురయ్యాడు.

బాగానే పరిగెత్తగలవుకాని, ఈ వేగంతో హ్యూగెని ఓడించలేవు" అన్నాడు రాజుగారు థ్యాల్ఫ్‌తో.

రెండోసారి థ్యాల్ఫ్ చాలా వేగంగా పరిగెత్తాడు. అయినా హ్యూగె తిరిగి గెలిచాడు.

"ఇంకా శీఘ్రంగా పరిగెత్తాలి" అన్నాడు రాజుగారు. "పోనీ మరొకసారి పోటీచెయ్యండి. ఈమాటెవరు గెలిస్తే వారిదే విజయం!"

చివరిసారికూడా మరిగుజ్జు హ్యూగె గెలిచాడు.

అందరూ భవనంలోపలికి తిరిగి వచ్చేశారు. రాజుగారు థార్‌వైపు తిరిగి ఇంకా ఏమైనా చెయ్యగలరా అని అడిగాడు. థార్ వెంటనే, "నాతో సమానంగా ఎవరు తాగలే" రన్నాడు.

"ముందు నువ్వెంత తాగగలవో చూద్దాంలే" అన్నాడు రాజుగారు. థార్ ఒప్పుకున్నాడు.

ఒక పెద్ద కొమ్ములో పానీయంపోసి తీసుకు వచ్చా డెవరో సేవకుడు.

"ఒక్క గుటకలో దాన్ని ఖాళీచెయ్యగలిగినవాడే నేర్పరి. రెండు గుక్కలు లేకపోతే కొందరు నెగ్గలేరు. ఇక ఎందుకూ పనికిరానివాడే మూడు తీసుకుంటాడు" రాజుగారు చెప్పాడు.

థార్‌కి చాలా దాహంగాఉంది. ఈ కొమ్ము అంత పెద్దదిగా లేదే అనుకున్నాడు. నోటిదగ్గిరకి తీసుకుని దాహం తీరేవరకూ గడగడ తాగేశాడు. అప్పటికీ ఆపకుండా పీల్చేనంతసేపు తాగుతూనే ఉండిపోయాడు. కాని కొమ్ము చూస్తే లోపలి పానీయం తగ్గినట్లే కనిపించలేదు.

"బాగా తాగి చూపించావ్" అన్నారు రాజుగారు, "కాని, పెద్ద చెప్పుకోతగ్గ విషయమేమీకాదు. థార్ ఇంతకంటే తాగలేడంటే నేను నమ్మేవాడినే కాదు! పోనీ రెండవ గుటకవేసి పూర్తిచేద్దామనుకుంటున్నావేమో?"

ఈసారి కొమ్ములో పానీయం కొంచెం తగ్గినట్లు కనిపించింది.

"ఇలాగైతే ప్రయోజనంలేదు. ఇక్కడ వాళ్ళతో సరితూగలేవు" అన్నాడు ఉట్‌గార్డ్ లోకె.

థార్‌కి కోపం ఆగలేదు. ఇంకోసారి కొమ్ము తీసుకుని తాగాడు. ఖాళీకాకపోయినా, లోపలి ద్రవం కొంచెం తగ్గినట్లు కనిపించింది.

"ఇంక నేను తాగలేను" అని కొమ్ముని మోసుకు వచ్చినవాడి కిచ్చేశాడు.

"నీ బలం ఇంతేనన్నమాట. పోనీ, ఇంక దేనితోనైనా నీ గొప్పతనం చూపించుకో" అని ఉట్‌గార్డ్‌లోకె వెక్కిరింపుగా నవ్వాడు.

థార్ దానికి సిద్ధంగా ఉన్నాడు. "నీ ఇష్టం వచ్చినవారితో కుస్తీ పడ్తాను" అని అరిచాడు.

"అయితే నా పిల్లిని నేలమీదనించి ఎత్తి పట్టుకో చూద్దాం" అన్నాడు రాజుగారు.

అలా అంటూండగా ఒక పెద్ద పిల్లి వచ్చి అతని సింహాసనంముందు కూర్చుంది. థార్ దానిదగ్గరగా వెళ్ళి పైకెత్తబోయాడు. కాని ఎంత ప్రయత్నించినా ఒకపాదంకన్నా లేపలేకపోయాడు. ఇక లాభం లేదని ప్రయత్నం మానుకున్నాడు.

"డాక్టరుగారూ! ఎందుకో గాని నా కప్పుడప్పుడు చచ్చిపోతే బాగుండుననిపిస్తుంది. ఏం చెయ్యమంటారు?" నరాల జబ్బుతో బాధపడుతున్న రోగి అడిగాడు.

"ఆ విషయం నాకు విడిచిపెట్టండి!" డాక్టరు ముక్తసరిగా సమాధానం చెప్పాడు.

బి. రంగయ్య (కావాలి)

"ఓడిపోతావనుకున్నాను! అంతపనీ చేశావ్! పిల్లిని కూడా ఎత్తలేకపోయాడే థార్!" అని రాజుగారు ఎత్తి పొడిచారు.

"ఏమన్నా అను. కాని, నాతో కుస్తీ పట్టేందుకిక్క డెవరైనా ఉన్నారా?" థార్‌కోపం పట్టలేక అరిచాడు.

"నీతో కుస్తీపట్టేందు కిక్కడ నా కెవరూ కనిపించటంలేదు......పోనీ నా ముసలిదాది ఎల్లితో కుస్తీ పట్టు. నీకంటే పెద్దవాళ్ళనే ఓడించింది ఎల్లి!"

అప్పుడే ఆ మందిరంలోకి ముడతలుపడిపోయి పళ్ళన్నీ ఊడిపోయిన ఒక వృద్ధురాలు వచ్చింది. వీపు బాగా వంగిపోయిఉంది. చాలా నెమ్మదిగా నడుస్తోంది. ఉట్‌గార్డ్‌లోకె ఆమెని థార్‌తో కుస్తీ పట్టమని ఆజ్ఞాపించాడు.

చెప్పేందు కేముంది? థార్ ఎంత ప్రయత్నించినా ఆమెని కిందపడెయ్యలేకపోయాడు. ఎంత బలంగాతోస్తే ఎల్లి అంత దృఢంగా నిలబడేది. చివరకి థార్‌నే ఆ ముసలిదాది మోకరిల్లేట్టు చేసింది.

ఉట్‌గార్డ్‌లోకె వారిద్దరినీ ఆగమని చెప్పి థార్‌తో, "చీకటి పడబోతోంది. ఇంకెవరితోనైనా కుస్తీ పడ్తాననక!" అన్నాడు.

మరుసటిదినం థార్ తన అనుచరులతో ప్రయాణానికి సిద్ధమయ్యాడు. భవనంలోనివారు పెద్ద విందు చేశారు. తర్వాత నలుగురూ రాజుగారిదగ్గిర శలవుతీసుకొనటానికి వెళ్ళారు. ఉట్‌గార్డ్‌లోకె వారిని సాగనంపేందుకు భవనం 'గేటు' వరకూ వచ్చాడు. "ప్రయాణం ఎలా ఉం"దని అడిగాడు థార్‌ని.

"ఓడిపోయానని ఒప్పుకుంటాను కాని, నువ్వు నన్ను ఎందుకూ పనికిరానివాడనటమే బాధగా ఉంది" అన్నాడు థార్.

"అసలు నువ్వంటే మాకు చాలా గౌరవభావం ఉంది" అని రాజుగారు సమాధానమిచ్చారు. "నిజం చెప్తాను విను. నువ్విక్కడనుంచి వెళ్ళిపోతున్నావు! తిరిగిరాక! ఇంత బలం కలవాడివని తెలిస్తే మొదట లోపలికే రానిచ్చేవాడినికాను! నిన్నింతవరకూ మాయలతో మోసపుచ్చాను!"

థార్ ఉట్‌గార్డ్‌లోకె వంక ఆశ్చర్యంగా చూశాడు. అతను మళ్ళీ ఇలా చెప్పాడు: "అడవిలో నువ్వు చూసిన రాక్షసుడిని నేనే. నా సంచీని ఇనుముతో కట్టాను! అందుచేతనే ముడి విప్పలేకపోయావు.

"మూడుసార్లు నీ సుత్తితో నన్ను కొట్టావు. ఏ ఒక్కదెబ్బ నాకు తగిలినా చచ్చిపోయేవాడినేకాని నా మాయతో మనిద్దరిమధ్యా పెద్దరాతికొండ అడ్డు వచ్చేట్లు చేశాను. తిరిగి పోయేప్పుడు నీ దెబ్బలకి ఏర్పడిన లోయలు నువ్వే చూస్తావు!

"నా భవనంలోనూ అంతే! లోగె ఎవరనుకున్నావ్? అతనే అగ్ని! ఆకలికూడా అతనిముందు పనికిరాదు.

"మరిగుజ్జు హ్యూగె మరెవరోకాదు, మనస్సు! మనస్సుకన్నా వేగంగా ఎవరు పరిగెత్తగలరు?

"ఇక నువ్వు చేసి చూపినవి ఎంత అద్భుతంగా ఉన్నాయో చెప్పలేను! నీకు తెలీకుండా కొమ్ము అవతలవైపు సముద్రంలో మునిగేట్లు చేశాను. నీ మూలంగా సముద్రంలో నీ రెంత తగ్గిపోయాయో నీకే తెలుస్తుంది! ఈ నీటి తగ్గుదలనే మానవులు ఇకమీద ఆటు అని చెప్పుకుంటారు.

"ఆ పిల్లి ఏమిటనుకున్నావు? భూమినిచుట్టి వున్న మహాసర్పమే అది! నువ్వు దాని కాలు ఎత్తినప్పుడు మాకు భయం వేసింది!

"నా ముసలిదాది ఎల్లి ఎవరో కాదు, వార్ధక్యం! ముసలితనాన్ని ఎవరు ఎదిరించగలరు? అందరూ ఎప్పుడో ఒకప్పుడు లొంగిపోవలసిందేకదా!

"థార్ మాట్లాడలేదు. ఈ అద్భుతాలను గురించి ఆలోచిస్తూ ఉండిపోయాడు.

"థార్! ఇక శలవుపుచ్చుకుంటాను. నువ్వు తిరిగి రాక. వచ్చావంటే ఇంకా మాయలతో నిన్నెదిరిస్తాను!

ఈ మాటలు పూర్తిచేశాడో లేదో రాజుగారు మాయమైపోయారు.

ఉరుముల దేవత థార్ ఈ మోసం తెలుసుకుని ఉగ్రుడయ్యాడు. సుత్తి చేతబట్టి నగరంవైపు తిరిగాడుకాని, అదికూడా అదృశ్యం అయిపోయింది. ఎటుచూసినా బయలుప్రదేశమే కనిపించింది.

★

కింగ్ ఆఫ్ కింగ్స్

21-వ పేజీ తరువాయి

తమాయించుకుని పరుగెత్తుతోంది. దూరాన్నుంచి చెదురు చెదురుగా రాళ్లువచ్చి ఆమెమీద పడ్తున్నాయి. ఆ రాళ్ల వెనకగా ఓ గుంపు పరుగెత్తుకు వస్తోంది. వాళ్ళంతా 'కొట్టండి! చంపండి!' అని ఆర్భాటాలు చేస్తూ వస్తున్నారు.

ఆ యువతి అలా పరుగెత్తుకువచ్చి జీసస్ పండ్లుకొంటున్న వీధిలోకి వచ్చింది. ఆ వీధికి ఎదురుగా ఓ పెద్ద గోడవుంది. దోవ అంతటితో ఆగిపోతుంది ఆ యువతి ఆ గోడదగ్గరకు పరుగెత్తుకువచ్చింది. వెనకగా గుంపు వచ్చి రాళ్లువేయటానికి సిద్ధంగా వున్నారు. కొందరు వీధిలో పరిచిన పలకరాళ్లను పెకలిస్తున్నారు. ఈ హడావుడిలో, జీసస్ వచ్చి ఆ పిల్లకు తమకు అడ్డుగా నిలబడిన విషయం ఎవరూ గమనించలేదు. అందరూ రాళ్లు వేయబోయే సమయానికి జీసస్ ఆ యువతికి అడ్డంగా నిలబడ్డాడు.

"ఆమె చేసిన పాపమేమి?" అడిగాడు జీసస్ అతి ప్రశాంతంగా.

ఆ గుంపులోంచి ఓ వ్యక్తి తన స్థూలకాయాన్ని అతికష్టంమీద మోసుకుంటూ ముందుకు వచ్చాడు.

"ఇదీ-ఇదీ- అక్రమ సాంగత్య నేరం చేసింది. చట్టప్రకారం రాళ్లతో కొట్టి చంపెయ్యబోతున్నాం." అన్నాడా వ్యక్తి. ఈలోగా గుంపంతా గంద్రగోళంగా అరుస్తూ ముందుకు తోసుకురాబోయింది. జీసస్ ఏం చేస్తాడోనని బరబ్బాస్, జూడస్‌లు ఎదురుచూస్తున్నారు. జీసస్ ఏమాత్రం తొణకకుండా ఆ జనాన్ని నిశ్చల దృక్కులతో చూచాడు.

దౌర్భాగ్య జనహింసపట్ల లాలసతో నిండిన ఆ జనమందర్ని జీసస్ చూపుల్లోవున్న ఏదో ఓ దివ్యశక్తి అదుపుచేసింది, కాని ఏక్షణానైనా ఆ ఉద్రిక్త ప్రజ పెచ్చురేగి జీసస్‌ను ఏముక్క కాముక్కగా చీల్చేసినా చీల్చేయవచ్చు. అయితే అదేం జరగలా!

జీసస్ ఒక్కతడవ వెనుదిరిగి ఆ యువతిని చూచాడు. తెల్లదుస్తుల్లో అక్కడక్కడా రక్తపుమరకలతో అతిభీభత్సంగా వున్నది ఆ స్త్రీ. ముఖంలో భయాందోళనలు ప్రస్ఫుటంగా కన్పిస్తున్నాయి.

జీసస్ క్రిందికి వంగాడు. తమ దారికేవచ్చి చట్టాన్ని గౌరవిస్తున్నాడనుకున్నారేమో ఆ అరాచక ప్రజల్లో కొంత ఉత్సాహం అలసభావం బయల్దేరింది. తమ గురుదేవుడు - దేవదూత - దేవుని ప్రియపుత్రుడు ఈ అగ్నిపరీక్షలో ఓడిపోతున్నాడేమో అన్న అనుమానం జీసస్ శిష్యులను ఆవరించింది. జీసస్ క్రిందికి వంగినభావం ఊహించుకుంటున్న జూడస్ ముఖంలో ఏదో తీవ్రమైన అశాంతి, అసంతృప్తి గోచరిస్తున్నాయి. విముక్తిప్రదాతంటే ఎంతోగౌరవం, ఎన్నో ఊహాలు పెంచుకున్నాడయె! ఇతడేనా...శాంతిప్రవక్త! అనే జుగుప్స, కోపం మిళితమైన నిర్లక్ష్యభావం బరబ్బాస్ ముఖంలో ద్యోతకమౌతోంది.

జీసస్ క్రిందినుంచి ఓ రాయి చేతిలో పట్టుకుని పైకిలేచాడు. అంతకు పూర్వచరిత్రలో దొరకనివి ...యుగయుగాల ప్రజలు మననం చేసుకోవలసినవి ... సువర్ణాక్షరాలు ఆతని వాగ్ద్వారంనుంచి ప్రతిధ్వనించినై.

"మీలో నెవరైనను పాప రహితులున్న వచ్చి ఈ రాతితో శిక్ష ప్రారంభించుడు!"

జీసస్ విస్ఫారిత నేత్రాలతో అందర్నీ ప్రశ్నిస్తున్నాడు... నువ్వా? ... నువ్వు తీసుకో?..." ఆ జనంలోంచి భారీకాయం ముందుకు వచ్చింది. ఆ జీసను చేతిలోవున్న రాతిని చూచినాడు... ఆ వరకుఉన్న ఉత్సాహం జారిముఖం త్రిప్పుకు వెనుదిరిగినాడు... అంతే క్షణకాలంలో ఆ వీధిలో ఆ గుంపుకు చెందినవారు అదృశ్యమైపోయినారు. మాగ్దలీన్ అను ఆ యువతిని చూచి జీసస్.

"వెళ్ళు! మళ్ళీ పాపం చేయకు!" క్షమాసూత్రాల్లో మొట్టమొదటిది శాశ్వతమైంది ఈమాట.

ఇదంతా చూస్తున్న బరబ్బాస్ "జూడాస్! వెళ్ళు! ఆయన్ని కలుసుకో ఎలాగైనా మనమార్గానికి మళ్ళించు" అన్నాడు.

* * *

ఇదెలా ఉండగా ఒకనాడు జీసస్ చెరలోవున్న బాప్టిస్టు జాన్‌ను చూడాలని లూసియస్ వద్దకు వెళ్ళాడు.

"ఒకప్పుడు మీతల్లికి నేను సహాయం చేశాను! ఇప్పుడు నిన్ను హెచ్చరిస్తున్నాను. ఈ జెరూసలేం ఉందే... ఇది కుట్రలకు క్రౌర్యానికి ఆటపట్టయిన ఓ మాయదారి నగరం. బాగుచేయకుండ ఇంటికి వెళ్ళిపో! కాదంటేమాత్రం ఈ విషయం గుర్తుంచుకో— నీకు నీదేవునిపనిపట్ల ఎంత భక్తి, శ్రద్ధా వున్నాయో నాకు నా చక్రవర్తి పనిపట్ల అంతటి కర్తవ్యభావమే వుంటుంది. ఓసారి సీజర్ ఆజ్ఞలను అతిక్రమించావో... ఇంక నాలోని క్రౌర్యాన్నే చూస్తావు." హెచ్చరించాడు లూసియస్.

అయితే ఆ మహాప్రవక్త తన కార్యాలను ఇంకోరూపంలో చక్కపెట్టుకో నారంభించాడు. ఆయన చాలా వింతకృత్యాలు చేశాడు.

ఒకపిచ్చివాడు కోపంతో కేకలు వేస్తూ కంటికి కన్పించిందల్లా పగులగొడ్తూ ప్రజలకు భీతికల్గింపగా వారు ఇళ్ళల్లోకిపోయి తలుపులు వేసుకో నారంభించారు. జీసస్ నిశ్చల చిత్తంతో ప్రేమ సానుభూతులతో ఆ పిచ్చివాడి ఎదురుగా వచ్చి - అతని పొదివి పట్టుకున్నాడు. అంతలో అతనిపిచ్చి వదలిపోయి ప్రభువు పాదములపై పడ్డాడు.

ఆ మేజస్ట్రేట్ గారికి మంచి జ్ఞాపకశక్తి ఉంది.

"కోటు దొంగిలించిన నేరానికి మూడేళ్ల క్రితం నీకు శిక్ష పడింది కదూ?" నిందితుణ్ణి ఆయన అడిగారు.

"ఔను బాబూ! ఆ కోటు ఎన్నాళ్ళో రాలేదు మరి."

కె. నాగభూషణం (తణుకు)

పక్షవాతముతో బాధపడ్తూ డోలీలో పడివున్న ఓ యువకుని మీదకు జీసస్ నీడ ప్రసరింపగా ఆరోగ్యం తిరిగి శక్తివచ్చి నెమ్మది నెమ్మదిగా జీసస్‌ఉన్న ప్రదేశానికి నడిచి వచ్చాడు.

ఒక పుట్టుగుడ్డి ఇరుకు వీధులలో కఱ్ఱతో తడయాడుతూ నడుస్తుండగా జీసస్‌మాట వినిపించి జీసస్ స్పర్శ వలన అతనికి దృష్టివచ్చింది.—

ఈ అద్భుతాలతో జూడియా నగరం మారుమ్రోగిపోతోంది. వేలాది ప్రజలు ఆయనను అనుసరించారు. ఈ నూత్న ప్రవక్తను వెంబడిస్తూ ఆయన కృత్యాలపై రహస్యచారులు సమర్పించిన నివేదికను వినిపించేందుకు లూసియస్, పిలేట్ కైఫాస్ లున్న కోటకు వచ్చాడు.

"మే 16 వ తేదీన జీసస్ కపర్నేంలో ఒకవ్యక్తిని కుష్ఠు విముక్తుని గావించెను.

జూన్ 1 వ తేదీన-జీసను ఐదు వేల మందికి విందొసగెను.

జూన్ 16 వ తేదీన-ఆయన చనిపోవనున్న శిశువును సంరక్షించెను.

జులై నెలలోని ఆయన నీటిమీద నడచెనని తెలిసినది."

ఈతడేనా నిజమైన ప్రవక్త; యూదుజాతి నిరీక్షిస్తున్న విముక్తిప్రదాత? ఈయనే ఆ ప్రవక్తైతే ఏలాంటిప్రయత్నాలు చేస్తున్నాడో? ఈవ్యక్తిని, ఉన్నతమతగురువులైనా సైనికులైనా ఏంచేయగలరు? ఈ విన్నవన్నీ నిజమే ఐతే ఈ జెరూసలేంలో ఏం దారుణ పరిణామాలు సంఘటిస్తాయో? — ఈ ఆలోచనే రోమన్ అధినేతలను ముంచెత్తింది.

జీసస్ చేస్తున్న వింతలు, అద్భుతాలు దేశంలో వ్యాపిస్తున్నాయి. జూడియానగరం అంతట ఈ విద్యూరాలే విన్పిస్తున్నాయి. జీసస్‌తల్లి మేరీమాత్రం నాజరెత్‌లోనే ఉండిపోయింది. తనకుమారుడు చేస్తున్న ఘనకార్యాలు ఆనోళ్ళ ఆనోళ్ళ నాజరెత్‌కు కూడా ప్రాకివచ్చాయి. అంతటి సుపుత్రుని లోకోద్ధారకుని కన్న మాతృదేవిని అభినందించటానికి రోజూ ఎవరో ఒకళ్లు వస్తూ ఉండేవాళ్ళు ఆమె హృదయం ఆనందంతో పొంగిపోతున్నా హృదయపు టంచులలోనే దాచుకుం

టోంది. ఇప్పుడామె కేమీ కోర్కెల్లేవు. ఏసుకుమారుడుద్దేశించినపని జరిగేంతటి వ్యవధి ప్రసాదించమని మాత్రమే ఆమె భగవంతుణ్ణి ప్రార్థిస్తూంటుంది.

ఓనాటి సాయంత్రం మేరీ రొట్టెల కోసం పిండి కలుపుకుంటుండగా మాగ్దలీన్ ఆయింట్లో ప్రవేశించింది. పిండి అతికిన చేతులతోనే మేరీ ఎదురువచ్చింది. మాగ్దలీన్ ఆమెను చూచింది. ఓ ఉత్తమ పురుషుని మాతృదేవిని చూచాననే సంతృప్తితో కళ్లు చెమ్మగిల్లాయి.

“మీరేనా ఆయన మాతృదేవి?” అని అడిగింది. అందుకు సమాధానంగా మేరీ, ‘ఎవరు పంపారు తల్లీ నిన్ను’? అని ప్రశ్నించింది.

“నేను జరూసలెంనుంచి...ఆయన మాతృమూర్తిని దర్శించేందుకు వచ్చాను. చూచాను. ఇంక మిమ్మల్ని ఇబ్బందిపెట్టటం ఇష్టంలేదు వెళ్తా” నని చెప్పి బయల్దేరబోయింది.

తనతో భోజనానికి రమ్మని మేరీ మాగ్దలీన్‌ను ఆహ్వానించింది. కాని మాగ్దలీన్ ఇష్టపడలేదు. నేను మహాపాపినండి, నాపక్షాన నీ కుమారుడితో వాదిస్తావా అని అడిగింది. వెళ్ళిపోవాలనుకుంది.

అన్నిటికి మేరీ సమాధానంచెప్పి ఆమెను ఓదారుస్తూ: “పిచ్చితల్లీ! వెలుగును సృజించిన భగవంతునికి చీకటినిగూర్చి తెలియదా! ఆ చీకటిని మనం అధిగమించాలనే ఆయన ఉద్దేశ్యం ...ఆ సర్వరక్షకుడికి ఇచ్ఛే లేకపోతే నీవు ఇక్కడకు వచ్చిఉండే దానివి కావు. రా! నాతో కలిసి ఈ రొట్టెపాలు పంచుకో” అంది. అనునయ వాక్యాలతో మాగ్దలీన్ మనశ్శాంతి పొందింది.

ఇన్ని విచిత్రాలు జరుగుతున్నా, చెరసాలలోవున్న బాప్టిస్టు జాన్‌కు మాత్రం ‘ప్రవక్త’ విషయంలో సందేహంగానే వుండిపోయింది. “నా అవసానం సమీపిస్తోంది! మేం ఇన్నాళ్ళుగా ఎదురుచూస్తున్న విముక్తిప్రదాత, మహాప్రవక్త మీరేనా?” అని మాటిమాటికి జీసస్‌కు సందేశం పంపనారంభించాడు. అన్నిటికి జీసస్ ఇచ్చిన ప్రతిసందేశం ఒకటే. “నా పద్ధతులు, పనులు చూస్తూనేవున్నారు. ఫలితాలు కూడా మీకు తెలుసు. ఈ ఫలితాలాయనకు విన్నవించండి.”

ఇలా జీసస్ చేస్తున్నపనులు వింతలు రోమన్‌గవర్నర్, పిలేట్‌కు చేరుతూనే వున్నాయి. ఓరోజున ఓయువతి రక్తస్రావరోగాన్ని కుదిర్చాడనీ, ఇంకోనాడు గెలీలీ సరస్సులో వచ్చే గాలివానను ఉపశమింపచేశాడని, మరో సుప్రభాతాన ఓయువతినించి ఏడు దయ్యాలను పారదోలాడనీ...ఇలా ఎన్నో. వీటన్నిటినీ పరికిస్తున్న బాప్తిస్టు జాన్ ఆ మహాప్రవక్త జీససే అని నిర్ధారణచేసుకున్నాడు.

ఈలోగా జాన్ ఊరికే కూడా లేదు. చెరసాలలో వుండి కూడా, పాపులను, పాపాలను తెగనాడేవాడు. చేసిన పాపాలు చెప్పుకుని, పశ్చాత్తాపంతో పరిశుద్ధాత్మను పొందమని ప్రబోధించేవాడు. ఈ బోధలు పాపపంకిల మనస్కురాండ్రు హిరాడియాస్, సలోమీల చెవినపడి వారిని ఉడుకెత్తించాయి. ఎలాగైనా ఈ పీడ వదుల్చుకోవాలనుకుని ఎత్తులువేయనారంభించారు. సలోమీ తన సౌందర్యానికి ముగ్ధుడైన రాజు హిరాడ్ ఆంటిపాస్‌ను ‘నాయెదుట నృత్యంచేయ్. అర్థరాజ్యమైనా ఇస్తా’ననేదాకా తీసుకువెళ్ళింది. అందరియెదుట అర్థనగ్నంగా ఆ జంట నాట్యంచేసి కోరింది అర్థరాజ్యం మాత్రం కాదు. చెరలో మగ్గిపోతున్న బాప్టిస్టు జాన్ తల! చివరకు ఆమె కోరిక నెరవేరింది. జాన్ తలను సేవకులు తీసుకురాగా ఆప్యాయతతో ఆ కళేబరం పెదవులు చుంబించిందట! ఇంతకంటే ఆమె పైశాచిక ప్రవృత్తికి, నిదర్శనమేం కావాలి? (సశేషం)



చిత్రకారుడు : జయదేవ్ బాబు (మద్రాసు)


ఆగష్టు 10 విడుదల!
అంజలీ పిక్చర్సు సమర్పించు
స్వర్ణమంజరి
డైరెక్షన్: వేదాంతం రాఘవయ్య
నిర్మాత సంగీత దర్శకుడు: ఆదినారాయణరావ్

అతడు వినిపించుకున్నట్టు లేదు. పరధ్యానంగాఉన్నట్టు అనిపించింది.

ఇందిర ఒక్కనిమిషం అతడివైపు చూసి, తరువాత వంగి, అతడిదగ్గరపడ్డ పుస్తకాన్ని తీసుకోబోయింది.

మోహనుడు ఆమెవైపు తిరిగాడు.

తనదగ్గరగాఉన్న ఆమె మొహాన్ని చూశాడు. ఆమె కళ్ళకాంతిని భరించలేక అతడు కళ్ళు మూసుకున్నాడు.

ఏదో సున్నితమైన భావంతో అసహాయుడై, తనకు మించిన శక్తికి లోనై వివశుడైన మోహనుడు ఆమె చెయ్యి పట్టుకుని, "ఇందిరా" అన్నాడు.

ఇందిర అతడి కళ్ళను ఎదుర్కొంది.

తిరస్కారం, జాలి, నీడ, వెలుగు ఆమె కళ్ళలో నాట్యం చేశాయి.

"ఏమిటి మోహన్?"—అంది శాంతంగా.

"ఏం లేదు"—అంటూ మోహన్ ఆమె చేతిని వదిలేశాడు.

ఇందిర మళ్ళీ చదవనారంభించింది. అప్పటి నుండి మోహన్‌ముందు తాను చదివేటప్పు డెప్పుడూ సిగ్గుపడేదికాదు.

కాని, ఆమెకు బదులుగా ఇప్పుడు మోహనుడే సంకోచపడేవాడు. రసమయసన్నివేశాలు రాగానే.

"ఇహ చాల్లే" అనేసేవాడు.

ఇందిర పుస్తకం మూసివేసేది.

తన కాలక్షేపంకోసం మోహన్ ఇందిరకు చదరంగం, పేకాట నేర్పాడు. ఆమె దగ్గర పచ్చీసు, అష్టా చెమ్మా నేర్చుకున్నాడు.

ఒక్కోసారి పుట్టయ్య, గిరి కూడా ఆటల్లో పాల్గొనేవారు. పచ్చీసు ఆడేటప్పుడు గిరిచేత పాచికలు వేయించి ఇందిరే కాయి నడిపేది.

కాని గిరి సరిగ్గా కూర్చుంటాడా?

ఒక క్షణం ఇక్కడుంటే మరోక్షణంలో ఇంకెక్కడో ఉంటాడు.

"సరే వాడిని నమ్ముకుంటే ఆట సాగినట్టే!" అని అతడిపరంగా తనే ఆడేది ఇందిర.

సామాన్యంగా ఉదయం ఇందిర మోహన్‌కి ఎక్కువగా కనిపించేదికాదు. వంటింటి పర్యవేక్షణ, గిరిని చూచుకోవటం — వీటితో ఆమెకు అసలు తీరిక చిక్కేదేకాదు.

అప్పుడు మోహనుడి పరిచర్యల బాధ్యత పుట్టయ్య వహించేవాడు. మధ్యాహ్నం భోజనాలయ్యాక గిరిని పడుకోబెట్టి మోహన్ గదిలోకి వచ్చేది.

ఒకరోజు మారాంచేస్తున్న గిరిని, సముదాయించి, అన్నం తినిపించి పడుకోబెట్టేసరికి ఒంటిగంటయింది. తరువాత మోహన్ గదిలోకి వచ్చింది.

మేలుకుని, తనలోనే బుసబుసకొడుతూ పడుకున్న మోహన్, ఇందిర వస్తున్న అలికిడి కాగానే నిద్రపోతున్నట్టుగా కళ్ళు మూసుకున్నాడు.

ఇందిర దగ్గరకొచ్చి నిల్చుంది. మోహన్ కనురెప్పలు కదులుతూ ఉండటంచూసి నవ్వొచ్చిందామెకు.

"నిద్రపోతున్నారు. వెళ్ళిపోదాం"—అంది ఇందిర.

ఎక్కడ వెళ్ళిపోతుందోనని కళ్ళు తెరిచాడు మోహన్.

"మేలుకున్నారా?"

వెండిమబ్బు

17వ పేజీ తరువాయి

"ఊ"

"భోంచేశారా?"

"పుట్టయ్య ఉన్నాడు కనుక నాకు వేళకు కాఫీ, భోజనం దొరుకుతోంది."

ఇందిర చిరునవ్వు నవ్వింది.

"నా భోజనమయిందో లేదో కనుక్కోవటానికి నీకు ఇప్పుడయినా తీరికయిందికదా."

"గిరి మారాం చేస్తుంటే......"

"ఎప్పుడూ గిరి—గిరి—గిరి—మేమంతా చనిపోయినాసరే"

"ఈరోజు సరిగ్గా భోజనం చేయలేదేం?"

"నీకెలా తెల్సింది?"

"పనిపిల్ల మీ కంచం తీసుకుని వెడుతూంటే చూశాను. వడ్డించిందంతా అలాగేఉంది. ఆయ

ఇద్దరు త్రాగుబోతులు అటూ ఇటూ తిరుగుతూ 'జూ'కు వెళ్ళి బోనులో ఉన్న సింహాన్ని చూస్తూ నిల్చున్నారు. ఉన్నట్టుండి సింహం ఒక్కసారి గర్జించింది.

"ఒరేయ్. పదరా వెళ్ళిపోదాం. ఒకడు" అన్నాడు.

"నే రానురా! వెడితే నువ్వెళ్లు. నేను సినిమా పూర్తిగా చూసే వస్తాను." రెండోవాడు నిక్కచ్చిగా చెప్పేశాడు.

కోమలాదేవి (రాజమండ్రి)

నకు భోజనం తీసుకెడుతున్నావా, కడగటానికి తీసుకుని వెడుతున్నావా అని అడిగాను......"

"నాకు అన్నం సహించలేదు."

"ఏం?"

"జ్వరమేమయినా........" అంటూ, అతడి నుదుటిమీద చెయ్యివేసింది ఇందిర.

మండుతున్న అతడి మనస్సుకు హాయనిపించింది. మండు టెండలో వీచిన చల్లనిగాలి; ఆమె స్పర్శ.

"జ్వరం లేదే......" అంటూ చేయి వెనక్కి తీసుకుంది. ఇందిర

"తలనొప్పిగాఉంది."

మోహనుడు చిన్న అబద్ధం ఆడాడు.

తన్నే చూస్తున్న ఇందిర కళ్ళనుండి తప్పించుకోడానికి చూపు మరల్చుకున్నాడుమోహన్.

"అమృతాంజనం తెచ్చివ్వనా?"

"ఊఁ"

ఇందిర అమృతాంజనండబ్బీ మోహన్ చేతికిచ్చింది.

"రాసుకోండి."

మోహనుడి నిరాశ కలిగింది.

"నాకు వద్దు."

"ఇప్పుడే కావాలన్నారు మరి?"

"నాకొద్దు."

"కాస్త రాసుకోండి"—ఇందిర బలవంతంచేసింది.

మోహనుడు అమృతాంజనం వేలితో తీసుకుని నుదుటిమీద పిచ్చిపిచ్చిగా రాసుకున్నాడు.

"ఇప్పుడు తృప్తిగాఉందా నీకు?"—అని అడిగాడు.

ఇందిర పొంగివస్తున్న నవ్వు నాపుకుంటూ, "కుంకుమభరణిలోంచి కుంకుమ తీసుకుని గిరికూడా ఇలాగే మొహానికంతా పూసుకుంటాడు."

మళ్ళీ గిరి!

మోహనుడి వళ్ళు మండింది. తనకూ, ఆమెకూ మధ్య అడ్డంవచ్చిన గిరిని మనసులోనే శపించుకున్నాడు.

మొదట తనకూ, ఆమె ఆస్తికీ అడ్డువచ్చాడు గిరి.

ఇప్పుడు......ఊఁ ఇప్పుడు? ఇప్పుడేమిటి?

ఆస్తిలో పాలుపంచుకోవటం.....ఉహుఁ అక్కర్లేదు. దాన్నయినా సహించవచ్చు. కాని, ఇప్పుడు ఆమె ప్రేమలో గిరిదే పెద్ద భాగం. దాని నెలా సహించటం?

"నేను గిరిని ద్వేషిస్తున్నాను"—అని మనసులోనే అనుకున్నాడు మోహన్.

కాని తనెందుకు ఇలా బాధపడటం? ఆమెమీద తనకేం అధికారం ఉంది? తనకు ఆమె ఏమవుతుంది? ఆమె తనదగ్గరే ఉండాలని కోరటానికి తనకేం హక్కుంది?

తనదగ్గరకు వచ్చిన అమృతకలశాన్ని తానే కాలితో తన్ని, దూరంచేసుకున్నాడు.

అప్పుడు తను అన్నమాటను వెనక్కి తీసుకుంటే?

"డబ్బీ ఇలా తెండి"— అంది ఇందిర.

"అక్కర్లేదు" అంటూ మోహన్ డబ్బీని దిండు కింద పెట్టి, దానిమీద తల పెట్టుకుని పడుకున్నాడు.

"డబ్బీ బీరువాలో పెడతాను."

నిరాశతో క్రుంగిపోయాడు మోహన్.

"తరువాత పెట్టొచ్చులే"

"ఏ పనినీ వాయిదా వెయ్యరాదు. ఇలా తెండి."

"ఎక్కడపెట్టానో నాకు తెలీదు."

ఇందిర వెనుదిరిగింది.

మోహన్‌కి నిరాశతో ఏడుపువచ్చినంత పనయింది.

"నేను ఇందిరను ద్వేషిస్తాను" అనుకున్నాడు మోహన్ మనస్సులో.

రూములోనేఉన్న బీరువాలోంచి టవల్ తీసుకుని మళ్ళీ మోహన్ దగ్గరకు వచ్చింది ఇందిర. నిరాశాంధకారంలోకి ఒక వెలుగురేఖ తొంగిచూసింది.

మోహన్ తల దగ్గరగా కుర్చీ లాక్కుని కూర్చుంది ఇందిర.

మోహన్ అటుతిరిగి పడుకున్నాడు.

"ఎవరిమీద మీ కోపం?" అంటూ ఇందిర అతడి నుదుటిమీద మెత్తుకున్న అమృతాంజనమంతా టవల్‌తో శుభ్రంగా తుడిచివేసింది. దిండు

క్రిందనుండి తీసి, తను అమృతాంజనం మృదువుగా రాసింది.

"తలనొప్పిలోకూడా ఇంత సుఖముందని — కిప్పుడే తెలిసింది."

"అలాగా?"

"మందు రాసేవాళ్ళనుబట్టి ఉంటుందా సుఖం. మాటవరసకు ఇప్పుడు పుట్టయ్య రాసిఉంటే......"

"ఏదీ అటు తిరగండి......గోడవైపు......"

"అటు తిరిగితే నాకు నీ మొహం కనిపించదు మరి."

"మరేం పరవాలేదు. తిరగండి మరి......"

మోహనుడు అటు తిరిగాడు. ఇందిర ములాము రాసి లేచి నిల్చుంది.

వెళ్ళిపోతుంది—ఇక నాలుగు గంటలవరకూ ఇక్కడకు రాదు—ఏం చేయను?

ఆమెను ఇక్కడే ఎలా నిలుపుకోవటం?

"ఇందిరా, ఈరోజు చెయ్యెందుకో చాలా నొప్పిగా ఉంది."

తలుపుదాకా వెళ్ళిన ఇందిర వెనక్కు తిరిగివచ్చింది.

తనకేదైనా అస్వస్థతగా ఉందన్న వంకతో మాత్రమే ఆమెను తనదగ్గర నిలుపుకోగలడు. అదొక్కటే అతడికి తోచిన ఉపాయం.

దగ్గరగా నిల్చుని, అతడికళ్ళలోకి పరీక్షగా చూసింది ఇందిర.

తన కళ్ళు చూసే మనసులోనివిషయం కనిపెట్టగల చెడ్డపిల్ల ఇందిర.

"నిజంగానా?"—అని అడిగిందామె.

"ఊఁ. ఆ నొప్పితో నిద్రపట్టేటట్టు లేదు."

"అయితే నన్నేం చేయమంటారు?"

"ఏదైనా చదివి వినిపించు."

"తలనొప్పి ఎక్కువవుతుంది."

"అమృతాంజనం రాయటానికి నువ్వున్నావుగా."

"ఉహూ. ఇకమీదట అమృతాంజనం నేను రాయను."

"అయితే నా గతి?"

"పుట్టయ్య రాస్తారు"

"అంతకంటే తలనొప్పితో బాధపడటమే నయం"

"అదంతా వీలుపడదు."

"వద్దు. నేనే రాసుకుంటాను."

"ఇప్పుడు రాసుకున్నట్టుగా"— అంటూ నవ్వింది ఇందిర.

ఆనవ్వు అతణ్ణి పూర్తిగా ఓడించేది. తన్ను తాను నిగ్రహించుకోలేనంత బలహీనపర్చేది. ఆమె నవ్వుతూంటే అతడు మాట్లాడకుండా, రెప్ప వేయకుండా అలా చూస్తూ ఉండిపోయేవాడు.

ఆమె నవ్వినపుడు పనిచేయగలిగేది అతడి హృదయం మాత్రమే.

దేహానికి రక్తాన్ని సరఫరాచేయటంతోబాటు హృదయం ఇంకా కొన్ని పనులు చేసేది.

కన్నులకు 'రెప్పవేయకు' అని బుద్ధిచెప్పేది హృదయం.

నాలుకనుండి వెలువడకుండా మాటలు లాక్కొని తనలో దాచేసుకునేది హృదయం.

ఆమెను తనవైపుకు లాక్కోవాలని ముందుకు వెడుతున్న చేతులను వెనక్కులాగి సంకెళ్ళువేసేది అతడి హృదయం.

నవ్వుతున్న ఆమె పెదవులను స్పృశించవద్దని హెచ్చరించే దాతని హృదయం.

ఇన్ని పనులతోబాటు 'వెండిమబ్బు'వంతా వ్యాపించే దాతని హృదయం. ముళ్ళయ్యనగిరి అంత ఎత్తుగానూ పెరిగి నిల్చునే దాతని హృదయం.

ఈ భావనల వెనకనుండి పశ్చాత్తాపం పిచ్చిగా ప్రవహించి అంతటినీ తుడిచివేసేది.

అప్పుడు తనకు కలిగే బాధ ఎంతటిది?

ఇంతయినా ఆమెను ముట్టుకోవటం అతడి చేతకాలేదు. తను ముళ్ళయ్యనగిరి అంత పెరిగితే ఆమె ఆకాశమంత ఎత్తు పెరుగుతుంది.

తన ఆవరణం అతి చిన్నది. తన మనస్సు ఇంది తను మాత్రమే ఆవరించగలదు.

కాని ఆమెదో?

దాని లోతు తెలిసినవారెవరు?

పరిమళపూరితమైన చల్లనిగాలి తాను వీచే చోట్లలో ఎవరు కనబడితే, వారికి తనలోని సౌరభాన్ని పంచిపెడుతుంది. ఆ సౌరభాన్ని తను పిడికిలిలో పట్టి ఉంచుకోవాలని ప్రయత్నం చేస్తే?

తనంతట తానుగా వచ్చి కాళ్ళకు చుట్టుకున్న కల్పవల్లిని తాడు అనుకొని పారవేయటం క్షమింప రాని అపరాధంకాదా?

"ఇందిరా......" అతిదీనంగా పిలిచాడు మోహన్.

"ఏమిటి?"

"నాకేమిటో విసుగ్గా ఉంది."

"పన్నేం చెయ్యమంటారు."

"పచ్చీసు ఆడుదాం."

ఇందిర పరేసని ఆట మొదలెట్టింది.

ఆటలో అకస్మాత్తుగా అతడి చెయ్యి తగిలితే ఇందిర వెనక్కి జరిగేది.

కాని, అతడితలకు అమృతాంజనం రాసేటప్పుడు ఆమె ఎంత శ్రద్ధగా తల తనవైపు లాక్కొని ములాము రాసింది!

అప్పుడు తన నుదుటిమీద ఆడే చెయ్యే మిగిలిన సమయాల్లో చాలా దూరంగా ఉండేది. అతడి స్పర్శతో చెయ్యి మురికవుతుందేమో అన్నట్టుగా ప్రవర్తించేది.

ఇందిర ఒక పెద్ద సమస్యగా తయారయింది అతడికి.

మోహన్‌కి ఆటలో కొంచెంకూడా ఆసక్తి లేదు. ఇందిరమాత్రం చాలా శ్రద్ధగా ఆడేది. ఆమె తన్మయత్వంచూసి కుపితుడయ్యాడతడు.

"ఇందిరా."

"ఏమిటి?"

"ఆట నాకేం బాగా లేదు."

"సరే. మానేద్దాంలెండి." అని ఆట ఎత్తి వేసింది ఇందిర.

"ఇందిరా"

"ఏమిట"

"కళ్ళు మండుతున్నాయి."

ఆమె నవ్వుతూ లేచి నిల్చుని, "పడుకుని నిద్ర పొండి. లేచేసరికి కళ్ళమంటలు అవే పోతాయి" అని వెళ్ళిపోబోయింది.

"నిద్రరాదు."

"ప్రయత్నంచేసి చూడండి."

"ప్రయత్నంచేసి ఓడిపోయాను."

"చన్నీళ్ళతో కళ్ళు కడుక్కోండి."

"నీ సలహాకు చాలా థ్యాంక్స్"

"ఈ థ్యాంక్స్ చెప్పటం మరిచిపోయారేమో అనుకున్నాను. మళ్ళీ ప్రారంభించారే."

"నాకేమనిపిస్తుందంటే......" - మోహనుడు మాటలు సగంలోనే ఆపేశాడు.

"ఊఁ. చెప్పండి"

"నువ్వు కోపగించుకోరాదు."

"ఎంతెంతదానికో కోపగించుకోనిదాన్ని ఇప్పుడు కోపంచేసుకుంటానా?"

మోహనుడి కది ఖల్లెంపోటు.

"నువ్వు నా ఎదురుగా కూర్చునిఉంటే కళ్ళ మంటలు పోతాయి."

ఇందిర మొదట నవ్వింది. తరువాత గంభీరంగా ఇలా అంది. "ఇప్పటికి రెండున్నరనెలలుగా మీముందు ఉన్నాను. మరి కళ్ళమంటలు పోలేదేం?"

"అప్పుడు కళ్ళమంట లేదు. లేదా, లోపల ఉండేమోమరి?"

"అది బయటకు వచ్చింది ఎప్పుడు."

"సుమారు పదిహేనురోజులుగా."

"అయితే మీ కళ్ళలో ఏదో దోషముంది. కళ్ళ డాక్టరుకు చూపిద్దాం. ఇప్పుడు పడుకోండి"— అంటూ దగ్గర కొచ్చింది ఇందిర.

పచ్చీసు ఆడేటప్పుడు దూరంగాఉన్న ఇందిర ఇప్పుడు దగ్గరకొచ్చి దిళ్ళు సరిచేసింది.

తన దగ్గరగాఉన్న ఇందిరచేతిని పట్టుకున్నాడు మోహన్.

"ఏమిటీ పరిహాసం?" అంది ఇందిర పొంగి వస్తున్న కోపాన్ని అణచుకుంటూ శాంతంగా.

"నా మనస్సులోని విన్నపం నీ కర్థంకావటం లేదా ఇందిరా?"

"అర్థమవుతూనే ఉంది."

"మరి పరిహారమేమిటి"—మోహన్ అడిగాడు.

"వీలయినంత తొందరగా మిమ్మల్ని ఇక్కడ్నుంచి పంపించటమే."

"ఇందిరా?"

"చెప్పండి."

"కాళ్ళు చేతులు విరక్కొట్టుకున్న మర్నాడే నువ్వు నన్ను పంపించివెయ్యాల్సింది. లేకపోతే నేనైనా పట్టుబట్టి వెళ్ళిపోవాల్సింది. నేను ఇక్కడ ఉండి తప్పుచేశాను. నువ్వు నన్ను ఇక్కడే నిలుపుకున్నా వెందుకు?"

"నిలుపుకున్నది నేను కాదు."

"మరెవరు?"

"మా నాన్న"

"అసలు సంగతి నువ్వు చెప్పేసి ఉన్నట్టయితే ఆయన నన్ను ఇక్కడ ఉంచుకునేవారేకాదు."

వెండిమబ్బు

"ఈ భూమిమీదే ఉండనిచ్చేవారుకాదు."

"పోనీ నువ్వు అన్నట్టుగానే......"

"ఇలా జరుగుతుందని తెలిసిఉంటే అప్పుడే చెప్పి పంపించేసేదాన్ని. నేను అంత ముందాలోచన చేయ లేదు."

"కాని ఇప్పుడు మాత్రం ఏమయింది ఇందిరా? న్యాయంగా ఏం జరగాలో అదే జరిగింది కదా."

"మీరేమీ తెలుసుకోలేరు మోహన్. జరగవలసిన అన్యాయమంతా ఎప్పుడో జరిగిపోయింది. నా హృదయంలోని భావాలన్నీ ఆరోజే కాలి బూడిదయిపోయినయి. ఇప్పు డక్కడ ఏమీలేదు. అంతా శూన్యం మోహన్. అంతా శూన్యం."

"నీ భావనలన్నీ కాలి బూడిదయిపోయాక నా భావనలు చిగురించ మొదలిడినాయి. నన్ను ఇక్కడ ఉంచి మీరంతా తప్పుచేశారు. ఇందిరా!"

"ఇక్కడ ఉండడానికీ, మీ భావనల చిగురించడానికీ ఏం సంబంధం?"

"నా హృదయం బంజరుభూమి. దాన్ని దున్ని, విత్తనాలు చల్లి, నీళ్ళుపోసి, బాగా పోషించి ఇప్పుడు.... ఇలా........"

"నేను మనఃపూర్వకంగా ఏమీ చెయ్యలేదు. కేవలం మీరు రోగి అన్న దృష్టితో, మీకు తొందరగా నయం కావాలన్న ఆశయంతోమాత్రమే శ్రద్ధవహించి మీ సేవ చేశాను. ఎప్పుడు మీకు నా అవశ్యకత ఉండదో ఆరోజు......."

"నాకు నయమవుతున్నకొలది నీ అవశ్యకత ఎక్కువవుతోంది ఇందిరా"—మోహను డన్నాడు.

"దానికి నేను బాధ్యురాల్నికాదు" అంటూ చెయ్యి విడిపించుకోవటానికి ప్రయత్నించింది ఇందిర.

"గుర్తుంచుకో ఇందిరా. ఒకడి జీవితాన్ని త్రొక్కివేశావన్న బాధ నిన్ను జీవితాంతం వ్యథపెడ్తూనే ఉంటుంది."

"హృదయంనిండా అల్లుకున్న ప్రేమలతికకు నిప్పుపెట్టి కాల్చివేసి, అంతా బూడిదయ్యాక ద్రాక్ష గుత్తి చిక్కలేదంటే?"

మోహను డామెచేతిని వదిలేశాడు.

ఇందిర తలుపుదగ్గర నిల్చుని వెనుకకు తిరిగి చూసింది. మోహనుడు శూన్యదృష్టితో ఎటో చూస్తూ పడుకున్నాడు.

అతడిని చూసి ఎంతో జాలివేసిం దామెకు.

ఇందిర మళ్ళీ వచ్చి మంచందగ్గర నిలబడి, మృదువుగా "ఇక నిద్రపొండి" అంది.

ఆమెమాటలు అతడి హృదయంలో మళ్ళీ ఆశను రేకెత్తించాయి.

అతడు కళ్ళు మూసుకుని నిద్రపోవడానికి ప్రయత్నించాడు.

ఆమెను వలపించుకోగలనన్న ఆత్మవిశ్వాసంతో హాయిగా నిద్రపోయాడు.

(సశేషం)

చిత్రభేదము

16-వ పేజీ తరువాయి

ననుకోండి. వెంటనే చస్తానంటారా—ఒక అర గంటకు చస్తానా—చెప్పండి సార్!....బహుశా కాళ్ళూ చేతులూ విరుగుతాయి కాబోలు. నిజంగా చస్తే, ఇవాళ సాయంత్రం పేపర్లో వార్త పడిపోతుంది; వెంటనే వేసేస్తారంటారా?..... మాట్లాడరేమండీ... మీ రట్లా ఆశ్చర్యపడకండి సార్—ఊరికే అంటు న్నాను—నే నెందుకు చస్తానూ! మీ పిక్చర్లో వేషం వెయ్యాలిగదా—మా ఊళ్ళో ఒక అబ్బాయండీ— పరీక్ష పోయిందని నదిలో పడ్డాడు—నదిలో ఆశ్ట్రే నీళ్ళు లేవు......"

"నాయనా—ఫలానా—నీకేదో పిచ్చెత్తినట్టుంది. నేను వెళ్ళివస్తాను" అని బయల్దేరాను.

"ఎక్కడికండీ—పార్కు బెంచీమీదకా?"

"కాదులే. అట్లా ఓసారి వెళ్ళి......." అని వచ్చేశాను. ఫలానామాత్రం అక్కడున్నాడు. నా కసలు లోపల మహా యాతనగావుంది. డైరక్షన్ ఛాన్సు వచ్చిందని పదిమందితోనూ చెప్పెయ్యాలని ఉబలాటగావుంది. తెలిసినవాళ్ళందరికీ చెప్పాలని, పాండీబజారు వచ్చాను. తెలిసిన ఒక పత్రిక మనిషి కనిపించాడు. నేనే విష్ చేశాను.

"ఏమండీ ఎట్లా ఉన్నారు?......డల్‌గా ఉంది మార్కెట్టు. పిక్చర్సు రిలీజు కావటంలేదు ఈమధ్య. అవి రిలీజుకాకపోతే మాకు ప్రకటనలు రావు. ప్రకటనలు వచ్చినా—ఏదో వచ్చిందని సంతృప్తిపడాలి తప్ప—డబ్బు రాదుగదా—ఆరు నెల్లు తిరగాలి—ఆరు నెల్లేమిటి—సంవత్సరమాయి అడుగుతున్నాను ఒక నిర్మాతగారిని—డబ్బివ్వడే! మళ్ళీ ఆయన చిత్రం బాగానేపోయింది. ఇంతకూ నా కివ్వాల్సిందెంతా—ఒక్క ఇన్సెర్షనే ఇచ్చాడు. దానికోసం లోకమంతా గొడ్డు పోయిందటున్నాడు" అంటూ మొదలెట్టాడు నేను నవ్వి ఊరుకున్నాను.

"కొందరు కొందరుంటారండీ మహానుభావులు. చెయ్యెత్తి దండంపెట్టాలి. మనం అడగకుండానే ప్రకటన ఇస్తారు—ప్రకటన వేసిన నాలుగోరోజు నాటికి చెక్కు పంపేస్తారు. వాళ్ళూ నిర్మాతలు—అంతేగాని, ఏమిటండీ ఇది— అసలే జర్నలిజమ్ కిట్టు బాటు కానిది. దాల్లో ఫిల్మ్‌జర్నలిజమ్......"

"ప్చ్" అన్నాను నేను, అతను ఏదనుకుంటే అదయ్యేట్టు.

"వస్తాను సార్—పేపరు అచ్చవుతోంది" అంటూ వెళ్ళబోయాడు.

"అన్నట్టు నే నో చిత్రం డైరక్టు చెయ్య బోతున్నానండీ" అన్నాను నేను.

"కంగ్రాచ్యులేషన్స్. వస్తాను" అని వెళ్ళి పోయాడు.

హారీ వీడి దుంపతెగా! అతనే ఏంచేస్తున్నా రని నన్ను అడిగితే, చెబుదామని సిద్ధంగా ఉన్నాను. పోనీ అడగలేదు. నేను చెప్పినాకూడా, ఆత్రుత కనబరచలేదే! సర్లే—ఆత్రుత నాదిగాని, అతని దెందు కవుతుంది? అనుకున్నాను. ఇంతలో ఒకతను కనిపించాడు. ఈ వార్త చెప్పాను.

"శుభవార్త విన్నానండి—ఇవాళ ఉదయం లేచి ఎవరిమొహం చూశానోగాని—రావాలిసార్—మీవంటి యంగ్‌మాన్స్ రావాలి. అప్పుడే ఇండస్ట్రీ బాగు పడుతుంది. మీకేంసార్—ఎక్కడున్నారే, డైరెక్షన్ ఛాన్సు పిలకపట్టుకుని లాగుతుంది! సరేకానీండి—మీరే చెయ్యాలి ఈ హెల్పు! మా ఊరినుంచి ఒక అబ్బాయి వచ్చాడండి. జీనియస్. అంటే పాడు తాడు బ్రహ్మాండంగా. ఏం పాటండీ అది! ఏం కంఠంఅండీ అది! మీరు వినాల్సిన గాత్రం! తప్ప కుండా మీరే ఎంకరేజ్ చెయ్యాలి—హిలేరియస్ సింగరు! కొంతమంది మ్యూజిక్ డైరక్టర్లు ఇస్తా మని ఓత్ తీసుకున్నారనుకోండి. ఏవియమ్‌వాళ్ళు రెండేళ్ళు లీజ్ కు తీసుకుంటాం రమ్మన్నారు అతన్ని. ఆలోచిస్తున్నా డనుకోండి. అయినా ఫస్టుఛాన్సు మీ రివ్వాలనీ, మొదటిసారిగా మీకింద పాడాలనీ నావిడువు. అన్నట్టు మీ మ్యూజిక్ డైరెక్ట రెవరండీ?"

"ఇంకా ఎవర్నీ అనుకోలేదు."

"మరీ మంచిది. మీరు కాస్త పార్కుదాకా రారాదూ, ఆపాట విందురుగాని. రండిసార్, కాఫీ కాస్త తీసుకుని పోదాం రండి. ఎంతసేపు— ఒక్క పాట విన్నారంటే చాలు—అన్నం అంతా పట్టుకు చూడనక్కర్లేదుగా—రండి, గీతాలో తాగుదామా, నారాయణకేఫ్‌లో తాగుదామా—ఎవరయినా మనకు ఒక్కటే లెండి. వీడు చుట్టమయినాడే—వాడు కా పోయినాడా" అని ఏవేవో వాగసాగాడు. ఇద్దరమూ కాఫీ హోటల్లో ప్రవేశించాము.

"మీరు కాస్త టిఫిను......"

"వద్దులెండి."

"సర్లేండి, నాకూ వద్దు" అని రెండు కాఫీ తెమ్మని చెప్పాడు. ఇద్దరం కాఫీ తాగాము. ఈలోపల బోలెడంత లెక్చరు ఇచ్చాడు. కాఫీ అసలు ఇండి యాది కాదనీ, అరేబియానుంచి ఎవడో కాఫీ విత్తనం తెచ్చాడనీ, రానురాను అది అందరికీ అలవాటై కూచుందనీ, కాని కాఫీ వంటికి మంచిదికాదనీ, ఐనా తాగక చస్తామా ఏమిటనీ—ఇట్లాగే! సర్వరు బిల్లు తెచ్చి అతనిదగ్గర పెట్టాడు. కాని, అతను దానివేపే చూడనట్టుగా, ఏవేవో మాట్లాడ సాగాడు. నాకు గుండెల్లో దిగులు బయల్దేరింది. కొంపతీసి, ఆ బిల్లు నే నివ్వాలని ఉద్దేశమా ఏమిటి! చచ్చాను. జేబులో కానీలేదు. మరి ఇంత ఘరానాగా, కాఫీ తాగుదాం రమ్మన్నా డెందుకని! ఐనా సంగతి తేల్చుకుందామని—" "లేదామా" అన్నాను.

"ఓయస్" అని లేచాడు, బిల్లు వదిలి. అతను చూస్తున్నట్టుగా నేనే బిల్లు తీశాను. కాని, ఆ సంగ తేమీ అతను పట్టించుకోకుండా, తన వాక్ప్రవా



"మరేం చెయ్యమన్నారండీ..! ఇటు చూస్తే నేమో మరి...!! రైలు ఛార్జీలు ఆకాశాన్నంటే...! అటు చూస్తే టక్కెట్టు కొనేందుకు శక్తిలేకపోయేను నాకు... అందుకని...!"

చిత్రభేదము

కాంతోనే కొట్టుకుపోతున్నాడు! ఏం చెయ్యాలో తోచలేదు నాకు. జేబులో తడుముకుంటూ,

"చిల్లర......" అన్నాను.

"ఏమిటి సార్ మీరు—చిల్లర కేం భాగ్యం సార్ హోటల్లో. కావలసినంత చిల్లరిస్తాడు.

అసలు, ఒక్కొక్క హోటల్లో ఏమిటంటే వుండీ—చిల్లరనే అసలు......"

"గుడ్ మార్నింగ్" అన్నాను ఒకాయన కనిపిస్తే.

"హలో" అన్నా డతను లేస్తూ.

"కాఫీ ఐపోయిందా ఏమిటి?" అన్నాను.

"జస్ట్. మీరు?"

"నాదీ ఇప్పుడే. చాలా రోజులకు కనిపించారు. ఈమధ్య బొత్తిగా......"

"రావటం లేదండీ, బిజీగావుంది"

అతను, తన బిల్లును తీసుకోబోతూఉండగా, నేనే తియ్యబోయాను.

"నో నో, నే యిస్తాలెండి" అన్నా డతను.

"పర్వాలేదండి—ఎవరిస్తే ఏమిటి?"

"అయితే సరే— నేనే ఇస్తాను" అని కౌంటరు దగ్గర కొచ్చేశాడు. నేను నా బిల్లు బల్లమీదపెట్టి, జేబులో చెయ్యి పెట్టాను.

"నోనో, నే యిస్తాలెండి— తియ్యకండి" అంటున్నాడతను.

"నన్నివ్వనీండి సార్"

ఇంతలోగా అతను రెండు బిల్లులూ చెల్లించేశాడు! అప్పటికిగాని నా గుండె కుదటబడలేదు! ముగ్గురం బయటకొచ్చాము. నా ట్రిక్కు పనిచేసినందుకు, నన్ను నేనే అభినందించుకున్నాను. లేకపోతే ఏమయ్యేదో నా పరిస్థితి!

"వస్తానండీ— ఐవిల్ మీట్ యూ" అని, బిల్లు చెల్లించి నా మానప్రాణాలను కాపాడిన ధీశాలి, టాక్సీ ఎక్కి వెళ్ళిపోయాడు! ఈ మనిషిని ఏమనను? నా దగ్గర డబ్బుల్లేవంటే చిన్నతనం! అందులోనే అప్పుడే చెప్పాను—పిక్చర్ డైరెక్ట్ చేస్తున్నానని! ఏదో సామెత చెప్పినట్టుయింది నావని!

"పదండి పార్కువేపు. వన్ మినిట్—అతని పాట, గంధర్వగాత్రం కదండీ......రండి. రిక్షాలో పోదామంటారా?" అన్నాడు.

"రిక్షా......!" అన్నాను నేను, వళ్ళుమండి.

"రిక్షా ఎందుకుసార్—నాలుగు అడుగులు. చాలామందికి అంతేసార్, టూ ఫుట్స్ వుంటే చాలు రిక్షా అంటారు. నేను చూడండి, పొద్దున్నలేచి పదేసి మైళ్ళు అట్లా....."

అతనేం మాట్లాడుతున్నాడో నేను వినటం లేదు. మధ్య మధ్య 'ఊఁ' అని మాత్రం అంటున్నాను. ఇంతలో పార్కు వచ్చింది.

"ఆ పాడే అతను ఈ పార్కులో ఉంటాడా?" అని అడిగాను.

"రండిసార్" అని నవ్వాడు. లోపలకువెళ్ళి ఒక బెంచీమీద కూచున్నాము.

"నేనే సార్, పాటకుడిని. సస్పెన్స్‌లో ముంచెత్తాను కదూ! ఊరికే అట్లా అన్నా. లేకపోతే నమ్మరని. ఎంచేతంటే నేను పాడతానని మీకు తెలీదు. చిన్నప్పుడు బాగా పాడేవాడిని. ఇక్కడి కొచ్చి, మళ్ళీ సాధకం మొదలెట్టాను. మా ఊళ్ళో అందరూ నన్ను ఘంటసాల అనే అంటారు. ఆ ప్రాంతాల ఎక్కడేం సందడి వచ్చినా మనదే హడావిడి! మన పాట లేనిదే ఒక సభ ఉండేదికాదు, మీటింగు ఉండేదికాదు......"

"సరే పాడండి" అన్నాను.

అతను, అరగంటసేపు గొంతు సవరించుకొని, సకిలించి, ఇకిలించి, కిందంతా ఉమ్మి—'ఆ—' అని, 'ఊఁ' అనీ పావుగంట లాగి, ఒకపాట ఎత్తుకుని పాడాడు. నా జన్మ తరించిందనుకున్నాను! ఈ పాండీబజారు ఎందుకొచ్చానా—వీడికంట ఎందుకు పడ్డానా—పైగా డైరక్టరునని ఎందుకు చెప్పానా అని ఆలోచించసాగాను. అతనిపాట ఏవిధంగాఉందో ఈపాటికి మీకు తెలిసిపోయే ఉంటుంది. అతను పాటాపి, నాలుగుసార్లు సకిలించి—"ఇవాళ కొద్దిగా దెబ్బతిన్నది సార్—వెధవ దా కాఫీ చేసివుంటుంది. తీరా తాగకపోతే మీరేం అనుకుంటారో అని తాగాను. ఎట్లావుంది సార్ పాట?"

"బావుంది"

"ఇంకా బావుంటుంది సార్. ఇవాళ ఏదో....... ఎందుకూ, రేపు వినిపిస్తాను చూడండి!"

"అఖర్లేదులెండి. పదండి—ఆఁ, నాకు పనుంది వస్తా" అని లేచాను.

"మీ షైర్‌ఫుల్ ఐడియా చెప్పండి సార్—మన టోన్ బావుండలేదూ?"

"బావుంది. నే కబురు చేస్తాలెండి—సమయం వస్తే" అని బయటకు పరుగెత్తసాగాను. అతనూ నా వెనకాలే రాసాగాడు.— "సార్, కొంతమంది మ్యూజిక్ డైరెక్టర్లు సార్—నాపాట విని హోరెత్తిపోయారు. నాకు ఛాన్సు ఇస్తే, నే నెక్కడ ముందు కొచ్చేసి—ఆతర్వాత మ్యూజిక్ డైరెక్టరినై పోయి, వాళ్ల ఛాన్సులు కొట్టేస్తానేమోననే భయంతో నన్ను రానివ్వటంలేదు సార్ చూడండి సార్ అన్యాయం......సార్.....మీరు మాత్రం ఎంకరేజు మీ! ఏమిటి సార్, అట్లా జోరుగా వెళ్ళిపోతున్నారు—సరే ఉంటాను సార్......"

ఆతర్వాత అతని మాటలు నాకు వినిపించలేదు. తొందరగా పరుగెత్తి పరుగెత్తి హోటలు చేరుకున్నాను. నేను నిర్మాతగారి రూములోకి వచ్చేసరికి నిర్మాతగారు బెడ్డింగు కడుతున్నాడు. ఫలానా తాడు అందిస్తున్నాడు. నన్ను చూచి—"దా,రా. బండికి టైములేదు. యేళకొచ్చినావు. ఊరెళ్తున్నాను. తారలదరలు చూసుకొచ్చాం. నేనేదో పది, పదిహేను యేలల్లో సినిమా అవుతా దనుకుంటే, ఆళ్ల రేట్లే బోలెడంత ఉన్నాయి. డబ్బు తీసుకురాలా. ఎళ్ళి డబ్బు తీసుకురావాల. ఇప్పు డెళ్లకపోతే, ఆనక ఆలీసమయిపోద్ది. అందుకే బయల్దేరతన్నాను. ఎల్లుండి ఈపాటికి ఇక్కడ ఉంటాను. ఈలోపల ఆయన కత సిద్ధం చేస్తాడు. జాగర్తగా చూడు డేరట్రూ—తేగాలు బాగా ఉండాలి. మరి నే ఎళ్లివస్తాను. ఇక్కడ గది కాలీ చేసేస్తున్నాను. ఓటలేం బాలేదు. పెద్ద ఓటలు తీసుకుంటాను. అన్నట్టు—నేను రాగానే నీకూ, కవికీ అడ్వాన్సులు ఇస్తాను. ఇప్పు డియ్యలేదని ఏమీ అనుకోమాక. ఎల్లొస్తాను మరి—సిన్నోడా ఎల్తాన్నా. నీకు మంచి ఏసం ఉంటాది లేరా—దిగులుపడమాక! ఎల్లొస్తాను" అని వెళ్లిపోయాడు నిర్మాత. నేనూ, ఫలానా బయట కొచ్చేశాము.

మళ్లీ నాకు దారి తెలియలేదు. ఎక్కడ ఉండాలి? ఏంచెయ్యాలి? రేపొక్కరోజు! ఫలానా, నేనూ పాండీ బజారుకు మరిరాకుండా, అటెటోపోయాం.

"ఇక్కడ చిన్న 'డిసాల్వ్' వేస్తున్నాను"......

(సశేషం)

మనమూ-మనదేహస్థితి

14-వ పేజీ తరువాయి

జీర్ణకోశానికి సంబంధించినంతవరకు జీర్ణకోశంలో ఏదో రకమయిన ఇరిటేషను, జీర్ణకోశంలో తీవ్రమయిన ఆటంకం (Obstruction) వాంతికి కారణాలు. ఈ రెండు పరిస్థితులలోనూ అవిలోమ తరంగచలనం ఏర్పడుతుంది. అవిలోమతరంగచలనం ఏర్పడ్డప్పుడు ఏ విధంగా వాంతి ఏర్పడేదీ చిత్రంలో చూపబడింది.

ముందు జీర్ణనాళంలో ఎక్కడో ఇరిటేషనో, ఆటంకమో ఏర్పడాలి. అందుకు ఫలితంగా జీర్ణనాళంలో వివిధ ప్రదేశములలో అవిలోమతరంగ చలనము ఆరంభమవుతుంది. ఇరిటేషనుగాని, ఆటంకముగాని ఏర్పడగానే ఆ వార్త మెదడులోవున్న వన్నరి భాగానికి చేరుతుంది. వెంటనే మెడుల్లా అబ్లాంగేటాలో వాంతికేంద్రము వెన్నుపాము ద్వారా సింపతెటిక్ గేంగ్లియానులకు సంకోచాదేశమును పంపుతుంది. వెంటనే అనేక ప్రదేశములలో అవిలోమతరంగచలనం ఆరంభమై ఊర్ధ్వముఖంగా వ్యాపించి వాంతి ఏర్పడుతుంది.

అవిలోమతరంగచలనమే వికారానికి కారణమని కొందరు శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

వాంతికేంద్రము ఉద్రిక్తము కాంగానే (1) దీర్ఘమయిన 'పూరకము' (Intalation) ఏర్పడుతుంది. (2) శ్వాసనాళము ముఖద్వారము (Glottis) మూసుకుంటుంది. (3) ఉదర కుడ్యములోవుండే కండరములు సంకోచిస్తవి. (4) డయాఫ్రమ్ వ్యాకోచిస్తుంది. (5) కార్డియల్‌స్ఫింక్టరుపూర్తిగాతెరుచుకుంటుంది.(6) అవిలోమ తరంగచలనం అధికమై, ఆటంకమో ఇరిటేషనో ఏర్పడిన జీర్ణకోశ భాగానికి పైనవున్న పదార్థములన్నీ వాంతిగా వెలికి వస్తవి.

వాంతి కేంద్రము ఉద్రిక్తం కాకుండా పైన వివరించిన కార్యకలాపం సాగదు. జీర్ణకోశంలో ఇరిటేషనూ, ఆటంకమూ లేకపోయినా వాంతికేంద్రము ఉద్రిక్తము అయితే వాంతి వస్తుంది. తల వెనుక బలమైన దెబ్బ తగిలినప్పుడు కొందరిలో వాంతి ఏర్పడడానికి ఇదే కారణము.

వాంతి కలగడానికి కారణములు పెద్దవారిలోనయినా, చిన్నవారిలో నయినా సామాన్యంగానే


ఉంటవి. కాని శైశవంలో వాంతి కొన్ని విశిష్ట రోగము లకు లక్షణంగా ఉంటుంది. చాలాకాలం వదల కుండాఉండే వాంతి ప్రాణహానికలిగించే రోగ లక్ష ణము. అందువల్ల శైశవంలో వాంతిఏర్పడే రోగము లను పేర్కొంటున్నాను.

(1) నైసర్గికము (కారణం లేకుండా పిల్లలు వాంతి చేసుకోవచ్చును.) (2) ఆహార లోపము. (3) జీర్ణనాళంలో ఆటంకం లేక ఇరిటేషను (ఎపెండి సైటిస్, డైవర్టిక్యులం, పెరిటోనైటిస్, పైలో రస్ లోస్టినోసిస్) (4) క్రిమిదోషములవల్ల ఏర్పడే జ్వరములు. (5) కోరింతదగ్గు, (6) వైరసులవల్ల ఏర్పడే వ్యాధులు (మశూచికం ఇన్‌ఫ్లుయెంజా మొద లయినవి.) (7) మెదడుకు ఒత్తిడి కలిగించే కణు తులు. అధికంగా నీరు చేరి, తల పెద్దది కావడం, రక్తస్రావంవల్ల నెత్తురు గడ్డకట్టడం, తల నంజు, మెనింజైటిస్ మొదలయినవి, (8) భరించలేని కద లిక, (ప్రయాణం, ఊయల ఊగడం, ఆడిస్తున్నా మని పిల్లల్ని ఎగురవేయడం, త్రిప్పడం, తలక్రిం దుగా పట్టుకోడం—ఇటువంటివి జరిగినప్పుడు వాంతి ఏర్పడుతుంది. (9) విషమయమయిన ఆహారం (Food Poisoning). (10) అత్యామ్ల స్థితి(Acidosis)మానసిక,వైపరీత్యములు(భయం, జుగుప్స మొదలయిన అనుభూతులు), (11) వ్యాధిగ్రమము,అందుకువాడే కొన్ని ఔషధములు,(12) వైకట్యము (Allergy) (13) భేది అధికమై ఏర్పడే నిర్జలస్థితి (Dehydration) (14) జీర్ణనాళంలో ఏర్పడే దుస్సంకోచము (Spasm)

హఠాత్తుగా ఏర్పడిన వాంతి, జీర్ణకోశంలో వున్న హానికరపదార్థములను వెలికిపంపే రక్షక క్రియ కావచ్చును. కాని దీర్ఘమయిన వాంతి ప్రమాద కరములయిన వ్యాధుల ముఖ్య లక్షణములలో ఒకటి. దానిని ఎంతమాత్రమూ నిర్లక్ష్యం చేయకూడదు.

అవిలోమతరంగము ఆరంభించిన ప్రదేశ మునుబట్టీ, రోగస్వభావమునుబట్టీ వాంతి చేసు కున్న వస్తువు రంగూ, రుచీ, స్వభావమూ మారుతూ ఉంటవి.

ఈసొఫెగస్ చివరభాగంలో ఒక వెయినుల వల ఉన్నది—అది చిట్లి ఎర్రని నెత్తురు విపరీతంగా వాంతి అవుతుంది. ఊపిరితిత్తులలో క్షయ, కేన్సరు వంటి వ్యాధులవల్ల రక్తనాళములు చిట్లి, రక్తస్రావం ఏర్పడి, అది నోటిద్వారా బయటికి రావచ్చును. కాని, అది వాంతికాదు. కడుపులోనో, డుహోడినంలోనో అల్సరువల్ల రక్తనాళములు చిట్లి రక్తస్రావమై నప్పుడు ఆ రక్తం జీర్ణరసముల ప్రభావంవల్ల కాఫీపొడరు రంగుగల వస్తువుగా మారిపోతుంది. కడుపులో కేన్సరున్నా ఇంతే జరుగుతుంది. కాఫీ రంగుగల వస్తువు వాంతి అతి ముఖ్యమయినదీ ఎంత మాత్రమూ నిర్లక్ష్యం చేయరానిదీ అయిన లక్ష ణము. కడుపులో పుండువల్ల మరీ పెద్ద రక్తనాళము చిట్లినప్పుడు రక్తం కాఫీరంగులో వుండవలెననే



అవిలోమతరంగ చలనము ఆరంభించిన పేగుభాగములు

నియామకంలేదు. అది ఎర్రగానే ఉండవచ్చును. లివరు ప్రకోపించి పసరు కడుపులోకి వచ్చినప్పుడు వికారం ఏర్పడి, ఆ పసరు బైటికి రావచ్చును. దీర్ఘ మయిన జఠరాశయపు ఇన్‌ఫ్లమేషన్‌లో తీగకట్టే మ్యూకస్ మాత్రమే వాంతి కావచ్చును. అల్సరు అంత కంతకు లోతై జఠరాశయం చిల్లిపడి ఉదర కుహరం లోకి పోయి, ఉదరమును కమ్మివుండే పెరిటోనియం (Peritoneum) అనే పొర ఇన్‌ఫ్లేం అవు తుంది. ఆ స్థితిని పెరిటోనైటిస్(Peritonitis) అంటారు. అప్పుడు ఉదరం రాయిలాగా అయి, శ్వాసంతో కదలక వాంతి ఏర్పడుతుంది.

వాంతికి కారణములు అనేకములు. హఠాత్తుగా ఏర్పడిన వాంతి సాధారణంగా రక్షకమై ఉంటుంది. అది చికిత్స లేకుండానే ఆగిపోతుంది. కాని రోజుల వారిగాఉండే వాంతి అనేక రోగములకు సాధారణ లక్షణం. ఆ రోగమును నివారించకుండా ఆ వాంతి నిలపడం సాధ్యంకాదు. వెంటనే నిపుణులయిన వైద్యులచేత చికిత్స చేయించుకోవాలి.

వాంతి ఏర్పడ్డప్పుడు ఆహారం నిలిపివేయాలి. మంచునీళ్ళుగాని, చిన్నచిన్న మంచుముక్కలుగాని నెమ్మదిగా మింగుతూవుంటే వాంతి నిలచిపోవచ్చును. వాంతికేంద్రమును శాంతింపజేసె ఔషధములు చాలా ఉన్నవి. లార్గాక్టిల్ (Largactil) అవోమిన్ Aomine) సిక్విల్ (Sequil) విటమిన్ బి—6. బింపేటిన్ అనే ఔషధములు చాలాఉపయోగకరములు. ఇవన్నీ కంపెనీ మందులు. ఇవి డాక్టరు సంతకం లేకుండా దొరకవు. ఒక్కొక్కప్పుడు ఇవి హృద యాన్ని నీరసపరచి రక్తపుపోటును తగ్గించవచ్చును కూడా. అనుభవంలేనివారు వీటిని వాడరాదు. వయ స్సునూ, రోగిపూర్వానుభవమునూ, బరువునూ, ఔషధ స్వభావమునూ దృష్టిలో ఉంచుకుని అనుభవం, ఔషధ శాస్త్ర పరిజ్ఞానం ఉన్నవారే వాటిని వాడాలి.

★

విశాల నేత్రాలు

౨ వ పేజీ తరువాయి

స్వామి కొక స్వర్ణ కిరీటం సమర్పించాడు. దానితో అతని అప్రతిష్ఠ చాలావరకు తొలగిపోయింది. ఆపైన ఆ దేవాలయాని కత డొక్కడే తగిన ధర్మకర్త అని ఆ పట్టణంలో గల పెద్ద లందరు ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఆ ధర్మనిర్వహణ సందర్భంలోనే ఒకనా డతని కన్ను స్వామి సమక్షంలో గజ్జెకట్టిన మాణిక్యవల్లి మీద పడింది. ఆనాటినుండి వారి అనుబంధం క్రమక్రమంగా దృఢపడింది. మాణిక్యవల్లి గాఢానురాగానికి తిరుమలరెడ్డి అపార ధనరాశి ఒక్కటే ప్రధాన కారణమని వృద్ధులు కొందరు ఏకగ్రీవంగా నిశ్చయించారు. కాని ఆమెకు తనమీద వల్లమాలిన మమకారమే పెరుకొన్నదని రెడ్డి నిశ్చయించుకొన్నాడు. అందువల్లనే ఇటీవల తాను కంటుపడగానే హేమసుందరి యెడల అమాయతో అట్టుడికి పట్టుడికిపోతున్నదని అనుకొన్నాడు.

తిరుమలరెడ్డి భవంతి గుమ్మంలో అడుగు పెట్టగానే శృంగారమంజరి ఎంతో ఆప్యాయంగా ఎదురుగా పోయి, లోపలి కాహ్వానించి, గౌరవించి గతరాత్రి జరిగిన వ్యవహారం సంగ్రహంగా తెలియజేసింది. అత డది తలవరి ముఖతః అంతకుపూర్వమే ఆకళించుకొన్నాడు. ఆ వచ్చినవాడు దొంగ అయి ఉండదని శృంగారమంజరి కన్నుగప్పి మాణిక్యవల్లి కోసమో, హేమసుందరి కోసమో వా డావిధంగా లోపలికి రావడానికి ప్రయత్నించి ఉండవచ్చునని అనుమానించాడు. కాని ప్రత్యేకంగా ఎవరికోసం వచ్చినది, ఎంతసేపాలోచించినా అతని కంతు చిక్కలేదు.

తిరుమలరెడ్డి కొంచెం పొడగరి. బలిష్ఠుడు నేరేడుపండువంటి నల్లని దేహచ్ఛాయ. వర్తుల నేత్రాలతో, కొంచెం కొనదేరిన నాసికతో, అతనిది చక్కని కనుముక్కు తీరున్న ముఖమని చూచిన వారి కెవరికయినా స్ఫురించి తీరుతుంది.

శృంగారమంజరితో మరికొంతసేపు మాట్లాడిన తరువాత ఆ దొంగ సంగతి ఆరాతీయడం అంత కష్టం కాదని రెడ్డి గట్టిగా భరవసా ఇచ్చాడు. అది ఒక పెద్ద పనే కాదు పొమ్మన్నాడు. అంతేనే గాని తన లోలోపలి అనుమానం మాత్రం పైకి పొక్కనీయలేదు.

తిరుమలరెడ్డి నెమ్మది నెమ్మదిగా అడుగులు వేసుకుంటూ మాణిక్యవల్లి పడకగదిలో ప్రవేశించాడు. నిశ్చల దీపకాంతిలో, ముప్పేట ముత్యాల హారాల తళతళలో, కర్ణాభరణాల మెరుపులలో గజ్జెల వడ్డాణం బిగింపులో ఆ నా డామె అపూర్వ సౌందర్యం రెడ్డి కెంతో తన్మయత కలిగించింది. చిరునవ్వులు చిందిస్తూ సమీపించి గాఢంగా కౌగిలించుకోవా లనుకున్నాడు. కాని మాణిక్యవల్లి అది కనిపెట్టి తటాలున తప్పించుకొని కొంచెం దూరంగా నిలిచి వినబడీ వినబడనట్టు రుసరుసలాడింది:

'ఈవేళ ఎందుచేతనో ప్రత్యేకంగా నామీద **అనుగ్రహం కలిగినట్టుందే !'**

విశాల నేత్రాలు

'నమ్మ, నమ్మకపో! ఆ దొంగ సంగతి విన్న ప్పటినించి నిజంగా నాకు మతిపోయిన ట్లయింది! పోనీలే! ఇంతకీ పోయిందేమీ లేదుగదా! అదే పదివేలు!'

'పోనీలెండి! ఈ విధంగానయినా నా మీద కొంచెం దయ కలిగింది!' మాణిక్యవల్లి మూతి బిగించుకుని పాన్పుమీద చదికిలబడింది.

రెడ్డి ఇంకా ఆమె సౌందర్యం తదేకదృష్టితో పరిశీలిస్తూనే ఉన్నాడు. కొంచెం కోలదనము, గుండ్రని నేత్రాలు, చామనచాయ ఆ ముఖానికి పెట్టని అలంకారాలయినాయని అనుకొన్నాడు. 'ఎన్నాళ్లు చూసినా మాణిక్యవల్లి సరికొత్తగానే కనిపిస్తున్నదే!' అనుకొన్నాడు. క్షణకాలం ఆమెనలాగే చూసి బొమముడి విరిచి—

'మాణిక్యవల్లీ! అయితే ఆ దొంగ ఎందుకు వచ్చాడంటావు?' అన్నాడు.

'ఏమో! నాకేం తెలుసు! దొంగల మనస్సుల్లో ఎలాంటి ఆలోచనలు పుట్టుకువస్తాయో మీ వారి కెలాగ తెలుస్తాయి!'

ఆ ప్రత్యుత్తరంవల్ల రెడ్డి కేమాత్రము సంతృప్తి కలుగలేదు! పైగా అది గట్టిగా గుండెలో పొడుచుకొంది. అయినా నిగ్రహించుకొన్నాడు. కొంచెం దగ్గరిగా జరిగి రెండు భుజాలమీద చేతులు వేసి తీవ్రంగా ఆమె వైఖరి పరిశీలించి 'నీకు తెలుసును!' అన్నాడు.

మాణిక్యవల్లి ఖచ్చితంగా—

'నాకు తెలియదు! తెలియదు గాక తెలియదు! అన్యాయంగా నామీద నింద వెయ్యడానికేనా తమ రిక్కడికి దయచేసింది?' అని గట్టిగా నిలవరించింది.

అయినా రెడ్డి చలించలేదు. అదే ధోరణిలో మళ్ళీ గద్దించాడు.

'ఏంటలేదన్నా నాకీ మాత్రం తెలియదనుకొన్నావా? ఇంతకీ పోయిందేమీ లేదు. కనక వాడు నీకోసమే వచ్చాడు! అవునా? కాదా? నిజంచెప్పు!'

ఆమె ఆ ప్రశ్న విని విభ్రల శిలాప్రతిమలా నిర్ఘాంతపడింది. రెండు మూడు క్షణాలదాకా మరి ఆమె నోట మాటే వెలువడలేదు! 'ఆహా! ఈ మగవారెంతటి విచిత్రమయిన మనుషులు! ఈ మధ్యన ఈయన నేనంటే అంటీ అంటనట్టు తప్పించుకుని తిరుగుతున్నారు! ఆ దొంగ ఎవడో భవంతి కిటికీ మీద అడుగు పెట్టగానే నామీద వల్లమాలిన మమకారంతో తలమునక లవుతున్నారు! ఇప్పుడిక కాదంటే మాత్రం నమ్ముతారు కనకనా! అసలిలాంటి మనుషులికి పట్టే అసూయ, ఈర్ష్య తప్ప ఆత్మీయత అంటే ఏమో తెలిస్తేనా! అయ్యో రాత!' అని రవంతసేపు పరిపరివిధాల పరితపించింది. అంతలోనే లోలోపల రాజుకొంటున్న అక్కసంతా ఒక్క గుక్కలో వెళ్ళ గక్కింది.

'అవును! నా కోసమే వచ్చాడు! నిజమే! మీ కిప్పుడు బాగా సంతృప్తి కలిగిందా?'

'అలాగా ! అయితే పేరు చెప్పు ! ఈ సాయంత్రంలోగానే వాడి రక్తం కళ్లజూస్తాను !' రెడ్డి అట్టుడికిన ట్టుడికిపోయాడు.

'అయితే ముందుగా నన్నే ఈ బాకుతో పొడిచి చంపండి ! ఇంతకి నేనేగదా అంతటి ఘోర పాపాని కొడిగట్టినదాన్ని !'

మాణిక్యవల్లి మరుక్షణంలోనే ఆ పక్కనే ఉన్న దంతం పెట్టెలో దాచిన కైజా రతని కందీయబోయింది. కాని అదే క్షణంలో తిరుమలరెడ్డి ఆ సుందరిని తన గాఢాశ్లేషంతో గట్టిగా పొదివి పట్టుకున్నాడు.

'ఊరికే వేళాకోళాని కన్నాను. ఇంతమాత్రానికే ఇంతగా ఆగ్రహించాలా !'

మాణిక్యవల్లి తటాలున అతని బిగి కౌగిలింతలో నించి తప్పించుకొన్నది. రెడ్డి మళ్లీ తన తప్పిదం మన్నించవలసినదని బ్రతిమాలుకొన్నాడు. అయినా ఆమె శాంతించలేదు. రుసరుసలాడుతూ నిలవరించింది:

'చాలు చాల్లెండి ! మీ వేళాకోళాలు ! ఇంతకీ మీ కీమాట ఎవరు చెప్పారు ?'

'ఎవరు చెప్పలేదు ! ఊరికే పరిహాసాని కన్నాను అంతే !'

'అయితే మరి నన్నింత నిర్బంధించి అడగవలసినంత అవసరం ఏమి వచ్చింది.?''

'మన తలవరి లేడూ ! అతగాడు తనకీ సాయం చేసిపెట్టవలసిందని బ్రతిమాలుకొన్నాడు. కనకనే వి న్నిన్నివిధాల నిర్బంధించాను.'

'నిజమేనా ? నన్ను చంపుగుని తిన్నట్టేనా ?'

'నిజమే మాణిక్యవల్లి ! లేకపోతే నాకెందుకీ లేనిపోని రొష్టు !' గోడ పెట్టినట్టొక అబద్ధం కల్పించాడు రెడ్డి. అయినా మాణిక్యవల్లి కంతగా నమ్మకం కలగలేదు.

'ఆ గోపాలస్వామి తోడేనా ?' చూపుడువేలెత్తి అల్లంత దూరంలో కానవస్తున్న ఆ దేవాలయ గోపురం చూపించింది. సరిగా ఆమె చెప్పినట్టే ఒట్టు పెట్టుకున్నాడు రెడ్డి.

"అయితే వా డెవడో ! ఎందుకు వచ్చాడో రెండు మూడు రోజులలోనే కనిపెట్టి చెబుతాను. సరిగదా ! ......మరి నాకేమి బహుమతీ ఇస్తారు ?'

'నువ్వేది కోరుకున్నా సరే !'

'అబ్బా ! ఏమి ఔదార్యం ! అయినా ఎందుకు మీకింత తహతహ !'


'సరిసరి ! మళ్లీ మొదటికి వచ్చావా ? ఈ తాపత్రయం అంతా తలవరి కోసమే అని చెప్పానుగా ! అతగాడు నా ప్రాణ స్నేహితుడు. ఇదే కనక కనిపెట్టకపోతే దండనాయకునివల్ల మాట వస్తుందని భయపడుతున్నాడు.'

'అన్నమాట తప్పకూడదు మరి !'

'అంతగా నా మాటమీద నమ్మకం కుదరకపోతే, ఇదిగో, ఈ ముద్దుటుంగరం తీసుకో !'

'అక్కరలేదులెండి !'

మాణిక్యవల్లి దూరదూరంగా జరిగి బాగా బెట్టుసరి చేసింది. కాని తిరుమలరెడ్డి తిరిగి ఆ జవ్వనిని తన బిగి కౌగలింతతో అదిమి పట్టుకుని అనామికాంగుళి కా రత్నాలు పొదిగిన అంగుళీయకం చక్కగా అలంకరించి ఆ వేలికణువు ముద్దుపెట్టుకొన్నాడు.



త్వరలో!
పద్మశ్రీ వారి
సిరిసంపదలు
నిర్మాత... వి. వెంకటేశ్వర్లు. B.A + దర్శకుడు... పి. పుల్లయ్య. B.A
TARAKA

విశాల నేత్రాలు

4

మాణిక్యవల్లి, హేమసుందరి శృంగారమంజరి కన్న కుమార్తెలుకారు. వా రిద్దరిని ఆమె చాలా చిన్న తనం నించి పెంచి పెద్దవారిని చేసింది. కాంచీ రాజ్యంలో అంతట ప్రసిద్ధికెక్కిన నృత్యాచార్యుల వద్ద ఆ జవ్వను లిద్దరు భరత నృత్యపద్ధతి కూలంకషంగా అభ్యసించారు. వీణావేణు మృదంగాలలో, గాత్రసంగీతంలో చక్కని నైపుణి గణించు కొన్నారు. పాండిత్యంలో నృత్య చాకచక్యంలో మాణిక్యవల్లిదే పైచేయి. కాని హేమసుందరి అందంలో అక్కకన్న మిక్కిలి మిన్న.

ఆ అక్కచెల్లెళ్లిద్దరికి తమ తల్లిదండ్రుల పేరుల యినా తెలియవు. శృంగారమంజరి తమ కన్నతల్లి కాదని చాలాకాలం క్రితమే వారికి తెలిసింది. దిక్కు, మొక్కులేని పసిపాపల విద్దరిని చిన్నతనం నించి పెంచి పెద్దవారిని చేశానని ఆ వేశ్యమాత ఒక నాడు పిచ్చాపాటి మాటల సందర్భంలో తిరుమల రెడ్డితో చెప్పింది. అంతకన్న వివరాలేవి వారికి తెలియలేదు. అవి తెలుసుకుని తీరాలన్న గట్టి పట్టుదల కూడా వారి కెన్నడు కలగలేదు.

ఇద్దరికి చిన్ననాటినించి ఒండొరుల యెడల కొంత అన్యోన్యత ఏర్పడింది. ఉభయులు ఒక రొకరి కెదురుగా కూర్చుని వీణావేణు మృదంగ సాధనలు కొనసాగించారు. గోపాలస్వామి దేవా లయంలో గజ్జెకట్టి నృత్యం చేశారు. ఒకే కంచంలో తిని, ఒకే మంచంమీద పడుకుని అల్లారు ముద్దుగా పెరిగి పెద్దవా రయినారు.

అయితే, ఇటీవల అక్క మనస్సులో చెల్లెలియెడల కొంత వైమనస్యం మొలకెత్తింది. ఆమెమీద తిరుమలరెడ్డి కన్ను పడిందని మాణిక్య వల్లి కనిపెట్టడాని కెంతో కాలం పట్టలేదు. అప్పటినించి ఆమె మనస్సులో ఎడతెగని గుంజాటన బయలుదేరింది. మాణిక్యవల్లి ఎంతటి అపురూపమయిన చీర కావాలన్నా, నగ కావాలన్నా, వీణ కావాలన్నా ఇన్నాళ్లనించి అడిగిన వెంటనే అది ఆమె ఒడిలో పడింది. ఎన్నడు ఏవిధమయిన లోటు కనబడలేదు. అంతేకాదు. మాణిక్యవల్లి కెన్నడు ఇంకొక సరసుని వైపు కన్నెత్తి చూడవలసినంత అవసరమే కలగలేదు. వయస్సులో కొంచెం పెద్ద అయినా తిరుమలరెడ్డి ఆమె నెంతో అప్యాయంగా కళ్ల కద్దుకొంటున్నాడు. వా రిద్దరి మధ్యఅనుబంధం ప్రారంభమయిన తరవాత, ఇంచుమించుగా రెండుమూడేళ్ల కాలం చీకు చింత లేకుండా ఏవిధమయిన పొరపొచ్చెము లేకుండా ఎంతో హాయిగా గడిచిపోయింది.

కాని ఇప్పుడా సుఖాని కొక పెద్ద అడ్డంకి ఏర్పడబోతున్నదని మాణిక్యవల్లి బాగా భయపడింది. మూడు పదుల వయస్సు ముమ్మరం దాటి క్రమక్రమంగా ఆమె నాలుగోపడిలో ప్రవేశించబోతున్నది. ఆనాటి కానాటికి శృంగారమంజరి వృద్ధురా లవుతున్నది. ఆమె హరీమన్న తరవాత తన గతి ఏంకావాలి ? తిరుమలరెడ్డి యెడల ఆమె కెన్నడు వల్లమాలిన మమకారం కలగలేదు. అటువంటి మమకారంగాడే ఆమె ఎరగదు. కాని అతనిమీద తన కేర్పడినది ప్రగాఢమయిన అనురాగమే అని భ్రమపడింది. అటువంటి పరిస్థితిలో రెడ్డి మనస్సు హేమసుందరిమీద మొగ్గుతున్నదనీ, మరి అంతకన్న దురన్యాయ్యం లేదనీ మధనపడింది. తన యావచ్ఛక్తి వినియోగించి ఆ ధోరణి అరికట్టాలని సంకల్పించింది. శాయశక్తులా ప్రయత్నించింది. కాని ప్రయోజనం కలగలేదు. ఎన్నెన్ని విధాల తల బద్దలు కొట్టుకున్నా ఆనాటివరకు కనుచూపుమేరలో వేరే దారి ఏదీ కనబడలేదు. కాని ఇప్పు డామె కొక్కెదట ఏదో ఒక కొత్త బాట స్పష్టస్పష్టంగా గోచరించింది.

అప్పటికి జాము పొద్దెక్కింది. శృంగారమంజరి భవంతి చూరులలో వేలాడగట్టిన వరి వెన్నుల గుత్తులమీద వాలుతున్న రామచిలకల కోలాహలంలో పిచ్చుక లటు ఇటు బెదిరి పారిపోతున్నాయి. నీరెండలో మామిడిపూల గుత్తులమీద వాలుతున్న తేనెటీగల సన్నని సవ్వడి గాలిలో తేలి ఆ పరిసరంలో మంద్ర మంద్రంగా మారుమోగుతున్నది. అల్లంతదూరంలో గోపాలస్వామి దేవాలయం గుడి గంటల ఘోషలో రాజవీధిలో రెండెడ్ల బళ్ల మువ్వలమోత క్రమక్రమంగా అణగిపోతున్నది. పండు మొగలిరేకువంటి జరీచీర ధరించిన హేమసుందరి బంగారుపూతతో నీరెండలో తళతళ లాడుతున్న పంజరంలో రామచిలుక కొక కలకండగుళిక అందిస్తున్నది. ఆమె సువర్ణ కర కంకణాలు, కర్ణాభరణాలు, ఆ లేత ఎండలో తళతళ లాడుతున్నాయి. హేమసుందరి రామచిలుక కేవో కొత్త మాటలు నేర్పాలని ప్రయత్నిస్తున్నది. కాని అది 'అక్కా ! అక్కా !' అని తన కలవాటయిన మాటే రెట్టిస్తున్నది.

అదే క్షణంలో మాణిక్యవల్లి అకస్మాత్తుగా అక్కడికి వచ్చి చెల్లెలి చేతిలో కలకండ ముక్క అందుకొని నోటిలో వేసుకొన్నది. నిలువునా నిర్ఘాంతపడిన హేమసుందరి చెయ్యి దొరకబుచ్చుకుని 'నీతో ఒక రహస్యం మాట్లాడాలి. త్వరగా లోపలికి రా !' అని బలవంత పెట్టింది. కాని హేమసుందరి అక్కడినించి కదలలేదు. తిరిగి ఇంకొక పుల కండంముక్క చిలక నోటి కందిస్తూ కనుచూపు మేరలో గోచరిస్తున్న గోపాలస్వామి దేవాలయ గోపురం చిట్టచివరిఅంతస్తుకేసి చూసింది. ఆపైన దానిలో నిలుచున్న ఒక పురుషాకృతి హఠాత్తుగా అదృశ్యమయింది! మాణిక్యవల్లి కనురెప్పపాటు కాలంలో ఆ సంగతి కనిపెట్టినా తన కేమి తెలియనట్టు నటించింది. హేమసుందరిని తిరిగి లోపలికి రమ్మనిబలవంతపెట్టింది.

ఆమె నిలువునా దిగాలుపడి ఉసూరుమని ఒక వేడి నిట్టూర్పు విడిచిపెట్టి గదిలోకి వెళ్లి పందిరి పట్టెమంచం పట్టు పరుపుమీద చదికిలబడి కొంచెం విసుగుదలతో 'ఏమిటా రహస్యం' అని బొమముడి విరిచింది. పరిచారకు లెవరయినా ఆ పరిసరంలో మసులుతున్నారేమోనని నలువైపుల జాగ్రత్తగా పరకాయించి మాణిక్యవల్లి నెమ్మదిగా చెల్లెలి చెవిలో ఊదింది:

'హేమా ! నేనొక మాట అడుగుతాను గాని, దాచకుండా ఉన్నది ఉన్నట్టు చెబుతావా ?'

ఈ రేయి

జె. నారాయణమూర్తి

నిండైన యీ రేయి
ఇలను పండించింది
బ్రతుకులో వెలుగంత
బయటికొచ్చింది

తెలిమబ్బు తెరలన్ని
తొలగించి తారకలు
నింగి రంగస్థలము
నిండిపోయాయి.

చలివెలుగు రాకకై
కలవరించిన కలువ
కనులలో వలపంత
క్రుమ్మరించింది.

వనులలో కోయిల
మనసు మురిసేలాగ
మధురగీతిక నొకటి
మచ్చు చూపించింది.

మల్లెపూ బాలికలు
మనసుదాచిన మరుల
విరులలో మానవులు
విహరించినారు.

తెలికిరణ జాలములు
కలిగించు కాంతిలో
వెలిగింది ఆలోయ
నిండు నాకొండ.

మానవుల హృదయాల
మమతలే వెలుగులై
బ్రతుకులే పూవులై
పరిమళించాయి.

విశాలనేత్రాలు

'నాకంత నీ దగ్గిర దాచవలసిన రహస్యాలేవి ఉన్నాయి ?'

హేమ ఎంతో ఆశ్చర్యపడి అడిగింది.

'అయితే అడగమన్నావా ?'

'అడుగు ! దానికేం !'

'నిన్న ఉదయం తలవరి మన భవంతికి వచ్చినప్పుడు నీకోసం నే నిక్కడికి వచ్చాను. జ్ఞాపకం ఉందా ?

'అవును. అయితే ఏం ?'

'ఆ సమయంలో చెక్కిలిమీద అద్దుకున్న నల్లని గుర్తేదో చీర చెరగుతో చెరిపివేసుకుంటున్నావు ! అవునా ?'

హేమసుందరి ఆ ప్రశ్న విని లోలోపల ఉలిక్కిపడింది. కాని పైపైకది రవంతయినా వెల్లడి కానీయక తిరిగి నిశ్చల దృష్టితో సమాధానం చెప్పింది:

'అవును ! దానికేం ! అది ఇప్పుడింతగా నిలవరించి అడగవలిసినంత పుట్టి మునక ఏమివచ్చింది?

'అంత పుట్టిమునక ఏమీలేదు గాని, అద్దం లాంటి నీ బుగ్గమీద నల్లని నేరేడుపండు లాంటి ఆ గుర్తు ఎలాగ వచ్చిందా అని నా కనుమానం కలిగింది. నిన్ననే అడుగుదా మనుకున్నాను గాని అవకాశం దొరకలేదు.'

'సరేలే దానికేం గాని, ఆ గొడవతో నన్నెందుకిలాగ వేధిస్తున్నావు ?'

'కారణం తరవాత చెబుతానుగాని, ముందు నే నడిగినదానికి తిన్నగా సమాధానం చెప్పు !'

హేమసుందరి ఆ సూటిప్రశ్న విని క్షణకాలం లీలగా నవ్వింది. అంతలోనే ఆ నవ్వు రవంత నిగ్రహించుకొని హేలగా సమాధానం చెప్పింది :

'అయ్యో ! వెర్రిదానా ! ఎందుకే నీ కింతటి అపోహ ! ఆవేళ రాత్రి కావలివాళ్ళ గావుకేకలు విని బిక్కచచ్చి దుప్పటీ ముసుగుతన్ని పడుకుని భళ్ళుమని తెల్లవారేదాకా వెక్కివెక్కి ఏడ్చాను. కాటుక కన్నీరు జారి రెండు చెక్కిళ్ళమీద నల్ల నల్లని చారిక లేర్పడ్డాయి. నువ్వు నా దగ్గిరికి వచ్చేసరికి పైటకొంగుతో అవి తుడుచుకుంటున్నాను అంతే!'

హేమసుందరి ఒక పెద్ద అడ్డుగోడలాంటి అబద్ధం వెనకాల దాక్కోవాలని ప్రయత్నిస్తున్నదని మాణిక్యవల్లి క్షణంలో కనిపెట్టివేసింది. మరి బుజ్జగింపులవల్ల ప్రయోజనం లేదని గ్రహించి గుక్కతిప్పుకోకుండా పెద్ద బెదిరింపుతో భయపెట్టింది:

'హేమా ! ఎన్ని విధాల బ్రతిమాలుకున్నా నీకు నామీద నమ్మకం కలగలేదు! కాని నీమీద ముమ్ముందొక పెద్ద బెడద విరుచుకు పడబోతున్నదిసుమా! తలవరి, తిరుమలరెడ్డి కలిసి ఆ దొంగ అంతేమో కనుక్కుని తీరాలని గట్టిగా ప్రయత్నిస్తున్నారు. అది ఈవేళ కాకపోతే రేపయినా తప్పకుండా బయటపడి తీరుతుంది. మరి చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకుంటే ప్రయోజనంలేదు. ఇద్దరు ముగ్గురు కావలివాళ్ల కంత గట్టి గాయాలు తగిలిన తరువాత అది అంతటితో ఆగదు ! కాని

ఖమ్మందుగా ఉన్నమాట కొంచెం నా చెవిని వేశావా
ఎవ మర్యాదతోబాటు కుటుంబ మర్యాద కూడా
క్కుతుంది. తిరుమలరెడ్డి అన్యాయంగా నామీద
నుమాన పడుతున్నారు. తెలిసి కూడా నువ్వు
వింద నామీద తోసివేసి నంగనాచిలా మాట్లాడ
కారుకున్నావు! ఇది ఏమీ బాగాలేదు.'

'బాగుందమ్మా! బాగుంది! మహ చక్కగా
ంది! కాటుక కన్నీటి చారికలు తుడుచుకుంటు
న్నాను మొర్రో అంటే నమ్మకపోతే నేనేమి
సేది?'

హేమసుందరి వెటకారంగా మూతి, ముక్కు
టు ఇటు తిప్పింది. ఆ ప్రశ్నతో మాణిక్యవల్లి
కోపం బాగా రెచ్చిపోయింది. హేమసుందరికి తన
యెడల గడ్డిపరకంత గౌరవంగాని, నమ్మకంగాని
లేవని నిశ్చయించుకొన్నది. అందుచేత ఈ సారి
మరింత తీవ్ర స్వరంతో హెచ్చరించింది.

'ఇంకా నిజం చెప్పదలుచుకోలేదు కాదూ? చిలక
నోటికి వులకండం అందిస్తూ ఆ గోపురం పై
అంతస్తుమీద నువ్వెవరినైవు చూస్తున్నావో గ్రహిం
చలే దనుకొన్నావా? నే నంతటి అమాయకురాలిని
కానులే! నా కదంతా తెలిసింది! కాని నీ మన స్సెలాం
టిదో కనిపెట్టాలని ఇందాకటినించి ఏమీ ఎరగ
నట్లు నటిస్తున్నాను. అంతే!'

హేమసుందరి కా బెదరింపుతో కళ్ళనీళ్ళ
పర్యంతం అయింది. ముఖం వెలవెల బోయింది.
ఇక ఆ దుర్భరవేదన భరించలేక శిరస్సు వంచివేసు
కొన్నది. చెక్కిళ్ళమీద చిక్కని కన్నీరు ధారకట్టి
ప్రవహించింది. మాణిక్యవల్లి ఆ ధోరణి గమనించి
'హేమా! ఎందుకే నీకింత బెంగోలు! నే నున్నానుగా!
అదేదో కొంచెం నా చెవిని వెయ్యకూడదా?' అని
గాఢంగా కౌగలించుకొని కన్నీరు తుడిచి ముని
వేళ్ళతో ముంగురులు సవరించింది. మాణిక్యవల్లి
ఆవిధంగా ఎంతో ఆప్యాయంగా గుండె కద్దు
కొన్న తరువాత హేమ లోలోపలి దుఃఖోద్వేగం
నిగ్రహించుకోలేక అక్క గుండెమీద వాలి కుమిలి
కుమిలి వలపించింది. మాణిక్యవల్లి తీయతీయని
బుజ్జగింపులతో వెక్కిలి పోదార్చి, అసలు కథ
అంతా చల్లచల్లగా సంగ్రహంగా ఆమెచేతేచెప్పించింది.
అర్ధకంఠంతో హేమసుందరి అక్క చెవిలో
చెప్పిన ఆ సంగ్రహగాథ ఇది.


రంగనాయకుడు నిమళాపురం పొలిమేరలో నివ
సిస్తున్న వెంకటనాయకుని కడగొట్టు కొడుకు.
అతని కిద్దు రన్నలు. తండ్రి చాలా చిన్న భూస్వామి.
అతని కిక వేరే ఆస్తిపాస్తులేవి లేవు. పెద్దకొడుకు
లిద్దరు తండ్రితోబాటు తమకున్న కొంచెం దున్ను
కుంటూ ఎంతో మర్యాదగా కాలక్షేపం చేస్తున్నారు.
ఇంచుమించుగా ఒక ఏడాది క్రితం గోపాలస్వామి
కళ్యాణమహోత్సవంలో హేమసుందరికి రంగ
నాయకునితో కొంచం పరిచయం కలిగింది.
ఆపైన క్రమక్రమంగా వా రిద్దరికి ఒండొరుల
యెడల ప్రగాఢమయిన అనురక్తి ఏర్పడింది.

ఆ వృత్తాంతం విన్న తరువాత మాణిక్యవల్లి
అయిదారు నిమిషాల వరకు తాను విన్నది విజ

ఇంటిల్లిపాదికీ ఆనందం చేకూర్చే
ఆంధ్రసచిత్రవారపత్రిక
తప్పక చదవండి!

కథ కాని కథల రచయితలకు
విజ్ఞప్తి

రచయితలీ శీర్షికకు కేవలం 'హాస్య సంఘటనల'నే పంపుతున్నారు. నిత్యజీవితంలో చిత్రవిచిత్రాలైన సంఘటనలెన్నో తటస్థిస్తూ ఉంటాయి. వాటిని గురించి కూడా వ్రాస్తే బాగుంటుందని రచయితలకు మనవి చేస్తున్నాము.



విశాలనేత్రాలు

మేనా అని నిర్ఘాంత పడింది. అయితే అసలు సంగతి అంతా తెలిసినందుకెంతో సంతోషించింది. రంగనాయకుడంత రహస్యంగా హేమసుందరి సందర్శన భాగ్యం కోసం పరితపించడానికి గల ప్రధాన కారణమేమో ఇట్టే మంచు విడిపోయినట్టు విడిపోయినదని ఆమె అనుకొన్నది. శృంగారమంజరి హేమసుందరి నెవ్వరయినా ఒక మహారాజు ఒద్దికలో ఉంచాలని ఉవ్విళ్లూరుతున్నది. ఆమె దృష్టిలో తిరుమలరెడ్డి వంటి ఐశ్వర్యశాలి కూడా సాధారణ ధనికుడే. ఇక రంగనాయకుడు చాలా సామాన్య సంసారి కుమారుడు! వేలకొలది సువర్ణ నాణాలు లెక్కమారు గుమ్మరిస్తేనే గాని అతనికి హేమసుందరి సాంగత్య భాగ్యం లభించదు. కనకనే కాలుకాలిన పిల్లిలాగ అతడనేక విధాల మాయోపాయాలతో ఆరాటపడుతున్నాడు.

మాణిక్యవల్లి ఇంతకుముం దెన్నడు విచుళాపురంలో రంగనాయకుని పేరయినా విని ఉండలేదు. అతడంతటి ప్రసిద్ధుడు కాడు. అందుచేత హేమసుందరి కతని యెడల ఏర్పడిన మమకారం మాణిక్యవల్లి కెంతో ఆశ్చర్యం కలిగించింది. దాని లోతెంతటిదో గ్రహించాలన్న గట్టి పట్టుదల కలిగింది. ఆపైన మరికొంతసేపేకాగ్రదృష్టితో చెల్లెలి ముఖవైఖరి పరిశీలించి చిరునవ్వు చిలకరించి హెచ్చరించింది:

'హేమా! నిజంగా నీకు మతి పోయింది. లేకపోతే నువ్వెక్కడ! ఆ రంగనాయకు డెక్కడ! నగలా! నాణ్యాలా! మేడలా? మిద్దెలా? ఎందుకే నీకీ లేనిపోని గొడవ! నిజానికి వాళ్ల కాపూట గడుస్తుందో గడవదో కూడా తెలియదు! నువ్విప్పుడు ప్రత్యేకించి చెప్పేదాకా నేనా వెంకటనాయకుని పేరెన్నడు వినలేదు! ఇక అతని కడగొట్టు కొడుకు మాట వేరే చెప్పాలా? నామాట విని కాస్త సిరిసంపద లున్నవా రెవరిమీదికయినా మనస్సు మళ్లించుకో! ఇంకొక నాలుగేళ్ళు పైబడ్డాయంటే మరి నీమాట ఎవ్వరు తలపెట్టరు సుమా! జాగ్రత్తగా ఆలోచించుకో!'

అయినా హేమసుందరి మరి వంచిన తల పైకెత్తలేదు. విని విననట్టు మాట్లాడకూరుకుని ఉసూరుమని నిట్టూర్చింది. నిజానికి పైపైకి చెల్లెలి క్షేమమే కోరి మాణిక్యవల్లి అనేకవిధాల హితవుపదేశించింది. అయితే హేమసుందరి కది బొత్తిగా రుచించలేదని గ్రహించుకొని మరి కొంచెం కోపం తెచ్చుకున్నట్టు నటించింది. హేమ అక్క కఠినధోరణి కనిపెట్టి మరి భరించలేక, 'మాణిక్యవల్లీ! నేనేమి చెయ్యను! ఇక నా అదృష్టం ఇంతే అనుకో! అయితే ఈ సంగతి మాత్రం అమ్మకి కూడా తెలియకూడదు సుమా! మరి పాల ముంచినా నీట ముంచినా నీదే భారం!' అని బతిమాలుకొన్నది. అంతలోనే మాణిక్యవల్లి తటస్థధోరణి కనిపెట్టి 'నీ చిన్నతనంలో ఇంతకన్న పదింతలు పొంగిన అనురాగంతో తల మునకలయి ఉంటావు! కాని ఇప్పుడొక వింత వైఖరి అలవాటు చేసుకొన్నావు!

అయితే నా కోసమే ఇంతదూరం ఆలోచించి మాట్లాడుతున్నా వనుకో! కాని నేనేమి చెయ్యను! ఎన్నెన్ని విధాల ప్రయత్నించినా రవంతయినా మనస్సు నిలవరించుకోలేక పోతున్నాను. నా నుదుటి మీద ఎలాగ రాసి ఉంటే అలాగ అవుతుంది. అంతే' అని కొనగోటితో చెక్కిళ్లమీద జాలువారుతున్న కన్నీరు తుడుచుకొన్నది. గద్గదభారంతో మరి మాట్లాడలేక మౌనం వహించింది.

మాణిక్యవల్లి ఆ సుదీర్ఘ ప్రసంగం విని ఫక్కున నవ్వింది.

'అయ్యో! వెర్రిదానా! నాకా? చిన్నతనంలో అనురాగమా! అసలు మన కనురాగా లేమిటే! సరేగాని నువ్విక అతని నీ భవంతిదరిమాపానికి కూడా రానీయవద్దు! ఇది నేను మీ ఇద్దరి క్షేమము కోరి చెప్పుతున్నమాట! బాగా జ్ఞాపకం పెట్టుకో! ఒకవేళ అత డిక్కడికి వచ్చాడంటే మరి ప్రాణాలతో బ్రతికి బయటపడడం మాత్రం కలలోమాట! కావలివాళ్లిక అతనిని చెయ్యదాటి పోనీయరు. తెలిసిందా? జాగ్రత్త!'

ఆపైన మాణిక్యవల్లి 'తిరుమలరెడ్డి వచ్చేవేళ యింది! మరి నేను వెళ్లాలి!' అని లేచి నిలబడింది. హేమ ఆమె రెండు చేతులు గట్టిగా పట్టుకుని 'అక్కా! ఇవి చేతులు కావనుకో? కాళ్లే అనుకో! ఈ రహస్యం మాత్రం పైకి పొక్కకూడదు సుమా!' అని ఎంతో దీనంగా బ్రతిమాలుకొన్నది. మాణిక్యవల్లి చెల్లెలిని అలవోకగా గుండె కద్దుకుని 'హేమా! నీ రహస్యం బయటపెడితే నా ఒళ్లో నీ మన్ను ఒరుగుతుందా? ఎందుకే నీకింత ఆరాటం! భయం లేదులే?' అని చేతిలో చెయ్యివేసి ఒట్టు పెట్టుకుని బుజ్జగించి తొందర తొందరగా అడుగులు వేసుకుంటూ తన గదిలోకి వెళ్లిపోయింది. అప్పటినించి తిరుమలరెడ్డి రాకకోసం నిమేష మొక యుగంగా నిరీక్షించింది.

—ఇంకా ఉంది.



దైవజ్ఞపాతూరి శ్రీరామమూర్తి

17-8-1962 శుక్రవారము మొదలు
23-8-1962 గురువారము వరకు

మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

"తప్పించుక తిరుగువాడు ధన్యుడు" మీముందు జాగ్రత్తవల్ల ఎవ్వరిమనస్సుకు బాధ లేకుండా కార్యం సాధించుకుంటారు. ధనం సులభంగా చేతికి వస్తుంది. నౌకరుంమీద మీ అధికారాన్ని, కోపాన్ని చూపతగిన సమయంకాదు. అనుకోకుండా ధర్మ కార్యాలనిమిత్తం ధనవ్యయం చేయవలసి వస్తుంది. అధికారులవల్ల మీకు మేలు జరుగుతూవుంటే సహించ జాలనివారుంటారు. మీ జాగ్రత్తలో మీరు ఉండటం మంచిది. క్రొత్త స్నేహితులు లభిస్తారు. ఇంతకు ముందుకన్నా సుఖము, మనశ్శాంతి లభిస్తవి. విద్యార్థులకు మంచి సమయం. పదిమంది సహాయం తోనూ, సంప్రదింపులతోనూ జరుగవలసిన భారీ కార్యక్రమాలు చక్కగా నెరవేరుతవి. వారాంతంలో ప్రయాణంచేయవలసి రావచ్చు. వృత్తిలో కార్యక్రమాల మార్పుదల కనుపిస్తుంది. కాని, ఫలితం వ్యత్యాసంకాదు. 20, 21 తేదులు శుభ, సంతోష కార్యాలు, సంఘంలో గౌరవం.

* * *

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా., రోహిణి, మృగశిర 1, 2 పా.)

మీవల్ల తెలుసుకున్న విషయాన్ని తిరిగి మీకే ఒప్పగించటానికి చూచేవారు ఉంటారు. అవసరం కొద్దీ కరకుదనం అలవాటు చేసుకోవలసి వస్తుంది. ప్రస్తుతం కుటుంబవాతావరణం సంతృప్తికరంగా ఉండకపోవటంవల్ల బాహ్య ఆడంబరాలమీద ఉత్సాహం చూపలేకపోతారు. క్రమక్రమంగా కార్యభారం పెరుగుతుంది. ధనవ్యయం అధికంగా అవుతుంది. కాని, అన్నిసమస్యలను ఓర్పుతో సమర్థించుకో గలుగుతారు. వృత్తిలో మీమాట బాగా చలామణి అవుతుంది. పిల్లలఆరోగ్యం గురించి జాగ్రత్తగా ఉండండి. వ్యవహారరంగంలో ఆలస్యం కనుపిస్తుంది. విశ్రాంతి చిక్కకపోవటం, ఆహారమునందు అయిష్మత, పనులయందు అశ్రద్ధ ఇవి ఏర్పడుతవి. ఆదిత్యహృదయం పారాయణం చేసుకొనటం మంచిది. 22, 23 తేదులలో లాభవార్త, సంఘ గౌరవం.

గ్రహస్థితి

మిథునంలో అంగారకుడు, కర్కాటకంలో రాహువు, సింహంలో సూర్య బుధులు, కన్యలో శుక్రుడు, మకరంలో శని కేతువులు, కుంభంలో గురువు, కుంభ, మీన, మేష, వృషభ, మిథునాలలో చంద్రుడు.

* * *

మిథునం :

(మృగశిర 3, 4 పా., ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

మీ ఉద్యోగ కార్యక్రమాలలోనే గాకుండా మీ ఆదాయవ్యయాలలో కూడా జాగ్రత్తగా మసలుకొనవలసిన సమయం. మీ యోచనలు వెంటనే ఒకరూపానికి రాలేదని ఆదుర్దా చెందవద్దు. విదాసంగా ఒక్కొక్కసమయంలో ఒక్కొక్కవిధంగా మీ వ్యవహారాలు అనుకూలిస్తూ ఉంటవి. ఇతరుల నిమిత్తం మీ కోర్కెలను తగ్గించుకొనవలసిన సమయం. బాహ్యవిషయాలలో గౌరవం పెరుగుతుంది. అగ్ని, యంత్ర సంబంధమైన పనులలోను వాహనాలు నడిపే సందర్భాలలోను జాగ్రత్తగా ఉండండి. అధికారులవద్దనుంచి అనుకూలవార్తలు తెలుస్తవి. వృత్తిలో కొంతమంది మిమ్ములను తేలికగా మాట్లాడగలరు. అందువల్ల మీకు వచ్చే లోపం ఏమీ ఉండదు. వారం రెండవభాగంలో బంధువుల వల్ల ఖర్చులు తగులుతవి. 17, 18 తేదులలో శుభకార్యాలు, సంఘంలో గౌరవము.

* * *

కర్కాటకం :

(పునర్వసు 4 పా., పుష్యమి, ఆశ్లేష.)

మీ సహనస్వభావము, న్యాయము మిమ్ములను సమయంలో నిలబెడుతవి. ముందుగా ఒకటి, రెండు పరీక్షలను ఎదుర్కొనవలసి వస్తుంది. ముందు ద్వేషించినవారే గౌరవిస్తారు. సుఖము, మంచిపేరు దక్కుతవి. పిల్లల ఆరోగ్యం బాగుంటుంది. తలవనితలంపుగా క్రొత్త మనుష్యులను కలుసుకొనటం, క్రొత్తపనుల్లో ప్రవేశించటం జరుగుతుంది. ఆదాయం లోపిస్తుందేమోనసే భావం రాగల అవకాశాలున్నవి. మీవల్ల తప్పులేకపోయినా, తొందరపడి మాట్లాడగలవారు ఉంటారు. కుటుంబంలో తలపెట్టిన పనులు సౌమ్యంగా జరుగుతవి. శుభవార్తలు వింటారు. శారీరకంగా సుఖం తక్కువ. మొత్తంమీద పట్టుదల విడువకుండా మీ అభిప్రాయాన్ని పదిమందిచేతా ఒప్పించగలుగుతారు. ధనాదాయపరిస్థితులు బాగుంటవి. 19, 20 తేదులలో దైవకార్యాలు, వ్యవహారజయం.

* * *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

ఈవారం మీ శక్తి సామర్థ్యాలు పెరిగి మనోధైర్యం లభిస్తుంది.ఏ పనిచేసినా మీకే కాకుండా మీతో చేరిన వారికికూడా లాభకరంగా జరుగుతవి. ఉత్తర, తూర్పు దిక్కులనుంచి ధనలాభం ఉంటుంది. వృత్తి, ఉద్యోగాలలో ముఖ్యంగా లెక్కలు, వ్రాత సంబంధమైన పనులు చాలా చాకచక్యంగా నిర్వహించగలుగు

తారు. ఆదాయం బాగుంటుంది. శుభ, పుణ్య కార్యాల ప్రయత్నాలలో అనుకూల వాతావరణం కనుపిస్తున్నా, స్వల్పవిషయాలలో అభిప్రాయ భేదాలు వచ్చి, మనస్సుకు చికాకు కలుగుతుంది. ఈ సమయంలో మీరు ఎవరితో ఏ క్రొత్తసమాచారం మాట్లాడ బోయినా అప్రయత్నంగా పొరపాట్లు వచ్చే సూచన లున్నవి. రాజకీయవిషయాలలోను, ధన సంబంధ మైన లావాదేవీలలోను మీ మాటకు తోటివారి మద్దతు లభిస్తుంది. 22, 23 తేదులలో తలవని తలంపుగా ఖర్చులు, వ్యవహారజయం, మిత్రలాభం.

*　　*　　*

కన్య :

(ఉత్తర 2,3,4 పా, హస్త, చిత్త 1, 2 పా.)

"మేఘంపట్టగానే చేతిలోని నీటిని క్రింద పోసినట్లుగా ఈ సమయంలో మీ కార్యక్రమాలు సాగుతూఉంటవి. ఒకరి మాటకు మరొకరి మాటకు సంబంధం ఉండదు. అందరు చెప్పేది ఓర్పుతో విని చల్లగా తప్పుకొనటం అవసరం. వృత్తివ్యాపారాలనుగురించి మీప్రయత్నాలు క్రమక్రమంగా సాగుతవి. బంధువర్గంలో ఏర్పడిన కలతలు మీ మీదకు రాగల అవకాశాలున్నవి. సుఖసంతోష కార్యాలనిమిత్తం విశేషంగా ఖర్చు కనుపిస్తుంది. ఇతరులకు సలహాచెప్పవలసిన సందర్భాలలో భారం మీమీద పడకుండా చూచుకొనండి. ఇతరుల వద్దనుంచి రావలసిన ధనంకాని, విలువగల వస్తువులుకాని సమయానికి అందవు. ఏవిషయం లోనూ హడావుడిపడతగిన సమయంకాదు. 18, 19 తేదులలో క్రొత్తవారి స్నేహం, శుభ వార్తలు.

*　　*　　*

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ, 1, 2, 3 పాదాలు)

ముందుగా పెట్టుబడిపెట్టి ముందుముందు పొందగలఫలితానికి ఎదురుచూస్తుంటారు. మీకు సలహాచెప్పి సహాయంచేయవలసినవారు కొట్టు సరిగా ఉంటారు. పదిమందిలో గౌరవం లభిస్తుంది. మీ శ్రేయస్సునే కోరుతున్నట్లు నటిస్తూ మీ బంధుమిత్రులు మిమ్ములను ద్వేషించటానికి మార్గాలను వెతికేవారు ఉంటారు. నిర్మొహమాటంగా మాట్లాడవలసిన అవసరం ఏర్పడుతుంది. మొత్తంమీద సుఖం తక్కువ అని చెప్పవలసి ఉంటుంది. ఆదాయంగురించి మీరు ఆందోళన పడతారుకాని, ఏదోవిధంగా మీకార్యక్రమాలు పూర్తిచేయగలుగుతారు. చల్లనిమాటలతో మీవల్ల తమ అవసరాలను తీర్చుకునేవారు ఉంటారు. విలువ గల వస్తువులు కొనే ప్రయత్నాలు వాయిదాపడుతవి. వేషభాషలలో పటాటోపం పెంచవలసిన పరిస్థితులు ఏర్పడుతవి. 22, 23 లలో ఆందోళన, ధనలాభం, ప్రయాణం.

*　　*　　*

వృశ్చికం:

విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ.)

మీకు కృషిచేసుకొద్దీ ఫలితం సంతృప్తి కరంగా లభిస్తూ ఉంటుంది. సమయానికి తగిన యోచన చేయగలుగుతారు. ఈ సమయంలో మితంగా మాట్లాడటం అవసరం. సుఖసంతోషాలు లభిస్తవి. కోర్టుకచేరీలలో ప్రతికూల లక్షణాలు తొలగిపోతవి. ఇతరులవద్దనుంచి రావలసిన ధనం వస్తుంది. వృత్తిలో ధనంకన్నా గౌరవం బాగా పెరుగుతుంది. బంధువుల రాకపోకలు విశేషంగా వుండవచ్చు. పెద్దమనుష్యులను కలుసుకొనటం వంటి కార్యక్రమాలు ప్రస్తుతం ప్రోత్సాహకరంగా నడువవు. ముందుముందు చేయబోవు పనుల యొక్క స్వరూప, స్వభావాలను చక్కగా నిర్ణయించగలుగుతారు. కుటుంబంలోనివారి అనారోగ్యాలవల్ల ఉత్సాహం తగ్గే సూచనలున్నవి. ఎదటివారి హృదయాన్ని గ్రహించగలుగుతారు. 17, 18 తేదులలో లాభవార్తలు, పుణ్యకార్యాలు.

*　　*　　*

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

మీకు తెలియని విషయాలనుకూడా సాహసంతో పైనవేసుకొని కొనసాగించగలుగుతారు. ప్రస్తుతం పైఅధికారులు మీయందు కఠినంగా ప్రవర్తించగల అవకాశాలున్నవి. ధైవానుగ్రహంవల్ల ప్రత్యక్షంగా చిక్కుకలుగదు. తాత్కాలికంగా శ్రమను సహించుకొనవలసి ఉంటుంది. అనేకసమయాలలో ఒకరిమీద ఆధారపడటం కన్నా ధనవ్యయంతోనైనా స్వయంగా నిర్వహించుకొందామనే భావం కలుగుతుంది. ప్రయాణాలు అనుకూలిస్తవి. అకస్మాత్తుగా వ్యవహారరంగంలో వచ్చేమార్పులు నిదానంగా మీకు అనుకూలిస్తవి. శుభ సంతోషకార్యాలలో పాల్గొంటారు. దుర్గాసప్తశతిపారాయణం చేసుకొనటంవల్ల అపవాదులు, మానసిక చింతలు తొలగిపోతవి. ముఖ్యమైన వస్తువులుగాని, రికార్డుకాని ఇతరుల చేతికి పోకుండా చూచుకొనటం అవసరం. 22, 23 తేదులలో మానసిక ఉద్రేకం. ఆదాయంలేని శ్రమ, సందేహవార్తలు.

*　　*　　*

మకరం :

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

జరగగకపోయినా ఒదులుకుందామనే భావం మాత్రం కలుగదు. మొత్తంమీద సాధించటం అనేది జరుగుతుంది. మామూలు ఆదాయానికి లోటురాదు. వృత్తివ్యాపారాలలో మధ్యవారి జోక్యంవల్ల శ్రమమాత్రం అధికం అవుతుంది. బంధువులవల్ల గౌరవం లభిస్తుంది. కుటుంబంలోనివారు ఒకటి రెండు సందర్భాలలో మాటను మీమీద పెట్టటానికి చూస్తారు. అనేక సందర్భాలలో అనుభవం సంపాదించతగిన సమయం. వృత్తిలో మీప్రయత్నాలకన్నా అప్పటికప్పుడు కలిసివచ్చిన అవకాశాలు బాగా లాభిస్తవి. స్నేహితులను మాటలతో ఉబ్బిస్తేనేగాని కార్యం సానుకూలం కాదు. విశ్రాంతిగా ఉందామనేభావం కలుగుతుంది. **కాని పనుల వత్తిడివల్ల అవకాశం తక్కువ.** 20, 21 తేదులలో అధికారులవల్ల అనుకూలత, శుభవార్తలు.

ఈ వారము ధరలు

బంగారుధర వారారంభంలో పెరిగి 23, 24 తేదులలో కొంచెం తగ్గుతుంది. వెండి ధరలో స్వల్పంగా మందీ రావచ్చు. ప్రత్తిధర తగ్గుతుంది. నూలుధరలో గిరాకీ ఆరంభిస్తుంది. మిర్చిధర తేజీలో నిలబడే అవకాశాలున్నవి. వేరుశనగపప్పుధర ఈ వారం రెండవభాగంలో పెరుగుతుంది. నూనెధర 22, 23 తేదులలో తేజీ సూచన లున్నవి. శనగలకు అకస్మాత్తుగా గిరాకీవచ్చి తగ్గిపోవచ్చు.

*　　*　　*

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

ఈ వారం మీస్థితిలో పెద్దమార్పులు ఏమీ కనుపించవు కాని, మీకు తెలియకుండానే మనస్సులో ఉద్రేకం కలుగుతూ ఉంటుంది. ముఖ్యంగా మీ విద్యాబుద్ధులను వినియోగించుకొనతగిన సందర్భాలు లభిస్తవి. ధనం ధారాళంగా చేతికివస్తుంది. క్రొత్తమనుష్యులతో చేరి చేయు వ్యాపారాదులు బాగా రాణించగల సమయం. అయితే ఏ ఒక్కపని యందు నిర్ణయంగా నిలబడలేకపోతారు. ఎప్పటికప్పుడు ఒకదానికంటె మరొకటి ఉపయోగకరంగా తోస్తూ ఉంటుంది. ఈసమయంలో బంధుమిత్రులు మీకు కొంతవరకు ఉపయోగపడతారు. పేరుప్రతిష్ఠలు బాగుంటవి. మీ మాట నైపుణ్యంవల్ల పై అధికారులను తృప్తిపరచగలుగుతారు. ముందు డబ్బుచేర్చి తరువాత కార్యరంగంలో దిగుదామనుకొంటే వీలుకాదు. వారాంతంలో కష్టవార్తలు తెలియగలవు. 18, 19 తేదులలో సుఖభంగం, చురుకుగా తెమలని కార్యకలాపాలు.

*　　*　　*

మీనం :

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి)

హోదా పెరిగినట్లు కనుపిస్తుందేకాని, చేయవలసిన పనులుమాత్రం విసుగును పుట్టిస్తవి. మీరు ఎంతో ఓర్పుతో మెలగగలుగుతారు. మీవృత్తిలో మార్పుదలవచ్చే సూచనలున్నవి. వ్యవహారరంగంలో పట్టుదలచూపవలసిన సమయం. ప్రయాణాలు ప్రశాంతంగా జరుగుతవి. విశ్వాసపాత్రులైన మిత్రులు లభిస్తారు. మీ ఆరోగ్య విషయంలో పెద్ద చిక్కు ఏమీఉండదు. మామూలు ప్రసంగాలనే కలహమార్గాలకు త్రిప్పగలవారు ఉంటారు. సందర్భానుసారంగా తొలగి ఉండటానికి ప్రయత్నించండి. శుభ సంతోషకార్యాలలో పాల్గొంటారు. కాని, ఉత్సాహం కనుపించదు. ఇతరుల తప్పులకు మీరు బాధ్యత వహించవలసి వస్తుంది. 22, 23 తేదులలో సంతోషవార్తలు, **అధికారులతో సంప్రదింపులు.** ☆

పొట్టి కథలు

బోడిగుండు అబ్బాయి

కొత్తగా వచ్చిన పనిమనిషికి చేయవలసిన పనులన్నీ చెప్పి ఇంటావిడ సినిమాకి బయలుదేరింది. "పిల్లలందరినీ ఎనిమిదయ్యేసరికల్లా నిద్రపుచ్చాలి సుమా" అని వెళ్లేముందు హెచ్చరించి మరీ వెళ్లింది.

సినిమా అయిపోయింది. రాత్రి పదిగంటలకు ఇంటావిడ తిరిగివచ్చింది "అల్లరి పెట్టకుండా పిల్లలంతా నీమాట విన్నారా?" ఆమె పనిమనిషిని అడిగింది.

"ఆఁ విన్నారమ్మా! ఆబోడిగుండు పెద్దబ్బాయిగారు మాత్రం వినలేదు."

"బోడిగుండు పెద్దబ్బాయిగా రెవరే నీ మొహం మండా! ఆయన మాఇంటాయనని తెలియదటే" ఇల్లాలు మండిపడ్డది.

ఎల్లయ్యారావు, (పమిడిముక్కల)

* * *

నేను కాదనన్నానా !

"ఇదిగోనోయ్! ఇలా రా చూద్దువుగాని. మనమురళి ప్రేమిస్తున్నది ఆ అమ్మాయినే," కిటికీలోంచి చూస్తున్న గోపాలంగారు భార్యను కేకవేసి చెప్పారు.

వంటఇంట్లో ఉన్న ఇల్లాలు దారికడ్డంగా ఉన్న బిందెలు, చెంబులు తన్ని క్రిందపడబోయి ఎలాగో తప్పించుకుని ఆదరాబాదరా ఆ కిటికీదగ్గరకు వచ్చింది.

"ఏది ఎక్కడ?" ఆమె రొప్పుతూ రొస్తూ అడిగింది.

"అదిగో అక్కడ ఆ దుకాణందగ్గర. నీలం రంగుచీర కట్టుకు వెడుతోందే ఆ అమ్మాయే"

"అయ్యో మీ తెలివి తెల్లవారా! ఆ అమ్మాయి అతడి పెళ్లామేగా"

"ఔను. నే కాదన్నానా!" గోపాలంగారు కొంటెగా నవ్వారు.

ఆర్. దామోదరరావు (అనకాపల్లి)

* * *

నాయకదర్పం

ఇంగ్లీషు మేష్టారు ఆ రోజున కాంపోజిషన్ క్లాసులో పిల్లలందర్నీ ఇంగ్లీషులో ఉత్తరం ఒకటి రాయమన్నారు. ఆ ఉత్తరం ఒక ప్రముఖుడు రాసినట్టుగా ఉండాలన్నారు. ఆలోచించి రాయటానికి అట్టే టైము లేదు. రవి నాలుగంటే నాలుగుపంక్తులు రాసి మాస్టారికి చూపించాడు. అందులో ఇలా ఉంది: "ప్రియమైన జోసఫైన్‌కు, వాటర్‌లూ యుద్ధంలో నేను జయించలేకపోయానని తెల్పడానికి విచారిస్తున్నాను. ఇట్లు, నెపోలియన్."

ఎస్. విజయలక్ష్మి (తెనాలి)

* * *

హెచ్చవేత

బాబిగాణ్ణి స్కూల్లో చేర్పడానికి వెళ్ళిన ఇందిరమ్మవెంట ఆమె కవల పిల్లలు కూడా ఉన్నారు. తీరా స్కూలుకి వచ్చాక ఆ హెడ్ మాస్టర్ తనకు చిన్నప్పుడు లెక్కలుచెప్పిన మేష్టరేనని ఆమె గుర్తుపట్టింది.

హెడ్ మాస్టర్ గారుకూడా ఇందిరమ్మను గుర్తుపట్టి ఆప్యాయతగా పలకరించారు.

"ఎన్నాళ్లికెన్నాళ్లికి! నువ్వు ఇందిరవి కద్పూ. హమ్మయ్యా! హెచ్చవేత అంటే నీకు ఇప్పటికైనా బోధపడి ఉండాలే" ఆయన ఛలోక్తిగా అన్నారు.

పి. ధర్మభూషణం (బెజవాడ)

* * *

రాజకీయ భయం

బ్రిటన్‌లో లేబర్ పార్టీ అధికారంలోకి వచ్చాక జాతీయ ఆరోగ్యపథకాన్ని అమలు జరిపింది. ఒక వృద్ధుడు ముప్ఫై రీతులు చేయించుకుని మూడు ఫారాలు పూర్తిచేశాక అతడికి ఆ పథకం క్రింద డబ్బు ఖర్చు లేకుండా కళ్లజోడు దొరికింది. ఆ ఆనందం పట్టలేక అతడు ఆపళాన ఒకబార్‌కి వెళ్ళి నాలుగైదుబుడ్లు గడగడా త్రాగేసి, కుర్చీలో ఒరిగిపోయాడు.

అలా ఎంతసేపు గడిచిందో అతడికి తెలియలేదు. బార్ యజమానివచ్చి "మీ కళ్లజోడు ఎక్కడుందో చూడండి!" అని వీపుతట్టి చెప్పిందాకా మత్తువదలలేదు.

"ఏం? కన్సర్వేటివ్ పార్టీ అధికారంలోకి వచ్చిందా ఏమిటి?" వృద్ధుడు నీరసంగా అడిగాడు.

జి. రంగయ్య (ఒంగోలు)

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press 6 & 7, Thambuchetty Street Madras-1. Chief Editor: S. Sambhu Prasad



'ఆత్మబంధువు'లో గిరిజ


త్వరలో!
కళాప్రపూర్ణ థియేటర్స్ వారి...
ఇరుగు పొరుగు
STUDIO Hetha
REVATHI
ఐ. యన్. మూర్తి
విజయసారథి